# Kaḍapa jillā Kaifiyattulu-bhāṣā parisīlana

## (Study of Language in Kadapa District Kaifiyats)

A Thesis submitted to the University of Hyderabad
In partial fulfilment of the Degree of
Doctor of Philosophy
In
Telugu

Researcher
**KOLLETI RAVIBABU**
**(Reg No.13HTPH07)**

Department of Telugu
School Of Humanities
University of Hyderabad
Hyderabad- 500046
Telangana State

June – 2018

# కడపజిల్లా కైఫియత్తులు – భాషాపరిశీలన

పిహెచ్.డి.పట్టాకోసం హైదరబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన

సిద్ధాంతగ్రంథం


పరిశోధన

కొల్లేటి రవిబాబు

13HTPH07

పర్యవేక్షణ

డా. డి. విజయలక్ష్మి

అసోసియేట్ ప్రొఫెసర్

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు– 500046

తెలంగాణ


జూన్– 2018

# DECLARATION

I, **KOLLETI RAVIBABU** hereby declare that this Thesis entitled**"Kaḍapa jillā Kaifiyattulu-bhāṣā parisīlana"**submitted by me under the guidance and supervision of **Dr.D.Vijayalakshmi** is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that my thesis can be deposited in Shodhganga/INFLIBNET.

**Signature of the Student**

**Date :** **(Kolleti Ravibabu)**

**place :** **Regd. No. 13HTPH07**

# CERTIFICATE

This is to certify that the Thesis entitled **"Kaḍapa jillā Kaifiyattulu-bhāṣā parisīlana"** submitted by **Mr.KOLLETI RAVIBABU,** bearing **Regd. No. 13HTPH07** in partial fulfillment of the requirements for the award of Doctor of Philosophy in the School of Humanities, Department of Telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

**A. Published in the following publications:**

"**Telugulo Kaifiyattulu**" (ISBN: 978-81-909208-0-4), 1st chapter (Pg.370-375) 2016. "Pracheena Telugu Sahityam – Parinama vikasam",edited by Prof. G.Aruna kumari. Hyderabad: Center for Classical Language Telugu University of Hyderabad.

**"Kadapajilla Kaifiyattulu Vaakya Nirmanam" 7th Chapter,** (ISSN:2277-7881), (Pg.No.41-52) by International Journal of Multidisciplinary Educational Research Vol. 7,ISSUE 5(3), May-2018. Visakhapatnam:Sucharita publications.

And

**B. Presented in the following conferences:** (Issues presented in the following papers have been discussed elaborately in the chapter-1and 4 of the thesis.)

1. **"Kadapajilla Kaifiyattullo lekhana paddhatulu"3rd chapter,National Seminar)",** 27th-29th **April**, 2018, Department of Telugu, University of Madras, Chennai.
2. "Kadapajilla Kaifiyatullo bhasha" National Seminar , CALTS –UOH and Telugu Linguistics forum – Hyderabad, collaboration withCIIL- Mysore held on February 2015 University of Hyderabad.

Further, the Student has passed the following courses towards fulfillment of coursework requirement for Ph.D. Programme as detailed below.

| Course Code | Name | Credits | pass/fail |
|---|---|---|---|
| 1. HT701 | Research Methodology | 5.00 | PASS |
| 2. HT702 | History of Telugu Research | 4.00 | PASS |
| 3. HT703 | Studies in Specialized Area | 4.00 | PASS |
| 4. HT704 | Society and Literature | 4.00 | PASS |

(Dr. D. VIJAYA LAKSHMI)

Research Supervisor

(G. ARUNA KUMARI)

Head, Department of Telugu

PINGALI SAILAJA

Dean, School of Humanities

# కడప జిల్లా కైఫియత్తులు – భాషా పరిశీలన

## విషయసూచిక


కృతజ్ఞతలు vii

పరిచయం ix

1. పరిశోధనాంశం x
2. పరిశోధన లక్ష్యం x
3. పరిశోధన ఆవశ్యకత xi
4. పరిశోధన పరిధి xi
5. పూర్వ పరిశోధనలు xi
6. సిద్ధాంతగ్రంథ ప్రణాళిక xii

**విభాగం–1 కైఫియత్తుల స్వరూపం**

**అధ్యాయం–1 కైఫియత్తులు – పరిచయం (1–7)**

1. 1. కైఫియత్– అర్థవివరణ

1.2. కైఫియత్–కవిలె

1.3. కైఫియత్–లక్షణాలు

1.4. కైఫియత్తులు–మెకంజీ కృషి

1.5. కావలి సోదరుల కృషి

1.6. చారిత్రక నేపథ్యం

1.7. కైఫియత్తుల ఉనికి

1.8. ఆధునిక యుగంలో కైఫియత్తుల స్వరూపం

**అధ్యాయం-2 కడపజిల్లా కైఫియత్తులు - స్వరూప స్వభావాలు (8-35)**

2.1. బాహ్యలక్షణాలు

2.2. అంతర్గతలక్షణాలు

2.2.1. గ్రామనిర్మాణం

ఆలయనిర్మాణం

చెరువులు, కాలువలు, బావులు, నిర్మాణం

భౌగోళికాంశాలు

పొలిమేర నిర్ణయం

2.2.2. ఆర్థికాంశాలు

గ్రామ పరిపాలన

ఆయగాండ్లు

కరణీకాలు

రెడ్డిరికాలు

యీనాములు / మాన్యాలు

దానాలు

పన్నులు

శిక్షలు

2.2.3. సామాజికాంశాలు

వృత్తులు, కులాలు

వ్యవసాయం

హత్యలు

దారి దోపిడులు

కక్షలు

పంటలు, వృక్షాలు, జంతువులు, పక్షులు

2.2.4. సాంస్కృతిక అంశాలు

మతం

వివాహ వ్యవస్థ

సతీసహగమనం

ఆచార వ్యవహారాలు

నమ్మకాలు

బలిదానాలు

జాతరలు

బహుభార్యాత్వం

**విభాగం-2 భాషా పరిశీలన**

**అధ్యాయం-3 లేఖన పద్ధతులు (Orthography) (36-41)**

3.1. లేఖ్యాక్షర సంకోచం (Orthographic abbreviation):

3.2. ద్విత్వ అనునాసికం ముందు పూర్ణబిందువు

3.3. పదమధ్యంలోని అనుస్వారం తర్వాత వర్ణాలకి ద్విత్వం ఉన్నరూపాలు లేని రూపాలు కనిపిస్తున్నాయి.

3.4. వలపలగిలక

3.5. ము ప్రత్యయం, దాని స్థానంలో పూర్ణబిందువు

3.6. పదాంత 'ము' వర్ణానికి ప్రత్యయం పరమైనపుడు ము వర్ణం లోపం చెంది దాని పూర్వ స్వరానికి దీర్ఘం

3.7. అల్పప్రాణాల స్థానంలో మహాప్రాణాలు

3.8. ఇ/యి, -ఎ/యె/య ;ఉ/వు, ఒ/వొ/వ పర్యాయత

3.9. –అ/-ఒ ల పర్యాయత

3.10. –స/శ ల పర్యాయత

3.11. అయి/ఐ, అవు/ఔ పర్యాయత .

3.12. మూర్ధన్య హల్లు మీది ద్విత్వం స్థానంలో దంతమూలీయ హల్లు

3.13. ఏకార , ఓకార దీర్ఘాలకు బదులు హ్రస్వాలు.

3.14. హ్రస్వానికి బదులు దీర్ఘం రాయడం

**అధ్యాయం-4 వర్ణవిజ్ఞానం (Phonology) (42-62)**

4.1. వర్ణ వ్యవస్థ

స్వరాలు(vowels )

వ్యంజనాలు(consonants)

4.2. వర్ణవ్యాప్తి

అజ్వర్ణ వ్యాప్తి

హల్వర్ణ వ్యాప్తి

పదమధ్యలో (అచ్చులమధ్య) హల్వర్ణ వ్యాప్తి

పదమధ్య ద్విత్వ హల్లులు

పదాది సంయుక్త హల్లులు

పదమధ్య సంయుక్తం

మూడు హల్లుల సంయుక్త రూపాలు

4.3. వర్ణాంతరత ( Phonemic Variation )

4.4. ధ్వని పరిణామాలు(Phonemic Changes)

4.5. వర్ణ సమీకరణ (Assimilation)

4.6. వర్ణలోపం (phonemic loss)

**అధ్యాయం-5 సంధి-సమాసం (63-71)**

5.1. సంధి (marphophonimics )

5.1.1. అంతస్సంధి (Internal Sandhi)

5.1.2. బాహ్యసంధి (External Sandhi)

అచ్సంధి

హల్సంధి

5.2. సమాస నిర్మాణం

**అధ్యాయం-6 రూపవిజ్ఞానం (72-138)**

6.1. నామ విజ్ఞానం(Noun Morphology)

6.1.1. నామ ప్రాతిపదికలు (Noun stems)

6.1.2. నిష్పాదక ప్రాతిపదికలు ( Derived nouns)

6.1.3. అన్య దేశ్యాలు

6.1.4. లింగం (Gender)

6.1.5. వచనం (Number)

6.1.6 మాన్యత (Honour)

6.1.7. విభక్తి (Case)

6.1.8. సర్వనామాలు (pronouns)

6.1.9. విశేషణాలు (Adjectives)

6.1.10.సంఖ్యావాచకాలు (Numerals)

**6.2. క్రియా విజ్ఞానం (Verb Morphology)**

6.2.1. క్రియా ప్రాతిపదికలు వర్గీకరణ (Simple Verbal bases)

6.2.2. కాల- భావ- బోధక ప్రత్యయాలు( Tense-Mode-Suffixes)

6.2.3. క్రియల వర్గీకణ

6.2.4. క్రియా విశేషణాలు

**అధ్యాయం–7 వాక్యవిజ్ఞానం (SYNTAX)** (139–152)

7.1. వాక్యం– నిర్వచనం

7.2. వాక్య భేదాలు

7.2.1. స్వరూపవిభాగం

7.2.2. స్వభావ విభాగం

7.3. అనుకృతి వాక్యాలు

**8. ముగింపు** (153–156)

**అనుబంధం–1** (157–163)

**అనుబంధం–2** (164–187)

**అనుబంధం–3** (188–220)

**ఉపయుక్త గ్రంథసూచి** (221–226)

**ముద్రితమైన వ్యాసాలు** (227– )

**జాతీయ సదస్సుల్లో సమర్పించిన పరిశోధన పత్రాల ధ్రువ పత్రాలు**

# కృతజ్ఞతలు

ఆసక్తి గల అంశంపై పరిశోధన చేసేందుకు అంగీకరించి, తగురీతిలో సలహాలు, సూచనలిస్తూ ప్రోత్సహించిన గురువులు, ఈ పరిశోధన పర్యవేక్షకులు డా. డి. విజయలక్ష్మిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు.

నిరంతరం నా శ్రేయస్సును ఆకాంక్షించే విశాల హృదయులు, నన్ను వారి అబ్బాయిలా అభిమానిస్తూ నా బాగు కోరె గురువులు, ఆచార్య నడుపల్లి శ్రీరామరాజు, శ్రీమతి నడుపల్లి అరుణకుమారి మేడం గార్లకు కృతజ్ఞతాభివందనాలు.

పరిశోధన చేయడానికి అవకాశం కల్పించిన గురువులుతెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జి.అరుణకుమారిగారికి కృతజ్ఞతాపూర్వక నమస్సులు.

నా పరిశోధనకు డాక్టరల్ కమిటీ మెంబర్లుగా ఉండి నాకు సలహాలు, సూచనలిస్తూ ప్రోత్సహించిన గురువులు ఆచార్య పిల్లలమర్రి రాములుగారికి, డా. బాణాల భుజంగరెడ్డిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు

పాఠాలు చెప్పడంతోపాటూ, వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన అధ్యాపకులు, ఆచార్య శరత్ జోత్స్నరాణి,ఆచార్య తుమ్మలరామకృష్ణ, ఆచార్య రేమిల్ల వేంకట రామకృష్ణ శాస్త్రి, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు,ఆచార్య గోనా నాయక్ డా. పమ్మి పవన్ కుమార్, డా. డి. విజయ కుమారి గార్లకి నమస్కారాలు.

విలువైన పుస్తకాలను సేకరించిమాకందిస్తున్న హైదరాబాద్ విశ్వవిద్యాలయ గ్రంథాలయం,ఉస్మానియా విశ్వవిద్యాలయ గ్రంథాలయం, ఎస్.వి. యూనివర్శిటీ గ్రంథాలయం, ఆంధ్ర విశ్వవిద్యాలయ గ్రంథాలయం, అన్నమాచార్య గ్రంథాలయం (గుంటూరు) మరియు సి.పి. బ్రౌన్ గ్రంథాలయం (కడప) వారికి ప్రత్యేక ధన్యవాదాలు.

అడిగిన వెంటనే తన కైఫియత్ కథలు పుస్తకం ఇచ్చి కైఫియత్తులకు సంబంధించిన వివరాలను తెలియచేసిన శ్రీ కట్టా నరసింహులు, గోపాలకృష్ణ శాస్త్రి, శివారెడ్డి గార్లకు కృతజ్ఞతలు.

నాకష్టాలను ఆనందాలను పంచుకోగలిగినంత చేరువైన మిత్రులు డా. రవీంద్ర బాబు,డా. మాణిక్యరావు, డా. రాజీవ్ బాబు, డా. రమ్యజ్యోతి, డా. గౌరీశ్వరరావు, డా. భానునాయక్, డా. ప్రకాష్, బాలకృష్ణ, గాలెన్న, మహేష్ చంద్రకాంత్, ఎం.కె.రావు, చలం, డా. సత్యనారాయణ, యాసీన్, రాయమల్లు, సతీష్, నాగరాజు, రవీందర్, ఉషారామ్‌లకు. ముఖ్యంగా తమ్ముడు హేమంత్ కి, బాలకృష్ణ సార్‌కీ ఇంకా నా ఉన్నతిని కోరె మిత్రులు అందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

నా ఉన్నతిని ఎల్లవేళలా ప్రోత్సహించి ఉన్నతచదువులు చదివించిన నా తల్లిదండ్రులకు, నా ఎదుగుదలలో వారిని చూసుకొనే అన్న వదినలకూ మా చిన్న అన్నకూ కృతజ్ఞతాభివందనాలు.

ఈ పరిశోధనకు ఆర్థికసహకారం అందించిన యు.జి.సి. వారికి కృతజ్ఞతలు. అకడమిక్ విషయాల్లో సహకరించినపరమేశ్వర్ గారు, కృష్ణమోహన్, భవానీశంకర్, బాలాజీ గార్లకు కృతజ్ఞతలు.

**కొల్లేటి రవిబాబు**

# కడప జిల్లా కైఫియత్తులు – భాషా పరిశీలన

## పరిచయం

గతకాలంనాటి మానవాభ్యుదయాన్ని విశ్లేషించేది చరిత్ర. చరిత్ర లేని జాతిని ఊహించనుకాదు. చరిత్ర ఒకతరంనుండి మరొక తరానికి సంక్రమించే వారసత్వపు సంపద. ఇలా ప్రతి తరానికి చరిత్ర అందాలంటే దానిని నిక్షిప్తంచేయడం అత్యంత అవసరం. చరిత్రను నిక్షిప్తం చేయాలంటే దానికి కొన్ని ఆధారాలు ఉంటాయి. మన దేశచరిత్ర నిర్మాణానికి, దాని రచనకు తోడ్పడే అనేక చారిత్రక ఆధారాలలో కైఫియత్తులు కూడా ఒకటి. వీటికే స్థానికచరిత్రలని కూడా పేరు. క్రీ.శ. 1793–1816ల మధ్యకాలంలో మెకంజీ(1754–1821) దక్షిణభారతదేశంలో సర్వేయరుగా ఉన్నప్పుడు కడపజిల్లా కైఫియత్తులు సేకరించాడు.(హనుమచ్చాస్త్రి.కడప-6:viii) గ్రామాలకు ప్రాంతాలకు సంబంధించిన చారిత్రక, భౌగోళిక, సామాజిక, సాంస్కృతిక భాషావిశేషాలు తెలుసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయి. కైఫియత్తులని గ్రామస్తులు, కరణాలు రాయడంవల్ల అవి అప్పటి వాడుకభాషలోఉన్నాయి. ఇప్పుడు వ్యవహారంలోలేని ఎన్నో పదాలు వాటిలో కనిపిస్తున్నాయి. అంతేకాకుండా అప్పటి పాలనాభాష ప్రభావంవల్ల అరబ్బీ, పారశీ, ఉర్దూ, ఆంగ్లం మొదలైన అన్యదేశ్య పదాలు వందల సంఖ్యలో జనవ్యవహారంలో ఉన్నట్లుకడపజిల్లా కైఫియత్తులద్వారా తెలుస్తుంది. కాబట్టి, కైఫియత్తుల్లోని భాషాస్వరూపాన్ని సమగ్రంగా భాషాశాస్త్ర పద్ధతుల్ని అనుసరించి పరిశోధించడం ప్రస్తుత పరిశోధన . ప్రస్తుత పరిశోధన కాలం పూర్వార్థంలో ఆచార్య నడుపల్లి శ్రీరామరాజుగారు నిర్మించిన మెకంజీ కైఫియత్తుల సూచిలో నేనూ పాలుపంచుకున్నాను ఆ విధంగా మెకంజీ సేకరించిన అన్ని కైఫియత్తులతో పరిచయం ఏర్పడింది. ఆ అనుభవం ప్రస్తుత పరిశోధనకు నేపథ్యాన్ని సమకూర్చింది.

## 1. పరిశోధన అంశం:

మెకంజీ దక్షిణ భారతదేశంలో సర్వేయరుగా పనిచేసినప్పుడు కడపజిల్లా కైఫియత్తులు సేకరించాడు. వాటిని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం, యోగివేమన విశ్వవిద్యాలయం వారు 7 సంపుటాలుగా ముద్రించారు. కడపజిల్లాలోని గ్రామాలచరిత్రను తెలిపే ఈ కైఫియత్తులలో (Village local records) ఆకాలంనాటి భౌగోళిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, భాషా విశేషాలు ఎన్నో పొందుపరచబడ్డాయి. ఈ కైఫియత్తులను కరణాలు లేదా గ్రామస్తులు రాయడంవల్ల ఆకాలంనాటి భాషే వీటిలో కనిపిస్తోంది. అందువల్ల కైఫియత్తులలోని భాషకి నేటి వ్యవహారికభాషకి మధ్య లేఖనపద్ధతులలోనూ, వర్ణం, సంధి, సమాసం, నామ, క్రియాపదాలలోనూ, వాక్యనిర్మాణంలోనూ తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదేవిధంగా ఎన్నో ధ్వనిమార్పులు కూడా ఉన్నాయి. అప్పటి వ్యవహారంలో ఉన్న అన్య దేశ్యపదాలు అనేకం నిక్షిప్తం చేయబడ్డాయి. కాబట్టి కడపజిల్లా కైఫియత్తులను పరిశోధనాత్మకంగా విశ్లేషించడంద్వారా 18,19 శతాబ్దాలనాటి తెలుగు భాషా స్వరూపం తెలుస్తుంది. అని భావించి "కడప జిల్లా కైఫియత్తులు – భాషా పరిశీలన" అనే అంశాన్ని నా పరిశోధన అంశంగా ఎన్నుకున్నాను.

## 2. పరిశోధన లక్ష్యం:

తెలుగు భాషాచరిత్రను పరిశీలించినట్లయితే 19వ శతాబ్దానికి చెందిన భాషాస్వరూపానికి, రాయవాచకంలో కనిపించే భాషా లక్షణాలకు, కైఫియత్తులలోని భాషకు సారూప్యం కనిపిస్తుంది. కాబట్టి కైఫియత్తులలోని భాషాస్వరూపాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలని నిర్ణయించుకున్నాను.

కడపజిల్లా కైఫియత్తుల్లో నేటి వ్యవహారానికి దూరమైన అనేక ప్రాచీనపదాలు గుర్తించడం. ఆ నాటి వాడుకభాషా స్వరూపానికి నేటి ప్రమాణభాషా స్వరూపానికి ఉన్న

వైవిధ్యాన్ని తెలియజేయడం. అంతేకాకుండా నిఘంటువులకెక్కని ఎన్నో పదాలను గుర్తించి వెలుగులోకి తేవడం ఈ పరిశోధనా లక్ష్యం. అంతేకాకుండా ఈ కైఫియత్తుల ఆధారంగా ఆనాటి భాషలోని ధ్వని, వర్ణం, సంధి, సమాసం,నామ, క్రియావిజ్ఞానం వాక్య నిర్మాణల స్వరూపాన్ని కూడా వివరించడం ఈ పరిశోధనా లక్ష్యంలో భాగమే.

## 3. పరిశోధన ఆవశ్యకత:

భాషాచరిత్రలో భాగంగా ఆయా కాలాలలోని భాషాపరిణామ వికాసాలను అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. భాషాశాస్త్రవేత్తలు ప్రస్తావించే వర్ణనాత్మక, చారిత్రక, తులనాత్మక అధ్యయనాలకు ఈ పరిశోధన ఉపయోగపడుతుంది. అలాగే నిఘంటు నిర్మాణానికి, మాండలిక పదకోశాల తయారీకికూడా ఈ పరిశోధన సహకరిస్తుంది. 18, 19శతాబ్దుల కాలానికి సంబంధించిన కడపజిల్లా భాషా ప్రయోగరీతుల్ని ఈ పరిశోధనలో శాస్త్రీయంగా విశ్లేషించడంవల్ల భాషాక్రమవికాసానికికూడా ఉపకరిస్తుంది.

## 4. పరిశోధన పరిధి:

కడపజిల్లా కైఫియత్తులు- భాషాపరిశీలన అనే అంశానికి అనుగుణంగా కైఫియత్తులు పరిచయం, చారిత్రక నేపథ్యం, వాటి స్వభావం, ఉనికిని వివరించడం ఆ తర్వాత స్వర, వ్యంజన, వర్ణవిజ్ఞానం, సంధి, సమాసం,నామ, క్రియవిజ్ఞానం, వాక్యనిర్మాణం, అన్యదేశ్యాల స్వరూపాలని సమగ్ర విశ్లేషణతో పరిశీలించడం ఈ పరిశోధన పరిధిగా నిర్ణయించుకున్నాను.

## 5. పూర్వ పరిశోధనలు:

కడపజిల్లా కైఫియత్తులను భాషాశాస్త్ర దృష్టితో అధ్యయనం చేసేందుకు పూర్వం జరిగిన పరిశోధనలు పరిశీలించడం జరిగింది. ఈ రంగంలో భాషాఅధ్యయనానికి సంబంధించి కె.కె. రంగనాథాచార్యులుగారు1600-1899 సంవత్సరాల శాసనాలపై

చేసిన పరిశోధనలో కైఫియత్తులలోని ఆధారాలను పేర్కొన్నారు. దివాకర్ల వేంకటావధానిగారు 1984 లో "గ్రామ కైఫియత్తులు( గుంటూరు)" పుస్తకంలో కైఫియతులందలి భాషపై ఒక వ్యాసం రాశారు. రాళ్లబండి రామశాస్త్రి గారు మెకంజీ తెలుగు సంకలనాల్లోని ఉరుదు, మరాఠి, ఒరియా పదాలు అన్న అంశంపై పరిశోధన చేశారు (పిహెచ్.డి) (ముద్రితం1981). నడుపల్లి శ్రీరామరాజు గారు మెకంజీ కైఫియత్తుల సూచి (అముద్రితం) నిర్మించారు.

ఎస్. వాణీకుమారి కైఫియత్తులు – చారిత్రక , పౌరాణికాంశాలు అనే శీర్షికతోను 1991, వై. బాలరాజు కైఫియత్తులు గ్రామజీవన విధానం అనే శీర్షకతోను1996, పరిశోధనలు చేశారు.

వీటితోపాటుగా నాయని కృష్ణకుమారిగారు మొదలైనవారు రచించిన వ్యాసాలుఉన్నాయి.

## 6. పరిశోధన గ్రంథ ప్రణాళిక:

ఈ పరిశోధనా గ్రంథంలో 7 అధ్యాయాలు ఉన్నాయి.

అధ్యాయం–1 కైఫియత్తులు పరిచయం
అధ్యాయం –2 కడపజిల్లాకైపియత్తులు–స్వరూప స్వభావాలు
అధ్యాయం –3 లేఖన పద్ధతులు (Orthography )
అధ్యాయం–4 వర్ణవిజ్ఞానం
అధ్యాయం–5 సంధి, సమాసం
అధ్యాయం–6 1.నామ విజ్ఞానం.2. క్రియా స్వరూప విశ్లేషణ .
అధ్యాయం–7 వాక్య విజ్ఞానం.
ముగింపు
ఉపయుక్త గ్రంథసూచి

# అధ్యాయం-1

## 1.0. కైఫియత్తులు – పరిచయం

### 1.కైఫియత్– అర్థవివరణ:

కైఫియత్ అనే పారశీక పదానికి స్థానికచరిత్ర (Village Local Record) అని అర్థం. కైఫియత్తులను గ్రామచరిత్రలు లేదా స్థానికచరిత్రలు అని తెలుగులో పిలుస్తాం. “గ్రామస్థాయి నుండి మండల, దేశ స్థాయివరకు ఆయా ప్రాంతాల విశేషాలను వివరించే ఒక ప్రత్యేక ప్రక్రియా రచన కైఫియతు” అని నిర్వచనం. (గోపాలకృష్ణారావు, కె. 1984:86) కైఫియత్తులను కథ, వృత్తాంతం, హకీకత్తు, పారికత్తు, యాదుదాస్తు ఆర్జీదాస్తు మొదలైన పర్యాయపదాలు ఉన్నాయి. నిజమైన వృత్తాంతాన్ని హకీకతు అని, జ్ఞాపకం పెట్టుకునేది యాదాస్తు, విన్నపం చేసేటటువంటిది అర్జిదాస్తు.

### 1.1.కైఫియత్–కవిలె:

కైఫియత్తు రచన వంటి గ్రామసమాచారాన్ని సేకరించి రచన చేసే సంప్రదాయం మన తెలుగుసాహిత్యంలో 14వ శతాబ్దంనుండి ఉన్నట్లు “మడికి సింగన్న”“సకలనీతి సమ్మతం” అనే సంకలనగ్రంథంద్వారా తెలుస్తుంది. దీనినే కవిలె అని వ్యవహారించారు. సకలనీతి సమ్మతం లో

గీ. “వ్రాయడేని మఱచెవ్రైళయెకవిలెలో
గీయడేని జెఱిచెగీస వలన
నిట్టి ధాన్యవివరమెల్లయు నెఱుగడే
గరణమనరు వానిఁగంద మంత్రి”( ద్వి.ఆ.296)

ఈ పద్యం వల్ల మనకు 14వ శతాబ్దానికి గ్రామచరిత్రలు ఉండేవని వాటిని గ్రామ కరణాలు రాసేవారని తెలుస్తోంది. వాటిని కవిలెలు అనేవారు అని పై పద్యంద్వారా తెలుస్తుంది. కవిలెలకి విస్తృత రూపంగాను ఆధునికమైందిగాను 'కైఫియత్'ను చెప్పవచ్చు. స్థానిక చరిత్రలని ఒక నిర్మాణపద్ధతిలో సేకరించడం మెకంజీతోనే ప్రారంభమైంది.

## 1.2.కైఫియత్–లక్షణాలు:

కైఫియత్తుల్లో ఏకరూప లక్షణాలు కనిపిస్తున్నాయి. వీటిని కొంతమంది మాత్రమే రాయలేదు. భిన్నకాలాల్లో భిన్న ప్రదేశాల్లో రచించబడ్డాయి. కైఫియత్తులు అన్నీ ఈ నియమాల్ని లక్షణాల్ని పాటించాలి అనే నియమం లేదు. వీటిని గమనించినట్లయితే కైఫియత్తులన్నింటిలో ఒక ఏకరూపత ఉండడం కనిపిస్తుంది. కైఫియత్తుల్లో ఈ క్రింది లక్షణాలు కనిపిస్తున్నాయి.

1. కైఫియత్ ప్రారంభంలో సర్వేయర్ జనరల్ మెకంజీ ఆదేశాలు అనుసరించి రాస్తున్నట్లు కొన్ని ప్రారంభవాక్యాలు ఉంటాయి. కైఫియత్ రాయించిన వారి వివరాలు ఉంటాయి.
2. కాలం, శాలివాహనశకం, సంవత్సరం, తిథి మొదలైన వివరాలు కనిపిస్తాయి.
3. గ్రామనామం దాని చరిత్ర, సరిహద్దు పొలిమేర వివరాలు
4. ఆ ప్రాంతం లేదా గ్రామం చుట్టూ ఉన్న నదులు, పర్వతాలు, అరణ్యాలు, చెరువులు, బావులు, మొదలైన భౌగోళిక పరిస్థితులు.
5. జనసంఖ్య వారి జీవన విధానం
6. దాన వివరాలు, వృత్తులు, కులాలు, మొదలైనవి
7. భూమి వివరాలు, కొలతలు, పంటలు, వనాలు, వృక్షాలు ఉంటాయి
8. ముగింపు వాక్యం ఉంటుంది.
9. కైఫియత్తులన్నింటిలో కామా, వాక్యం ముగింపు సూచించే చుక్క సంకేతం వంటి విరామ చిహ్నాలు (, . ) లేవు.

## 1.3. కైఫియత్తులు–మెకంజీ కృషి:

ఆంగ్లేయులు మనదేశాన్ని పాలించిన కాలంలో మన చరిత్రను, సంస్కృతిని గ్రంథస్థం చేసే ప్రయత్నం జరిగింది. ఆంగ్లేయుల్లోని కొందరు అధికారులు పురాతనవస్తువులు, శాసనాలు, నాణేలు సేకరించి భద్రపరిచారు. లభ్యమవుతున్న తాళపత్రాలను, లిఖిత ప్రతులను, సాహిత్యానికి సంబంధించిన గ్రంథాలను తిరిగి రాయించారు. వారి అవసరాల దృష్ట్యా అప్పటి గ్రామచరిత్రలను రాయించారు. మన చారిత్రక వారసత్వసంపద కాపాడడానికి ఆంగ్లేయుల కాలంలో జరిగిన కృషి గురించి చెప్పుకోవాలంటే మెకంజీ గురించి తెలుసుకోవాలి.

కాలిన్ మెకంజీ (1754–1821) కైఫియత్తుల పేరుతో మనగ్రామ చరిత్రలను రాయించాడు. ఎన్నోరకాలుగా, భిన్న రూపాలతో ఉన్న మన చారిత్రక సంపదను సేకరించారు. 1780లో తొలిసారిగా మెకంజీ స్కాట్‌లాండ్ నుండి భారతదేశానికి వచ్చారు. ఇంజినీరింగ్ విభాగంలో ఉద్యోగిగా చేరాడు. మైసూర్ యుద్ధంలో పాల్గొంటూనే (1790–92) అక్కడి పురాతన వస్తువులు సేకరించాడు. దీనినిబట్టి అతనికి వారసత్వ సంపద సేకరించడంలో ఎంత ఇష్టముందో అర్థమవుతుంది. 1792 నుంచి సర్వేయర్‌గా అదనపు బాధ్యతలూ నిర్వహించాడు. వృత్తిలో భాగంగా నైజాం పాలనలోని భౌగోళిక సమాచారాన్ని సేకరించాడు. ఆ తర్వాత వరసగా మనదేశ పురావస్తు అవశేషాలను, వస్తువులను సేకరించడం కొనసాగించాడు.. మద్రాసు సర్వేయర్‌గా (1796 నుంచి) పనిచేస్తూ ప్రభుత్వ అనుమతితో దత్తమండలాల సర్వే కూడా చేశారు. ఆ సమయంలోనే ఏలూరుకు చెందిన కావలి వెంకట బొర్రయ్యతో పరిచయం కలిగింది.

మెకంజీ 1811లో ఛీఫ్ ఇంజనీర్‌గా సైన్యంతో జావా వెళ్ళాడు. అక్కడ కూడా చారిత్రక లిఖిత ప్రతులు సేకరించాడు. 1813లో భారతదేశం తిరిగి వచ్చాడు. కలకత్తా, బెనారస్, లక్నో, ఆగ్రా, ఢిల్లీ , హిమాలయ ప్రాంతాలు తిరగటమే కాదు అక్కడున్న చారిత్రక వారసత్వ సంపదను సేకరించాడు. 1815లో భారతదేశానికి తిరిగివచ్చాడు. మద్రాసు, ఆ

తర్వాత భారతదేశ సర్వేయర్‌గా నియమింపబడ్డాడు. ముఖ్యంగా ఈ కాలంలో మెకంజీ చేసిన కృషి అంతా ఇంతా కాదు. సేకరించిన లిఖిత ప్రతులను, చారిత్రక వస్తువులను లక్ష్మణయ్య, రామస్వామి సాయంతో కలకత్తా కేంద్ర కార్యాలయానికి పంపాడు. బొర్రయ్య, లక్ష్మయ్య సోదరులు, నారాయణరావు–వెంకట్రావు, నిట్టల నాయన మొదలైన గుమాస్తాలతో అప్పటి గ్రామాల సమాచారాన్ని రాయించాడు. కలకత్తా వెళ్ళిన తనతో పాటు కొందరు గుమాస్తాలను తీసుకెళ్ళాడు. 1819లో పూర్తికాలపు కల్నల్‌గా నియమితులయ్యాడు. కానీ చారిత్రక వస్తువులు సేకరించడం, గ్రామ చరిత్రలు రాయించడం, శిల్పాలు, నాణేలు, దారు ప్రతిమలను సేకరించడం ఎన్నో పనులు చేయడం వల్ల అనారోగ్యం పాలయ్యాడు. 1821 మే 8న మరణించాడు.

మెకంజి (1828) సేకరించిన సమాచారానికి వివరణాత్మక సూచిని విల్సన్ తయారుచేశాడు. ఆ సూచి ద్వారానే మెకంజీ చేసిన అపూర్వకృషి వెలుగులోకి వచ్చింది. మెకంజీ తర్వాత ఆయన సేకరించిన నాణేలు, శిల్పాలు, పుస్తకాలు ఇంగ్లాండుకి చేరవేశారు. మరికొన్ని లండన్‌లో ఉన్న బ్రిటిష్ ఇండియా కంపెనీ వారి కార్యాలయానికి చేరవేశారు. 1879లో సంస్థ రద్దయిన తర్వాత బ్రిటిష్ మ్యూజియానికి, విక్టోరియా ఆల్బర్ట్ మ్యూజియానికి వెళ్లిపోయాయి. కానీ స్థానిక చరిత్రలు మాత్రం మద్రాసులో మిగిలిపోయాయి. విల్సన్ ఆ ప్రతులను భద్రపరిచారు. వాటి వివరాలు “వివిధ భాషలకు చెందిన 1568 లిఖితప్రతులు, 8076 శాసనాలు, 2050 చిత్రాలు, పటాలు, కళాత్మక బొమ్మలు, 78 ప్లానులు, 6218 నాణేలు, 106 ప్రతిబింబాలు(ఇమేజెస్) మెకంజీ 1820కి ముందే అమరావతి స్థూపంలోని కొన్ని అందమైన శిల్పాలను ఇండియా హౌస్‌కు పంపి వాటి గురించిన చారిత్రక, భౌగోళిక విశేషాలను తెలిపే వ్యాసాలు ప్రచురించారని సర్ క్లిమెంట్ మార్క్ తెలిపాడు (W.C. McKenzie 1952:213)”.

మెకంజీ సేకరించి, రాయించిన ప్రతులు తర్వాతి కాలంలో కొంత నిరాదరణకు లోనయ్యాయి. లిఖిత ప్రతులు మద్రాసు కాలేజీ లైబ్రరీకి, తర్వాత లిటరరీ సొసైటీకి చేరాయి. వాటిని 1836లో రెవరెండ్ విలియం టైలర్ పరిష్కరించే ప్రయత్నం చేశాడు. వీరితో పాటు

సర్ అలెగ్జాండర్ జాన్‌స్టన్, డా॥ హెచ్.హెచ్.విల్సన్ లాంటి వాళ్ళు కృషిచేశారు (W.C. mecknzie 1952:212,213) వాటిలో కొన్ని వెలిసిపోవడంవల్ల ముద్రించలేదు. కొన్నింటికి మాత్రం మద్రాస్ జర్నల్ ఆఫ్ లిటరేచర్ అండ్ సైన్స్ ప్రచురించింది. C.P.బ్రౌన్ లిఖితప్రతులు కొన్నింటిని తిరిగి రాయించి భద్రపరిచారు. బ్రౌన్ ముద్రించిన సంపుటాలే నేడు మెకంజీ కైఫియత్తులుగా లభిస్తున్నాయి. వాటినే స్థానిక చరిత్రలని పిలుస్తున్నాం (పి.వి.పరబ్రహ్మశాస్త్రి, 2005:ఉపోద్ఘాతం పుట:6).

## 1.4. కావలి సోదరుల కృషి:

కైఫియత్తుల సేకరణలో మెకంజీకి విశేషంగా సహకరించిన కావలి సోదరులు. వీరు ముగ్గురు కావలి వెంకట బొర్రయ్య, లక్ష్మయ్య, రామస్వామి. అనే వారు వీరు మెకంజీకి భారతీయ విజ్ఞానసర్వస్వాన్ని అవగాహన చేసుకోడంలో పూర్తిగా సహాయపడ్డారు. వీరిలో బొర్రయ్య బహుభాషా కోవిదుడు. ఇతనికి సంస్కృతాంధ్రాలు, కన్నడం, ఆంగ్లం, హిందుస్తానీ భాషల అధ్యయనంలో పరిచయంఉంది. మెకంజీనుండి గణితశాస్త్రానికి రేఖాగణితానికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకొన్నాడు. సర్వేకి సంబంధించిన రేఖాచిత్రాలు గీసేవాడు. ఇంతేకాకుండా అప్పటికప్పుడు సంస్కృత, కన్నడ శాసనాలను చదివి అందులోని సమాచారాన్ని మెకంజీకి వివరించేవాడు. ఆకరాలను సేకరించడంకోసం కొందరుగుమస్తాలకు శిక్షణ ఇచ్చి విషయాన్ని ఎలా సేకరించాలో వివరించేవాడు. మెకంజీతో కలిసి శ్రీరంగపట్నం యుద్ధం(1799)లో పాల్గొని విజయంలో కీలకపాత్ర పోషించాడు. భారతీయ స్థానికచరిత్రకి సంబంధించిన అనేక శాసనాలు, తాళపత్రాలు, లిఖితప్రతులను సేకరించి బొర్రయ్య క్రి.శ.1803 లో అనారోగ్యంతో మరణించాడు. (చూ. ఆరుద్ర.సం-3) బొర్రయ్య మరణానంతరం సోదరులయిన లక్ష్మయ్య, రామస్వామిలు కైఫియత్తులు సేకరణలోను అనువాదంలోను మెకంజీ కి సహకరించి చివరివరకు మెకంజీతోనే ఉన్నారు.

## 1.5. చారిత్రక నేపథ్యం:

దేశచరిత్రకి సంబంధించిన అంశాలను తెలుసుకోడానికి మనకు శాసనాలు, కావ్యాతారికలు, చాటువులువంటివి ఆధారాలు. తర్వాత ఆంగ్లేయుల పాలనాకాలంలో మెకంజీ ప్రేరణతో బొర్రయ్యవంటి పండితులు, కొందరు గుమాస్తాలు స్థానికుల తోడ్పాటుతో గ్రామాల చరిత్రను, చారిత్రక సమాచారాన్ని సేకరించారు. ప్రధానంగా ప్రతి మండలానికి సంబంధించిన చరిత్రను రాయడానికి గ్రామాధికారులు, జమీందారులు, స్థానికులను ప్రోత్సహించారు. ఈ విధంగా, సంప్రదాయాలు, నమ్మకాలు, భౌగోళిక పరిస్థితులు, జీవన విధానం మొదలైన వాటితో కూడిన స్థానిక చరిత్రలను సేకరించాడు. కైఫియత్తుల రచనకు మెకంజీ ప్రత్యేక ప్రణాళికను రూపొందించి వాటిని పూర్తి చేశాడు.

## 1.6. కైఫియత్తుల ఉనికి:

క్రీ.శ.1782–1816 మధ్యకాలంలో మెకంజీ స్థానిక చరిత్రలు సేకరించాడు. సేకరించిన విలువైన సమాచారాన్ని అతని మరణాంతరం కలకత్తా ప్రభుత్వం మెకంజీ భార్య నుండి 100 పౌండ్లకు కొని వాటిలో ఒక ప్రతిని బ్రిటిష్ లైబ్రరీకి పంపింది. మెకంజీ సేకరించిన సమాచారాన్ని క్రమపద్ధతిలో ఉంచడానికి ప్రభుత్వం విలియమ్ టేలర్ ని నియమించింది. వీటిని C.P. బ్రౌన్ తిరిగి రాయించి మద్రాసు సెయింట్ జార్జ్ పోర్ట్ కళాశాలలో భద్రపరిచాడు. కొంతకాలానికి మెకంజీసంకలనాలన్నీ మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలో ఉంచారు. మద్రాసునుండి తెలుగు సాహిత్య అకాడమి వారు మైక్రోఫిల్మ్ రూపంలో తీసుకొనివచ్చారు. తర్వాత వాటిని తిరిగి రాతప్రతులు రాయించి తెలుగు విశ్వవిద్యాలయం గ్రంథాలయంలో 54 సంపుటాలుగా వుంచారు.ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్ శాఖ వారు మైక్రో ఫిల్మ్లో ఉన్న వాటిని జిల్లాల వారిగా వేరుపరచి 11 జిల్లాల కైఫియత్తులు ముద్రించింది. వీటిలో గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల కైఫియత్తులు

శ్రీశైలం కైఫియత్తు ఉన్నాయి. కడప జిల్లాకి సంబంధించిన కైఫియత్తులు అన్నింటిని కడప లోని C.P.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం యోగివేమన విశ్వవిద్యాలయం వారు 7 సంపుటాలు ముద్రించారు. ఇంకా మరికొన్ని కైఫియత్తులు ముద్రించవలసి ఉంది.చిత్తూరు, అనంతపురం, తూర్పు గోదావరి, హైదరాబాదు, వరంగల్లు జిల్లాల కైఫియత్తులు, మెకంజీ సేకరించిన వంశావళులు ముద్రించవలసి ఉంది.

## 1.7. ఆధునిక యుగంలో కైఫియత్తుల స్వరూపం:

18,19 శతాబ్దాల మధ్యకాలంలో మెకంజీ సేకరించిన కైఫియత్తుల స్వరూపం లక్షణాలు కొంతవరకు జిల్లా గజిటిర్స్ లో ఉన్నాయి. కైఫియత్తులు లాగా గజిటీర్స్ కూడా సమాచార ప్రాధాన్యం కలిగినవి. గ్రామనామాలు, జనాభా, గ్రామ సరిహద్దులు, గ్రామదేవతలు, ప్రజల జీవనవిధానం మొదలైన విషయాలు గజటిర్స్ లో ఉన్నాయి. ఒక విధంగా జిల్లా గజెట్స్ నిర్మాణానికి మెకంజీ కైఫియత్తులే ప్రేరణ అని చెప్పవచ్చు.

★★★

# అధ్యాయం–2

## 2.0. కడప జిల్లా కైఫియత్తులు– స్వరూప స్వభావాలు :

200 సంవత్సరాల కడపజిల్లా సామాజిక చరిత్ర కాలగర్భంలో కలిసిపోకుండా మెకంజీ సేకరించిన కైఫియత్తులను తిరిగి రాయించిన వ్యక్తి సి.పి.బ్రౌన్. కడపజిల్లా కైఫియత్తులను గుర్తించి భవిష్యత్ తరాలవారికి ఆ సంపదను అందించాలనే సంకల్పంతో ప్రచురణ బాధ్యతలు తీసుకున్న ఘనత కడపలోని సి.పి బ్రౌన్ మెమోరియల్ ట్రస్ట్ స్వీకరించింది. ట్రస్ట్ సెక్రెటరీఅయిన జానుమద్ది హనుమచ్ఛాస్త్రిగారు కడపజిల్లా కైఫియత్తుల సేకరణ, ప్రచురణలకోసం విశేషకృషి చేశారు. వీరి కృషి ఫలితంగా తమిళనాడు ఐ.ఏ.ఎస్. అధికారి అయిన టి. జె. ఆచార్యగారి సహకారంతో మద్రాసు ప్రాచ్యలిఖిత గ్రంథాలయంలో 14 సంపుటాలుగా ఉన్న లిఖిత ప్రతులకు జిరాక్స్ ప్రతులను తయారుచేసి సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో భద్ర పరిచారు. మద్రాసు నుంచి తీసుకొని వచ్చిన కైఫియత్తులలో లేని గ్రామ చరిత్రలను హైదరాబాదు స్టేట్ ఆర్కైవ్స్ నుండి సేకరించారు. సేకరించిన కైఫియత్తుల నుంచి ప్రణాళికా బద్దంగా కడప జిల్లా కైఫియత్తులను వేరుచేసి వాటిని శ్రీ కట్టా నరసింహులు 300 పేజీలతో మొదటి సంపుటిగా ఒక శుద్ధ ప్రతిని తయారు చేశారు. ఇది శ్రీ. జానుమద్ధి హనుమచ్ఛాస్త్రి పర్యవేక్షణలో జరిగింది. దానిని National Archives of India , New Delhi సంస్థ వారు 2002 సంవత్స రంలో ప్రచురించారు. తర్వాత ఈ మొదటి భాగాన్ని 2004 రెండవ ముద్రణను తీసుకొని వచ్చారు.

2005 లో అప్పటి ముఖ్యమంత్రి డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారు బ్రౌన్ గ్రంథాలయానికి ప్రభుత్వ నిధులు కేటాయించి నిర్వహణ భాధ్యతలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అప్పగించారు. ఆ సంస్థ 2006 సంవత్సరంలో రెండో సంపుటిని ప్రచురించింది. ఆ తర్వాత ఈ కేంద్రం కడపలోని యోగివేమన విశ్వవిద్యాలయానికి అనుబంధం అయి 2006 లో మూడవ సంపుటాన్ని ప్రచురించింది. తర్వాత వరుసగా

2007 సంవత్సరం 4, 5 సంపుటాలు ప్రచురించారు. ఆ తర్వాత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి ఆధ్వర్యంలో 2012 లో మెకంజీ కైఫియత్తులు వై.యస్. ఆర్. జిల్లా పేరుతో 6 వ సంపుటాన్ని 2013 లో ఏడో సంపుటాన్ని ప్రచురించారు.

## 2.1.బాహ్యలక్షణాలు:

కైఫియత్తులు రూపం దృష్ట్యా కొన్ని చిన్నవిగాను కొన్ని పెద్దవిగాను ఉన్నాయి. అంటే కొన్ని 5పుటలకే పరిమితమైనవి ఉన్నాయి. కొన్ని సుదీర్ఘంగా ఉన్నవి అంటే సుమారు 100 పుటలవరకు కూడా ఉన్నాయి. కొన్ని కైఫియత్తుల మధ్యలో తెలుగు పద్యాలు సంస్కృత శ్లోకాలు ఉండటం కనిపిస్తుంది. కన్నడ, మరాఠి, తెలుగు భాషలు కలిసి ఉన్నవి కొన్ని కనిపిస్తున్నాయి. అప్పటి వాడుక భాషలో ఉన్నాయి.కొన్ని చోట్ల గ్రాంథిక శైలిలో వాక్యాలు కనిపిస్తాయి. ప్రతి కైఫియత్తు ప్రారంభంలో సంపాదకులు కైఫియత్తులలోని అన్యదేశ్యపదాలను, గ్రామనామాలను ఒక పట్టికలా ఇచ్చారు. ఇది మొదటి 5 సంపుటాలలోను కనిపిస్తుంది. ఇటువంటి పదపట్టికలు 6, 7 సంపుటాలలో లేవు. కడపజిల్లా కైఫియత్తులు ఏడు సంపుటాలలోని బాహ్యస్వరూపంపరిశీలించినట్లయితేఈ కింది విషయాలు తెలుస్తున్నాయి.

మొదటి సంపుటంలో మొత్తం 31 కైఫియత్తులున్నాయి. కైఫియత్తులు నిడివిలో కొన్ని చిన్నవిగా కొన్ని పెద్దవిగా ఉన్నాయి. ఈ సంపుటంలో 300 పుటలు ఉన్నాయి. ఇది 2002,2004,2007 సంవత్సరాలలో మూడుసార్లు ముద్రితమైంది.కోడూరు, సంబటూరు, ఇభరాంపురం, శెట్టిగుంట, పొందలూరు మొదలైన కైఫియత్తులు సుమారు 10 నుండి 30 పుటలవరకు ఉన్నాయి. కంపసముద్రం, బుదుగుంటపల్లె, రాఘవరాజాపురం మొదలైన కైఫియత్తులు 3 నుండి 10 పుటల వరకు ఉన్నాయి. కొన్ని కైఫియత్తులలో గ్రంథపాతం ఉన్నట్లు కోడూరు, యిభరాంపురం వంటి కైఫియత్తులను చూస్తే తెలుస్తుంది. కొన్ని కైఫియత్తులలో శాసనాలు, కవిలెలతోపాటుగా సంస్కృతశ్లోకాలు, తెలుగు పద్యాలు కూడా ఉన్నాయి.

రెండవ సంపుటంలో మొత్తం 26 కైఫియత్తులున్నాయి. దీనిని 2006 సంవత్సరంలో ముద్రించారు. ఇందులో మొత్తం 266 పుటలు ఉన్నాయి. ఈ కైఫియత్తుల్లో ప్రధానంగా ఆయా గ్రామాలలో కనిపించే భూదానాలు, గ్రామ నిర్మాణాలు, బ్రాహ్మణులకు ఇచ్చిన అగ్రహారాల ప్రశస్తి, కులాలు, వారి వృత్తులు, పంటలు, కొలతలు, తూకాలు, చెరువుల నిర్మాణం వంటివి ఉన్నాయి. ఇంకా దేవాలయాలకు ఇచ్చిన ఈనాములు, కొన్ని భూముల సరిహద్దులు, శాసనాలు వంటివి కనిపిస్తున్నాయి.

మూడో సంపుటంలో మొత్తం 27 కైఫియత్తులున్నాయి. దీనిని 2007 సంవత్సరంలో ముద్రించారు. ఇందులో మొత్తం 266 పుటలు ఉన్నాయి గ్రామాలు, గుడుల చరిత్ర, కొండాపురం, అనంతాపురం, పట్టపురావి, అర్కటవేముల, నందేలమ్మపేట వంటి గ్రామ వృత్తాంతాలతోపాటు శిద్ధవటం తాలూకాలో వున్న అనేక దేవాలయాల ప్రస్తావన ఈ సంపుటిలో ఉంది. ఆకాలం నాటి చరిత్ర కనిపిస్తుంది. జమిందారులు, రాజులు, భూస్వాములు, నాయకులు వీరు చేసిన దానాలు, మొదలైన చారిత్రక సామాజికాంశాలు తెలుస్తున్నాయి. వీటితో పాటు భూములు, పంటలు, ఆహారం, ఆచారాలు, పద్ధతులు మొదలైన సంస్కృతికాంశాలు ఉన్నాయి. ఇవేకాకుండా ఆ కాలంనాటి ప్రజలు వారి జీవన విధానం, ఆర్థికాంశాలు తెలుస్తున్నాయి.

నాలుగో సంపుటంలో కూడా ఆయా గ్రామాల చరిత్ర ఉంది. ఈ సంపుటిలో మొత్తం 5 కైఫియత్తులున్నాయి.దీనిని 2007 సంవత్సరంలో ముద్రించారు. ఇందులో మొత్తం 280 పుటలు ఉన్నాయి. ఈ సంపుటంలో ప్రధానంగా గ్రామ నిర్మాణాలు, దేవాలయాల నిర్మాణం వాటి పోషణకి, రాజులదానాలు, బ్రాహ్మణులకు ఇచ్చిన అగ్రహారాలు ప్రశస్త, కులాలు, వారి వృత్తులు, పంటలు, చెరువుల నిర్మాణం, ఇంకా దేవాలయానికి ఇచ్చిన యీనాములు, గ్రామ సరిహద్దులు, భూమి సరిహద్దులు శాసనాలు వంటివి కనిపిస్తున్నాయి.

ఐదో సంపుటంలో మొత్తం 42 శీర్షికలున్నాయి. అందులో 15 కైఫియత్తులు కాగా తక్కినవి అక్కడి శాసనాలు వాటి సారాంశాలు ఉన్నాయి. దీనిని 2007 సంవత్సరంలో ముద్రించారు. ఇందులో మొత్తం 266 పుటలు ఉన్నాయి ఈ సంపుటిలో ప్రధానంగా

రాజ్యపాలన, ఆర్థిక అవసరాలకోసం రాజులే కొన్ని గ్రామాలు కట్టించడం, అక్కడ ప్రజలు వ్యవసాయం చేసుకోడం కోసం గ్రామానికి కొంత భూమి నిర్ణయించి చెరువులు తవ్వించడం, వాటి ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగం రాజ్యాభివృద్ధికి ఉపయోగించడం మొదలైన విషయాలు ఉన్నాయి. కరణాలు, వ్యక్తులు గ్రామాన్ని నిర్మించి రాజు అనుమతితో గ్రామాన్ని కౌలుకు తీసుకోడం వంటి లక్షణం కనిపిస్తుంది. ధర్మపురం గ్రామ వృత్తాంతంలో రాజులు గ్రామం కట్టించి దాన్ని దానంచేసి ఆ గ్రామం ద్వారా వచ్చే ఆదాయం వారి వంశపారంపర్యంగా అనుభవించే విధంగా దానం చేసిన వివరం ఉంది.

ఆరోసంపుటిలో 48 కైఫియత్తులు 62 శాసనాల సారాంశం ఉంది. దీనిని 2012 సంవత్సరంలో ముద్రించారు. ఇందులో మొత్తం 266 పుటలు ఉన్నాయి ఈ సంకలనంలో పేర్కొనబడిన శెట్టిగుంట, బుదుగుంటవారిపల్లె, కంపసముద్రం, కంపసముద్ర అగ్రహారం, మైలపల్లె, పొందలూరు, రాఘవరాజాపురం, కైఫియత్తులను మొదటి సంపుటిలో పూర్తిగా ముద్రించారు. ప్రస్తుత సంకలనంలో వాటి శీర్షికలను ఇచ్చి అవి పూర్తిగా మొదటి సంపుటంలో ఉన్నట్లుగా సూచించారు. అందుచేత ప్రస్తుత సంపుటంలో పైవాటిని తీసివేయగా పూర్తిగా ఉన్నవి 41 కైఫియత్తులు. ఇందులో కమలాపురం , దువ్వూరు కైఫియత్తులు నిడివిలో 50 పుటలు ఉన్నాయి. విజయనగర రాజులు, వారి సామంత రాజులైన మట్ల రాజులు వారి వంశావళి, వారు చేసిన దానాలు పేర్కొన్నారు.

ఏడో సంపుటంలో 31 కైఫియత్తులున్నాయి. కైఫియత్తులతో పాటుగా శాసనాల దానపత్రాల నకళ్లు 42 ఉన్నాయి. మొత్తం73 శీర్షికలు ఉన్నాయి. దీనిని 2013 సంవత్సరంలో ముద్రించారు. ఇందులో మొత్తం 266 పుటలు ఉన్నాయి కోశినపల్లె, బొందలకుంట,ముద్దనూరు, తిమ్మాపురం, నలబల్లె, వేమవరం కైఫియత్తులు నిడివిలో5 పుటలవరకు ఉన్నాయి. కొన్ని కైఫియత్తులు సుమారు 10 నుండి 30 పుటల వరకు ఉన్నాయి. కొన్ని కైఫియత్తులలో గ్రంథపాతం ఉంది. కొన్ని కైఫియత్తులలో శాసనాలు, కవిలెలు దానపత్రాలతో పాటుగా సంస్కృతశ్లోకాలు, తెలుగు పద్యాలు కూడా ఉన్నాయి.

## 2.2. అంతర్గ తలక్షణాలు :

కైఫియత్తులను వస్తువు పరంగా పరిశీలించినట్లయితే గ్రామ నిర్మాణం, ఆలయాల నిర్మాణం, గ్రామ పరిపాలనతోపాటుగా సామాజికాంశాలు, చారిత్రకాంశాలు, జానపదాంశాలు ప్రధానంగా ఉన్నాయి.

## 2.2.1. గ్రామనిర్మాణం:

గ్రామం ఏర్పడిన విధానం ఎక్కువ కైఫియత్తుల్లో కనిపిస్తుంది. సహజంగా అక్కడ నివశించే వారి పేర్లను బట్టి, లేదా అక్కడ ఉన్న చారిత్రను బట్టి, స్థల నామాలనుబట్టి ఆ గ్రామాలకి నామాలు ఏర్పడతాయి. రాజ్యపాలన ఆర్థిక అవసరాలకోసం రాజులే కొన్ని గ్రామాలు కట్టించడం కనిపిస్తోంది. కొంతమంది వ్యక్తుల కలిసి గ్రామాన్ని నిర్మించి ఆ గ్రామాన్ని పాలకుల అనుమతితో కౌలుకు తీసుకోడం, యుద్ధంలో మరణించిన వీరుల పేరులతో గ్రామాలు ఏర్పాటు చేయడం కైఫియత్తులలో కనిపిస్తుంది." అగస్త్యాశ్రమముని దేవాలయం ప్రతిష్ట చేయించిన నక్షత్రం పునర్వసు అనగా కే. కొ.అహి పునర్వసు గన్కు కొశబ్దం నక్షత్రానకు వర్తిస్తూ వున్నది అని కోడూరనే నామం" (i:2) ఏర్పడినట్లు ఒక కైఫియత్తులో ఉంది.

శెట్టిగుంట కైఫియత్తులో భేరిశెట్టి అనే వ్యక్తి యాత్రికులు వెంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్తున్నప్పుడు వారికోసం మార్గమధ్యంలో ఒక కుంట కట్టిస్తాడు. క్రమంగా ఆ ప్రాంతంలో ఏర్పడిన గ్రామానికి శెట్టికుంట అనే నామం ఏర్పడింది. (1:1) ఎర్రటి యిటుకులతో కట్టి పాడుబడిన దేవాలయం ఉన్న గ్రామానికి ఎర్రగుడిపాడు అనే పేరు ఏర్పడినట్లు ఎర్రగుడిపాడు కైఫియత్తులో పేర్కొనబడింది. ఇదేవిధంగా కోడూరు, మైలపల్లె, వెల్లాల, తురకపల్లె మొదలైన నామాలు ఏర్పడటానికి గల హేతువులు మొదటి సంపుటంలో వివరించబడ్డాయి. బెడదూరు గ్రామ కైఫియత్తులో లింగబలిజలు గ్రామం కట్టించినందువల్ల ఆ ఊరికి బెడదూరు అనే నామం ఏర్పడినట్లు ఉంది. జంబులమడుగు కైఫియత్తులో

మడుగులో జంబు అనే చెట్లు ఉండటం వలన అక్కడ ఏర్పడిన గ్రామానికి జంబులమడుగు అనే పేరు వచ్చినట్లు వివరించారు(ii-150).

జువ్వి చెట్లు ఎక్కువగా ఉండడంవలన ఒక గ్రామానికి జువ్వలపల్లె అనే పేరు ఏర్పడింది. బుక్కయ అనే గొల్లవాడు కట్టించిన పల్లె బుక్కయపల్లె . చెన్నూరు కైఫియత్తులో బ్రాహ్మణులకు వృత్తులు ఏర్పాటు చేసి దేవాలయం పక్కన ఒక అగ్రహారం నిర్మించి ఆ అగ్రహారానికి దేవర కడపగా పేరు పెట్టినట్లు వివరించిఉంది.(iii-7)

కడప శహరు కైఫియత్తులో గ్రామం ఏర్పాటుచేసి గ్రామం చుట్టూ అష్ట దిగ్బంధనం చేయడం కూడా కైఫియత్తులలో కనిపిస్తుంది. "గ్రామం చదరం యేర్పరిచి లో ఉన్న గ్రామానకు ప్రాగ్భాగమందు వినాయకుడు, బసవన్న అజ్ఞేయ మందు గంగాదేవి దక్షణం జోగుల పల్లె యల్లంమ నైరుతి చెన్నకేశవస్వామి, వరుణదిక్కు బ్రంహ్మేశ్వరుడు వాయువ్యమందు మావిల నల్లంమ్మ కుబేర గిక్కున మల్లఖార్జున స్వామి,యీశాన్యమున జాంబవంతుడు"(iv-34) అనే విధంగా అష్టదిక్కులకు విగ్రహాలు ఉంచినట్లయితే గ్రామం రక్షంచబడుతుందని నమ్మేవారు. ఈ లక్షణం ఇప్పటి గ్రామాలలోకూడా కనిపిస్తుంది

పొన్నంపల్లె కైఫియత్తులో పొన్నమ్మ అనే గొల్ల మహిళ గ్రామం కట్టించినందు వల్ల ఆ గ్రామానికి పొన్నంపల్లెగా వ్యవహరించారు. ఈ కైఫియత్తులోనే గంగడు నారాయణుడు అనే ఇద్దరు వ్యక్తులు గ్రామం నిర్మించి ఆ గ్రామానికి గంగుల నారాయణపల్లెగా పేరు పెట్టినట్లు పేర్కొన్నారు. ఇదేవిధంగా ధొడియం, మలమీద కంబాలదిన్నె, రంగనాయకులకోన, గొల్లపల్లె, పెదకామెర్ల, చినకామెర్ల మొదలైన కైఫియత్తులలో గ్రామనామం ఏర్పడడానికి గల కారణాలు వివరించారు.(v-57,93,163)

నాగవరం కైఫియత్తులో నాగేశ్వరుడు అనే శివలింగాన్ని ప్రతిష్ఠచేయడం వలన ఆ గ్రామానికి ఆ పేరు వచ్చినట్లు పేర్కొన్నారు. పోలె గ్రామం కైఫియత్తు లో గ్రామ నిర్మాణ హేతువులతో పాటుగా కమ్మపల్లె, కఠారివారి పల్లె, బలిజపల్లె, అప్పయరాజుపేట మొదలైన గ్రామాలు ఏర్పడడానికి గల హేతువులు ఉన్నాయి. రెడ్లు గ్రామం కట్టించగా దానిని రెడ్డిపల్లె

అని గౌబ్బూరి రాజులు కట్టిన గ్రామానికి గౌబ్బూరివారి పల్లె అని ఏర్పడినట్లు పేర్కోన్నారు. (vi-132)

**ఆలయ నిర్మాణం:**

ఒక కాలం నాటి చారిత్రక, రాజకీయ, సామాజిక గుర్తులను తెలియజేసేవి ఆలయాలు. ప్రతి కైఫియత్తులోనూ గ్రామనిర్మాణానికి హేతువు ఉన్నట్లే ఆలయ నిర్మాణానికి హేతువు చెప్పబడింది. రాజులు సామంతులు, కరణాలు, సామాన్య ప్రజలు వారి వారి శక్తి మేరకు ఆలయాలు కట్టించారు.రాజులు నిర్మించిన దేవాలయాల పోషణకి ఒక బ్రాహ్మణుని ఏర్పాటు చేసి వారికి వృత్తులను నిర్ణయించేవారు. ఆలయ నిర్వహణకి కొంత భూమిని నిర్ణయించి ఆ భూమి ద్వారా వచ్చే డబ్బు తో దేవునికి పూజలు నిర్వహించేవారు. ఉదాహరణకికోడూరు కైఫియత్తులో రాజుకి కలలో దేవుడు కనిపించి శివలింగం ప్రతిష్ఠ చేసి దేవాలయం నిర్మించమని చెప్పాడు. ఆవిధంగానే రాజు కొన్ని దేవాలయాలు నిర్మించినట్లు ఈ కైఫియత్తులో పేర్కొనబడింది. ప్రతాపరుద్రుడు ఓరుగల్లుని రాజ్యంగా చేసుకొని మైలేశ్వరాలయం నిర్మించి అభివృద్ధి చేసినట్లు మైలపల్లె కైఫియత్తులో ఉంది. ఇదేవిధంగా అల్లిదొన, కొప్పోలు, సంబటూరు లాంటి కైఫియత్తులలో దేవాలయ నిర్మాణాల గురించి చెప్పబడింది . దేవాలయాలు నిర్మించి వాటి నిర్వహణకు గ్రామంలో ఒక బ్రాహ్మనుణుని ఏర్పాటుచేయటం అన్ని కైఫియత్తులలో కనిపిస్తుంది. దేవాలయాల నిర్మాణంలో శైవ దేవాలయాల నిర్మాణం కైఫియత్తులలో ఎక్కువగా కనిపిస్తుంది(i-1-2).“కలియుగాది యందు జనమేజయ మహారాజు లోగడ సర్పయుగా చేశినందున-తద్దోష పరిహార్ధమై మహాస్థళములు సేవించుకుంటూ అచ్చటచ్చట శిలాలయములు – విష్ణు ఆలయములు ప్రతిష్ఠలు చేయించుకుంటూ యీ ప్రాంత్యమందు విజయం చేశి పినాకిని మహానదికి వుత్తరం రెండ్డు పరుగులదూరము యోగ్యమైన జాగా వుండగా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం కట్టించారు” (2007:164)

జంబులమడుగు కైఫియత్తులో ప్రౌఢదేవరాయలు కుమారుడు విజయదేవరాయలు భార్య పేరు మీద శ్రీవిష్ణు దేవాలయం కట్టించి ఆ దేవాలయ నిర్వహణకు 12 కుటుంబాల బ్రాహ్మణులను నియమించడం వారికి అగ్రహారం కట్టించి వారికి 12 రకాల వృత్తుల వారిని ఏర్పాటుచేయటం ఉంది. బెడదూరు, యనమలచింతల, గండ్లూరు, తొర్రవేముల కంన్నెలూరు మొదలైన కైఫియత్తులలో దేవాలయ నిర్మాణాల గురించి ఉంది. మురుపంది కైఫియత్తులో వెంకటేశ్వరస్వామి దేవాలయం, చెన్నకేశ్వరస్వామి దేవాలయాలునిర్మించికొంతభూమి మాన్యంగా ఇచ్చినట్లు ఉంది.(ii-34)
మంగపేట వెంకట్రాజాపురం కైఫియత్తులో నల్లసిద్దదేవమహారాజు పేనుబాల గ్రామంలో చెన్నకేశవస్వామి దేవాలయం నిర్మించి ఆ దేవాలయ పోషణకు 300 కుంటల భూమి ఇచ్చినట్లు పేర్కొన్నారు.(vi-201) మొహనాచల గ్రామ ప్రజలు వారి కోరికలు తీరినట్లయితే భైరవుడికి పెద్ద దేవాలయం కట్టిస్తామని మొక్కుకోడంతో వారి కోరికలు తీరి భైరవుడికి పెద్ద దేవాలయం కట్టించారు. (vii-7)

**చెరువులు, బావులు, కాలువలు, కుంటల నిర్మాణం:**

కైఫియత్తుల్లో కనిపించే మరో అంశం చెరువులు, బావులు, కాలువలు, కుంటల నిర్మాణం. ఆ కాలంలో చెరువులు కట్టించడం, బావులు తవ్వించడం వంటివి చేయడం పుణ్యకార్యంగా భావించేవారు. చెరువులు కట్టడంలో ఏదైనా కీడు జరిగితే కన్న కూతుర్లనే బలి ఇచ్చిన సందర్భాలు కనిపిస్తున్నాయి. రాజులు, బ్రాహ్మణులు, కరణాలు, వృత్తుల వాళ్లు, స్త్రీలు అన్న భేదం లేకుండా చెరువులు కట్టించడం, బావులు తవ్వించి బావి చుట్టూ రాతి కట్టడం కట్టించడం , పశువులకు కుంటలు తవ్వించడం వంటివి విరివిగా కనిపిస్తున్నాయి. ఆయా ప్రాంతాలలో కనిపించే నదులు, వాటికి అనుసంధానంగా తవ్వించిన చెరువులు, కాలువల ప్రస్తావన ఉంది. అవి ఆనాటి భౌగోళిక స్వరూపాన్ని తెలియజేస్తాయి.

చెరువుల నిర్మాణం మంచి నీళ్ళ బావుల నిర్మాణం వంటివి ఉన్నాయి. ఏ నదులు ఏ ప్రాంతాలలో ప్రవహించేవి అక్కడ ఏ గ్రామాలు ఉండేవి అక్కడున్న ప్రజలు వాటిని

ఏవిధంగా ఉపయోగించుకుంటున్నారు, ప్రజల జీవన విధానంలో వాటి ప్రభావం ఏవిధంగా ఉంది అనే విషయాలు శాసనాల వల్ల తెలుస్తున్నాయి. బెడదూరు గ్రామ నేపథ్యాన్ని తెలిపే కైఫియత్తులో ఆ గ్రామ సమీపాన ప్రవహించే నది ప్రస్తావన కనిపిస్తుంది. ఉదాహరణకి "ఈ గ్రామ నైరుతి చిత్రావతి నదిలో తలిపెర చిక్కహుడయలనాడు కాలవ తవ్వించెను యిందుకు చినకాలువ అని నామము యిందుకు పశ్చమం తలిపెర నదిలోనె యీ చిక్కహుడయలె తవ్వించిన పెదకాలువ ౧ అంత్తు కాలువలు రెండు యీ కాలువలవల్ల వర్రిరాగి ఆకుతోట అవుతున్నది"(ii:229).

కొప్పోలు కైఫియత్తులో కాపు అయిన పాపిరెడ్డి కాలువ తవ్వించినట్లు, కంసాలి వాళ్ళు ఊరబావి తవ్వించినట్లు, బ్రాహ్మణులు బావి తవ్వించినట్లు ఉంది. రాజులు చెరువులు, కాలువలు తవ్వించినట్లు, బ్రాహ్మణులు బావులు తవ్వించినట్లు సంబటూరు, అల్లిదొన, వెల్లాల, దొమ్మర నంద్యాల, కైఫియత్తుల ద్వారా తెలుస్తుంది.బెడదూరు గ్రామ కైఫియత్తులో ఆ గ్రామ సమీపాన ప్రవహించే చిత్రావతి నదికి అనుసంధానంగా చిక్కహుడయలనాడు పెదకాలువ, రెండు చిన్న కాలువలు తవ్వించినట్లు పేర్కోబడింది. జంబులమడుగు కైఫియత్తులో బుక్కరాయలు రెండు చెరువులు తవ్వించినట్లు ఉంది. అంతేకాకుండా తిరుమల దేవ మహారాయలు కన్నెలూరు గ్రామాన్ని పాలిస్తున్న కాలంలో రాజు ఉంచుకున్న భోగం స్త్రీ ఆ గ్రామానికి ఒక బావి తవ్వించి దాని చుట్టూ తంతి కట్టించడం ఉంది. వీటితో పాటు పాలూరిముడియం, దిగువ కలపటాల, మైలవరం, కల్లుట్ల మొదలైన కైఫియత్తులలో స్త్రీలు బావులు తవ్వించినట్లు పేర్కొనబడింది. అంతే కాకుండా వ్యవసాయానికి మంచి నీటికి ఆధారమైన చెరువుల నిర్మాణం అన్ని కైఫియత్తులలో ఉన్నాయి.

పట్టుపురావి కైఫియత్తులో గ్రామస్థులు చెరువులు కట్టించడం పేర్కొనబడింది. అదేవిధంగా లావనూరు, పెదపసుపుల కైఫియత్తులలో రెండు కొండల మధ్య ఒక కట్ట కట్టి వాటిని అనుసంధానంగా చెరువు తవ్వించటం ఉంది. స్త్రీలు , శూద్రులు కూడా చెరువులు తవ్వించడం ఉంది.చిట్టివేలి కైఫియత్తులో మట్ల యల్లమరాజు కుమారుడు అనంతరాజు

తండ్రి పేరుమీద చెరువులు నిర్మించినట్లు ఉంది. చిట్టివేలిని పాలించిన మట్లరాజుల కాలంలో కాపులు, గొల్లలు గ్రామాలు ఏర్పాటుచేసుకొని దానికి అనుకూలంగా చెరువులు తవ్వించుకునేవారని చెప్పారు. టిప్పు సుల్తాను కాలంలో జువ్వలపల్లెలో కొండ్రెడ్డి, బశిరెడ్డి అనే వారు కాలువలు, కుంటలు తవ్వించినట్లుఉంది.   నాగవరం కైఫియత్తులో గ్రామస్తులు ఆ గ్రామానికి ఆగ్నేయ భాగాన చెరువు నిర్మించుకున్నారు. తరువాత కాలంలో ఆ గ్రామాన్ని బ్రాహ్మణులకు అగ్రహారంగా ఇవ్వగా తర్వాతకాలంలో ఆ చెరువుకు బ్రాహ్మణచెరువు అని పిలిచేవారు. ఆ చెరువుకి ఒక తూము కట్టి దానికింద మాగాణి ఏర్పరిచి పంటలు పండించేవారు. కార్లకుంట కైఫియత్తులో తప్పెటవాండ్లు అనే కాపులు చెరువులు కాలువలు తవ్వించినట్లు పేర్కొన్నారు.ఎర్రగుంట్ల కైఫియత్తులో శ్రీకృష్ణదేవరాయల సంస్థానంలోని ఇద్దరు బోనగత్తె(వంటమనుషులు)లు కొంత డబ్బుతో పారిపోయి గ్రామాలలో చెరువులు, కుంటలు కట్టించినట్లు ఉంది. ఇవే కాకుండా విజయనగర రాజులకాలంలో కపిలేశ్వర స్వామికి, చెన్నకేశ్వర స్వామి విగ్రహాల అభిషేకం కోసం రెండు బావులు తవ్వించినట్లు ఉంది.

కురుగుంట పల్లె కైఫియత్తులో పాకనాటి కాపులు చెరువు, కుంట తవ్వించి వాటికి మజ్జిగ మర్రి అని పేరు పెట్టినట్లు ఉంది. చెన్నమ శెట్టి అనే కోమటి చెరువు కట్టించి ఆ చెరువు కింద మాగాణి ఏర్పాటు చేసినట్లు పేర్కోనబడింది. నందిమండలం సముతు వేంపల్లి కైఫియత్తులో కాలువలు తవ్వించిన హేతువు , చెరువులు కట్టించిన వివరాలు ఉన్నాయి. ఈ సంపుటంలో భోగం స్త్రీ కూడా చెరువు కట్టించినట్లు నల్ల చెరువు కైఫియత్తు ద్వారా తెలుస్తుంది.

**భౌగోళికాంశాలు:**

కైఫియత్తులో గ్రామనిర్మాణం జరిగిన తరువాత ఆ గ్రామానికి భౌగోళిక హద్దులు నిర్ణయించడం, పొలిమేరలు నిర్ణయించడం గ్రామానికి అష్టదిక్కులలో ఉన్న గ్రామాలు, కొండలు, నదులు, అడవులు, భూములు, కాలువలు మొదలైన భౌగోళిక సరిహద్దులు

నిర్ణయించడం ఉంది.గ్రామానికి హద్దు రాళ్లు నాటి వాటిని గ్రామ దేవతలుగా పూజించే లక్షణం కూడా కనిపిస్తుంది. ఈ కైఫియత్తుల్లో కనిపించే మరో అంశం ఆయా ప్రాంతాలలో కనిపించే నదులు, వాటినే అనుసంధానంగా తవ్వించిన కాలువల ప్రస్తావన, అని ఆనాటి భౌగోళిక స్వరూపాన్ని తెలియజేస్తాయి. ఏ నదులు ఏ ప్రాంతాలలో ప్రవహించేవి అక్కడ ఏ గ్రామాలు ఉండేవి అక్కడున్న ప్రజలు వాటిని ఏవిధంగా ఉపయోగించుకుంటున్నారు, ప్రజల జీవన విధానంలో వాటి ప్రభావం ఏవిధంగా ఉంది... ఇలా ఎన్నో విషయాలు ఆ నదుల వల్ల అక్కడి గ్రామాల్లో కనిపిస్తున్న శాసనాలవల్ల తెలుస్తాయని చెప్పడానికి కైఫియత్తులే ఆధారం.

రంగనాయకుల కోన కైఫియత్తులో ఆఊరిలో పొలయ్య అనే వ్యక్తి స్నానం చేసి తడి బట్టలు కట్టుకొని పూలమాల ధరించి పచ్చికుండలో పాలు నెత్తిన పెట్టుకొని రెండు మూడు గ్రామాల ప్రజలతో కలసి వెళ్లి పొలిమేర హద్దులు నిర్ణయించినట్లు పేర్కొనబడింది.

చిట్టివేలి కైఫియత్తులో తువ్వ, రేగడి, ముసబు, యెర్ర మొదలైన నేలలు ఉన్నట్లు నేల రకాలను బట్టి పంటలు వేయడం కనిపిస్తోంది. అంతేకాకుండా వేసే విత్తనాలనిబట్టి, పండె పంటను బట్టి భూమి కొలతలు ఉన్నాయి. ముంత, పుట్టి, తూము, కుంచము, వంటి కొలతలతోనే భూమిని కొలిచేవారు.

వేంపల్లె కైఫియత్తులో గ్రామ ఆయకట్టు గురించి వివరిస్తు ఎర్ర రాళ్లు ఉండటంవల్ల గ్రామ ఆయకట్టుగా ఎర్రకొండ అని, పొన్న చెట్లు ఉండటం వలన పొన్నమాని చెలిమె, నార చెట్లు ఉండటం వలన నారువ కొండ అని ఆయకట్టు గుర్తులు పేర్కోడం ఉంది. దీనితో పాటుగా అనిమెల గ్రామం నుంచి, అల్లిదొన కి ఎద్దుల బండి పోవడానికి ఉన్న దారి వివరాలు ఉన్నాయి. వేంపల్లె గ్రామం చుట్టూ విశేషమైన వృక్ష, జంతు, మృగ సంపద ఉన్నట్లు వివరించిఉంది

**పొలిమేర నిర్ణయం:**

తోళ్ళమడుగు కైఫియత్తులో గ్రామానికి పొలిమేర నిర్ణయించేటప్పుడు అష్టదిక్కులు వేసే రాళ్ళు వాటి పరిమాణం, ఎత్తు వివరాలు కూడా పేర్కొనబడి ఉంది. రెండు

గ్రామాలమధ్య పొలిమేర హద్దులు నిర్ణయించే వ్యక్తి నియమ నిష్టలతో , ఉండి పొలిమేర నిర్ణయిస్తారు ఇది వంశపారంపర్యంగా చేసేవారు ఈ పొలిమేర నిర్ణయంలో ఎవరికి అన్యాయంచేసినా, ఆ పొలిమేర నిర్ణయించిన వ్యక్తిని చంపేసేవారని , పొలిమేర నిర్ణయించే కుటుంబం ఆ గ్రామంలో లేకపోతే వారు ఏక్కడున్నారో తెలుసుకొని వాళ్లని తీసుకొనివచ్చి హద్దులు ఏర్పాటు చేసుకొనేవారని పేర్కోబడింది.

## 2.2.2.ఆర్థికాంశాలు:

తూనికలు, కొలతలు, అమ్మకాలు, కొనుగోళ్లు మొదలైన గ్రామీణ ఆర్థిక విధానాన్ని తెలిపే అనేక అంశాలు కైఫియత్తులలో కనిపిస్తున్నాయి.

శెట్టిగుంట కైఫియత్తులో వెంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన వారికి గొల్లలు నెయ్యి, పాలు, పెరుగు అమ్మడం ఉంది. కొంతమంది కోమట్లు చేరి దినుసులు అమ్మేవారని ఈ కైఫియత్తులో కనిపిస్తుంది.

కోటపాడు కైఫియత్తులో ఒక మాదిగవాడు ఒక జత చెప్పులు తయారు చేసుకొని కాశీ రామేశ్వర యాత్రకు వెళ్లే వారికి అమ్మి జీవనం గడిపే వారని ఈ కైఫియత్తులో ఉంది. దాసరి పల్లె కైఫియత్తులో దాసరి వాళ్లు చందనపు కట్టెలతో సోలలు, అద్దలు తయారుచేసి అమ్ముకొని జీవనం గడిపేవారు.ధర్మాపురం కైఫియత్తులో రాజులే గ్రామాలు నిర్మించి ప్రజల వ్యవసాయానికి కొంత భూమి నిర్ణయించడం చెరువులు తవ్వించి పంటలు ప్రోత్సహించడం వలన వచ్చే ఆదాయంలో కొంతభాగం రాజ్యాభివృద్ధికి ఇచ్చి రాజ్యానికి ఉపయోగించేవారని పేర్కొన్నారు.

కాదరాబాదు కైఫియత్తులో కూడా వర్తకులు, వక్కలు, మిరియాలు, తీసుకుని వచ్చి పొద్దుటూరు, కడప, నెల్లూరు, కాళహస్తి, బంగారుపేట, కంభం, ఇనుకొండ మొదలైన ఊర్లలో అమ్మేవారని పేర్కొన్నారు.

**గ్రామపరిపాలన:**

రాజులు, జమీందారులేకాకుండా స్త్రీలు కూడా గ్రామాలు నిర్మించి అగ్రహారాలు దానం చేయడం, ఆ అగ్రహారాలకు వృత్తులు ఏర్పాటు చేయడం ఉంది

కైఫియత్తులో గిరెమ్మ అనే స్త్రీ గిరిజమాంబపురం అగ్రాహారం నిర్మించి 62 వృత్తులు ఏర్పాటు చేసినట్లు ఉంది. ఈ సంపుటిలోనే తుమ్మకొండ వెంకట్రాజాపురం అగ్రహారం, బాలుకొండ అగ్రహారం, చెన్నరాయసముద్రం, మొదలైన కైఫియత్తులలో గ్రామపరిపాలనలో భాగంగా వృత్తులు ఏర్పాటు చేయడం కనిపిస్తుంది(vi-219).

**ఆయగాండ్లు ఏర్పాటు:**

గ్రామీన వయవస్థలో ఆయగాండ్ల విధానం మఖ్యమైందది. కొత్తగా ఒక గ్రామాన్ని నిర్మిస్తున్నప్పుడు ప్రభుత్వమే గ్రామానికి 12 మంది ఆయగాండ్లను నియమిస్తుంది చాళుక్యుల కాలం నుండి ఆయగాండ్లు ప్రభుత్వం నియమించటాన్ని గండికోటదుర్గం కైఫియత్తు లో పేర్కొన్నారు (iv-60).

ప్రతి గ్రామానికి గ్రామ సహాయకులు ఉండేవారు అని కైఫియత్తులలో పేర్కొనబడింది . వీరినే ఆయగాండ్లు అంటారు. ఒక గ్రామానికి 12 మంది ఉండేవారు. వారిలో కరణం, రెడ్డి, తలారి, చాకలి, మంగలి, కంచరి, కుమ్మరి, అగసాలి, కమ్మరి, నీరు కావలి, చర్మకారు మొదలైన ఆయగాండ్లతో గ్రామాన్ని ఏర్పాటు చేసే విధానం ఉంది. వెంకట్రాజాపల్లె కైఫియత్తులో మట్ల రాజులు బ్రాహ్మణులకు అగ్రహారం దానం చేసినట్లు ఇచ్చిన దానపత్రం కనిపించకపోవడంతో అది తెలుసుకున్న మట్ల రాజులు కొత్త దాన పత్రాలు కూడా ఇచ్చేవారని వివరించబడింది.

**కరణీకాలు ఏర్పాటు:**

కొత్తగా ఏర్పడిన గ్రామానికి కరణీకాలు , రెడ్డిరికాలు ఏర్పాటు చేయడం కరణాలుగా బ్రాహ్మణులను,.జువ్వలపల్లె కైఫియత్తులో నందవరీకులను గ్రామ కరణాలుగా ఏర్పాటు చేయడం కనిపిస్తుంది.

జంబుల మడుగు కైఫియత్తులో హరిహరదేవరాయలు కాలంలో చిక్క వడియాలు అనే సామంతరాజు బ్రాహ్మణులకు కరణీకాలు నిర్ణయించారు. కన్నెలూరు కైఫియత్తులో నందవరీకులకి, ఆరువేలవారికి చెరి సగభాగం కరణీకం చేసుకునేటట్లు నిర్ణయించడం పేర్కొనబడింది.

కరణీకాలు ఏర్పాటు చేయడం ప్రధానంగా అన్ని కైఫియత్తులలోనూ ఉంది. తిసులూరు, కొప్పోలు, వెల్లాల, సంబటూరు, సుంకేసుల మొదలైన కైఫియత్తులలో కరణీకాలు ఏర్పాటుచేసి వారికి వృత్తులను కూడా పేర్కొనడం కనిపిస్తుంది.

**రెడ్డిరికాలు ఏర్పాటు:**

రెడ్డిరికానికి , కమ్మ, కాపు, బలిజ, గొల్ల వారిని నియమించినట్టు కైఫియత్తులలో పేర్కోబడింది. రెడ్డితనాన్ని కల్యాణి చాళుక్యుల రాజ ప్రతినిధి అయిన కాకరాజు, చుండురి రామానాయుడు అనే వ్యక్తిని రెడ్డిగా నియమించినట్లు గండికోట కైఫియత్తు లో పేర్కోబడింది.

**యీనాములు/మాన్యాలు:**

రాజులు, జమీందార్లు గుడులకు, బ్రాహ్మణులకు, వివిధ వృత్తులవారికి యీనాములు, మాన్యాలు దానం చేసినట్లు కైఫియత్తులలో ఉందిఎటువంటి పన్ను కట్టకుండా అనుభవించే భూమిని మాన్యం అంటారు. ఒకతరం నుంచి మరొకతరానికి ఆస్తి మారినట్లు మాన్యాలను దానం చేసే వ్యక్తులు మారినట్లు తెలియజేసే విషయాలు కైఫియత్తుల్లో కనిపిస్తున్నాయి కైఫియత్తులలో మాన్యాలు కట్టడం అనేక రకాలుగా ఉండేది. కొంత భూమిని మొదట ఎటువంటి పన్ను లేకుండా సాగు చేయించడాన్ని సర్వమాన్యం అని, పల్లె కట్టినందుకు విధించే మాన్యాన్ని పల్లె కట్టు మాన్యం అని , వృత్తి వారినుండి వృత్తి మాన్యం అని అంటారు. చెరువులు, బావులు , కుంటలు కట్టించిన వారికి కూడా మాన్యాలు ఇవ్వడం కైఫియత్తులలో కనిపిస్తుంది. కైఫియత్తుల్లో ఇనామలు "యీశ్వరస్వామి

దేవాలయం కోటకు పశ్చిమపు తట్టు వుండె పూర్వం కట్టివున్న దేవస్తానం ౧కి ఆయనకు నడిచె యినాము చేను" గంగమ్మ దేవాలయంకి యీనాం చేదు, తుమెద" (2007:163) పేర్కోనబడింది

కొండ సుంకేసుల కైఫియత్తులో ఈశ్వరుని దేవాలయానికి, గంగమ్మ దేవాలయానికి కొంత భూమిని యీనాంగా ఇవ్వడం కనిపిస్తుంది. వృత్తులవారీగా కొంతభూమిని యీనాములుగా ఇవ్వడం కూడా ఉంది.

**దానాలు:**

రాజులు, జమీందారులు, ఉన్నతాధికారులు భూములు దానాలు చేయడం కైఫియత్తులలో కనిపిస్తున్న అంశం.

పుత్తనవారిపల్లె కైఫియత్తులో మట్లపెదవెంకట రామరాజు పుత్తినవారిపల్లెని బ్రాహ్మణులకు అగ్రహారంగా ఇచ్చినట్లు ఉంది . బావి తవ్వించి బ్రాహ్మణులకు 12 వృత్తులు ఏర్పాటుచేసి కొంత పన్ను రాజ్యానికి కట్టవలసిందిగా నిర్ణయించినట్లు కూడా ఉంది. తెళ్లూరు కైఫియత్తులో మురికినాటి పల్లె వారు, మల్లు సోమయాజులు వ్యక్తితో కలిసి ఒక అగ్రహారం దత్తత యిచ్చినట్లయితే ఆ గ్రామంలో రోజు అగ్నిహోత్రములు , అక్కడి ప్రజలకు విద్య నేర్పు తాము అని చెప్పడంతో రాయలవారు గ్రామం దానం చేయడం పేర్కోనబడింది.

ఇంకొక సందర్భంలో కొంతమంది బ్రాహ్మణు కలిసి మాకు అరణ్య ప్రదేశం ఇవ్వండి మేము గ్రామం ఏర్పాటు చేసుకుంటాం అనడంతో వారికి కొంత అరణ్య ప్రదేశం ఇచ్చి గ్రామం ఏర్పడిన తరువాత ఆ గ్రామానికి దానపత్రం ఇచ్చినట్లు ఉంది.

ధర్మపురం కైఫియత్తులో రాజులు గ్రామం కట్టించి దానం చేశినట్లు ఉంది. ఆ గ్రామం ద్వారా వచ్చిన ఆదాయం వారి వంశపారంపర్యంగా అనుభవించే విధంగా భూమి దానం చేయడం ఉంది.

**పన్నులు:**

గ్రామ పరిపాలనలో ప్రజలనుండి పన్నులు కట్టించుకోడం ఉంది. ప్రజలు పన్నులు కట్టకపోతే శిక్షలు కఠినంగా ఉండేవి. రాజులు దానం చేసిన అగ్రహారాలకి మాత్రమే పన్ను మినహాయింపు ఉండేది. వృత్తిపన్ను, దొమ్మరి పన్ను, మంగలి పన్నులతోపాటుగా పెళ్లి వంటి శుభకార్యాలకి కూడా పన్నులు కట్టేవారని కైఫియత్తులలో చెప్పబడింది. పుట్టపురావి కైఫియత్తులో వరుసగా రెండు సంవత్సరాలు వర్షాలు లేక కరువు రావడంతో పన్నుల భయంతో గ్రామాలు విడిచి ఇతర గ్రామాలకి వలసలు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి(2007:3).వివిధ వృత్తులవారినుండి పన్నులు కట్టించుకోవడం పొన్నంపల్లె, కైఫియత్తులలో కనిపిస్తుంది. దొమ్మరిపన్ను, చాకలి పన్ను,చౌటుపన్ను, మంగలిపన్ను లు కట్టెవారని కైఫియత్తులలో ఉంది.

**శిక్షలు :**

ఆ కాలంలో నేరాలు చేసిన వారికి శిక్షలుకూడా ఎక్కువగానే విధించేవారు.పాలూరి ముడియం కైఫియత్తులో అప్పన్న అనే రైతు పాయకారి చేయకపోవడంతో జంబులదిన్నె గ్రామంలో చెట్టుకు వేలాడదీసి దేహశుద్ధి చేసి యాభై వరహాలు పరిహారం కట్టించినట్లు ఉంది.ఆ కాలంలో నేరాలు చేసిన వారికి శిక్షలుకూడా ఎక్కువగానే విధించేవారు

పాలూరి ముడియం కైఫియత్తులో అప్పన్న అనే రైతు పాయకారి చేయకపోవడంతో జంబులదిన్నె గ్రామంలో చెట్టుకు వేలాడదీసి దేహశుద్ధి చేసి యాభై వరహాలు పరిహారం కట్టించినట్లు ఉంది.

## 2.2.3. సామాజికాంశాలు:

**వృత్తులు:**

రాజులు, జమీందారులు నిర్మించిన గ్రామాలలో కొన్నింటిని అగ్రహారాలు గా ఇవ్వడంతో పాటుగా వృత్తులు ఏర్పాటు చేయడం ప్రధానంగా కనిపిస్తుంది. కులాల

ఆధారంగా వృత్తులను నిర్ణయించడం కైఫియత్తులలో విరివిగా పేర్కోనబడింది. కంన్నెలూరు గ్రామం వృత్తాంతాన్ని తెలిపే కైఫియత్తులో వృత్తుల ప్రస్తావన కనిపిస్తోంది. "పూర్వం దానపత్రం ప్రకారం రుజువు ఆ దిన దత్తమైన వృత్తులు దేవుణికి – యజమానవృత్తి– ఘడియారం పెదవెలకంభట్లు ఆ పెదవెంకటి కుమారుడు పాపాభట్ల – విశ్వపతి వృత్తి – పుంచాగిరిభట్లు తడకంపల్లె వెంకటభట్లు – శ్రీ వైష్ణవుల వృత్తులు – నివృత్తి పైరుభట్లు (2006:185)"కన్నెలూరు గ్రామ వృత్తాంతాన్ని తెలిసి కైఫియత్తులో దేవుని యజమాని వృత్తి–ఘడియారం పెదవెంకంభట్లుకి, శ్రీవైష్ణవులకు వృత్తులు పేర్కొన్నారు. కాదారాబాదు కైఫియత్తులో నేత వృత్తివారు , రుమాల్లు మొదలైనవి నేసే వాళ్ళని పేర్కొన్నారు. అల్లిదొన గ్రామ కైఫియత్తులో నేతవృత్తి అక్కడ నేసే వస్త్రాలు వివరించబడి ఉంది.

జాంంద్రవారు నేసే వస్త్రాల వివరాలు యెంపెరాల కైఫియత్తులో పేర్కొన్నారు. తెల్లబట్టలు, పాగాలు, పోరువలు, రుమాలులు, పచ్చడం రేకులు, చీరలు, చంద్రకళా చీరలు, నక్షత్ర భూషణం మొదలైన నేతబట్టలు పేర్కొన్నారు.

నేతవృత్తిలో భేదం లేకుండా అందరు నేత నేసేవారని కైఫియత్తులలో వివరించారు. పెద పసుపుల, చిన పసుపుల, ఉలవపల్లె, కొత్తపల్లె గ్రామాలలోని తాగటివాండ్లు, మోమినువాండ్లు, సాలెవాండ్లు, మంగలివాండ్లు, మాలవాండ్లు వృత్తి భేదం లేకుండా తొగరు పేటులు, రుమాలులు, ముతక కోకలు, ధోవతులు, అంగ వస్త్రాలు మొదలైనవి నేత నేసేవారు.

తుమ్మకొండ వెంకట్రాజాపురం గ్రామ కైఫియత్తులో బ్రాహ్మణులకి 14 వృత్తులు నిర్ణయించడం ఉంది. పొన్నంపల్లె కైఫియత్తులో గొల్లలు తలారితనం వల్ల, కాపులు రెడ్డిరకం చేసేవారని పేర్కొన్నారు. ఇవే కాకుండా ధర్మాపురం కైఫియత్తులో వృత్తులవారీగా మాన్యాలు ఏర్పాటు చేయడం కూడా పేర్కొన్నారు.

ధోడియం కైఫియత్తులో కాపులు, మాలలు, మహ్మదీయులు నేత నేసేవారు.

కొట్టాలపల్లె జంబులమడుగు, కాదరాబాదు, మొరగుడి, ఘండికోట, వ్యాపరాల కైఫియత్తులలో నేత నేసేవారు వెల్ల జీనుస్సు, తొరగఅంచు, రూమాళ్లు, దుప్పట్లు, వర్కు పేటంచు దోవతులు,చీరలను నేసేవారని పేర్కోన్నారు.

కైఫియత్తులలోని వృత్తుల వివరాలు ఆ కాలంనాటి జీవన విధానాన్ని తెలుపుతాయి. అల్లదోన గ్రామ కైఫియత్తులో నేత వృత్తి అక్కడ నేసే వస్త్రాల వివరాలు కనిపిస్తున్నాయి.

"యీ గ్రామంలో నెశి వస్తాలు రూపాయలు

3 దొావతులు ౨మొరలు

౨ శల్లాలు దుపట్లు ౧ రూపాయ మొదలు

౩ పాగాలు ౨ రూపాయి మొదలు

౧॥0 తెల్లచీల్లు౼ తొారంచిన శూద్రులు కట్టేవి." (2007:251)

వృత్తులను బట్టి వేషధారణ ఉన్నట్లు ప్రత్యేకంగా శూద్రులకి ప్రత్యేక వస్త్రాలు ఉన్నట్లు ఈ కైఫియత్తు ద్వారా తెలుస్తుంది.

## వ్యవసాయం

వ్యవసాయం ముఖ్య వృత్తిగా కైఫియత్తులలో పేర్కోన్నారు . గోల్లవుప్పలపాడు కైఫియత్తులో విజయనగరాజులు వ్యవసాయాన్ని గోవుతో సమానంగా ఆధరించారు. దువ్వూరు కాఫియత్తులో కళ్యాణీ చాళుక్య రాజు మొదటి సేమేశ్వరుడు ఏడు సంవత్సరాలపాటు పన్నులు లేకుండా వ్యవసాయ భూములు కౌలుకు ఇచ్చినట్లు పేర్కోన్నారు. రాజులు వ్యవసాయాభివృద్ది కి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. నెలందలూరు కైఫియత్తులో వ్యవసాయం కోసం అనేక బావులు కవ్వించినట్లు ఉంది.

జంబులమడుగు గ్రామంలో బుక్కరాయలు రెండు చెరువులు తవ్వించడం వలన సాగు భూమి ఏక్కువ అయినట్లు వివరించారు. శిరివొళ్ల గ్రామంలో నాగలమ్మ చెరువు నిర్మించి దానికింద కొంత మాగాణి ఏర్పాటు చేసి చెరుకు తోటలు, ఆకుతోటలు, ఫల వృక్షాలు,కూరగాయలు పండించే వారని పేర్కోన్నారు.

ఉదాహరణకి " అల్లిదొన గ్రామాన్కు మాలుస్వామి వారు మల్లుభట్ల గారు అగ్రహారం చెశి యిచ్చిన గ్రామం కోశ ధర్మశాసనమైన దానపత్ర ప్రకారం ౬ం వృత్తులకి ధాతు సంవత్సరాన క్రయాల్కు మహాజనాలు వ్రాయించ్చి యిచ్చిన కవిలె ప్రకారం క్రయదానాలు అయిపోంగా నిలిచిన వృత్తుల వార్కి ప్యార వివరం తాళ్లపాక వార్కి వృత్తులు దానక్రయా భాగ్యాల నగను వృత్తులు ౨౪ సొంతం చిట్యాల వార్కి దాన క్రయాల వల్లను మూలస్వామి వల్లను అయ్ని వృత్తుల వివరం మూలస్వామి వల్లను ప్రతిగ్రహమైన వృత్తి ౧ కైపవారి నుంచి వృత్తి ||= పెనుగొండ దుగ్గన సోమయాజుల వల్లను వృత్తి ౧ వుభయం చిట్యాల నరహరిభట్లకు వృత్తులు ౬||= సొంతం యింజెట వార్కి మూలస్వామి వల్ల వృత్తి ౧ అంతు ౫||— వృత్తిన్ని (96) యింజేటి వార్కి సొంతం కైపతిరుమల భట్ల వార్కి వృత్తులు ౨ర — చపల్లి భైరవ భట్లకు వృత్తులు ౨ కాలువరంగం భట్లకు వృత్తి ౧ పెనుగొండ దుగ్గన సోమయాజుల్కు వృత్తి ౧ వెదాంత కృష్ణం భట్లకు వృత్తి ౧ గిరినాధుని మల్లయకు వృత్తి ర= రామెశ్వరభట్లు యగ్నెశ్వరభట్ల గార్కి వృత్తి ౧ సుగూరి చుడామణి భట్లుకు శాలవురంగం భట్ల వల్లను ప్రతిగ్రహమైన వృత్తి ౧ కుప్పాభట్ల అవుబళ సోమయాజులకు ప్రతి గ్రహ లబ్ధమైన వృత్తి ౫ గోపరాజు బసవయ్య గార్కి వృత్తులు ౨ యంమనారు లింగన సోమయాజుల వల్ల వట్టిపల్లె వెంకటాద్రిభట్లు ప్రతి గ్రహమైన వృత్తులు ౩ హెగ్గడి దెవుని కామర్సుకు వృత్తులు ౨ సుద్దివార్కి వృత్తి ౧ అల్లిదొనకు జాతికట్టు ఆయగాండ్ల వివరం వచనస్థమైన లక్షణం|| పురోహితో లెఖకశ్చదె వలద్వయ మెవచ| అయఃక్కారొ చక్షురీచరజక స్థథా| పాదజః పదవిగ్నెయం అంతిజాతి సమద్వయం| ఎతె ద్వాదశశ్శీమస్థాః పరస్పర నిరోపకాః || పురోహితః పురోహితుడు లెఖకః లెఖ వ్రాశెవాడు కరణమనుట| దేవల్కు ద్వయం నంబ్బి తంమళవాండ్లు అయఃకారకః కంమరవాడు వద™కి వడ్లవాడు (97) క్షురీ మంగలవాడు రజకః చాకలివాడు పాదజః పొలిమెరకాపు అయ్ని రెడ్డి పేరు పదవిఘ్నేయం తలారివాడు బోయలు మతరాజు వాడు అంతి జాతి ద్వయం యెట్టివాడు

దోపావాడు ఎతె వీడ్లు ద్వాదశ శీమస్థాః పంనిద్దరు ఆయగాడ్ల పెరు వీరి ప్యార వివరం ..."( i-52)అని పేర్కోబడింది.

**హత్యలు:**

కైఫియత్తుల్లో ప్రతీకార హత్యల ప్రస్తావన కనిపిస్తోంది. "గోపాల రాయుణ్ని చంపమని మట్లరాజు యేగె చలన్నప్ప అనే వాణ్ని పంపించగా వాడు వచ్చి గోపాల రాయుడు దండ్డాల తిమ్మయపల్లె అనే పల్లెలో వుండగా అతణ్ని పొడవపోతే పారిపోయి చెన్నకేశ్వరుని దేవాలయంలో దాగి వుండగానూ పొడవవచ్చిన వాడు పది మందిని కూర్చుకొని వచ్చినాడు గనుకను దేవాలయం చుట్టుకొని గోపాల రాయుణ్ని పట్టుకుని లింగాలకోట కోటదిబ్బల మీదను జంమ్మిమాను వద్దకి తీసుకొని పోయి తలకోశి వృషణములు కోశి మొదట్లో వుంచి పోయినాడు" (2007:13).అని పేర్కోబడింది

పొన్నంపల్లె కైఫియత్తులో రెడ్డిరికం చేసే మల్లారెడ్డికి తలారితనం చేసే గొల్లవాడికి మధ్య భూవివాదం రావడంతో తలారితనం చేసే గొల్లవాడు మంచితనంతోనే మల్లారెడ్డి ఇంటికి వెళ్ళి కత్తితో పొడిచి చంపినట్లు ఉంది.

"బుద్దారెడ్డి వెనుక చిక్కిను కరణం సంజీవరాజున్ను కూడా పోతూ వున్న గ్రామ బంట్రోతు అయిదుగాడు అనే వాడున్ను వంకలోకి పోయిన తరువాత వంకలో మాగనాం కాచివున్న బొర్రారెడ్డింన్ని గ్రామ బంట్రోతున్ను యిద్దరు మెకస్తులయి సంజీరాజును పట్టుకుని దిగాకి పడదీశి బలాత్కారముగా గెుంతుపిశికి చంప్పి ఆ సామిప్యములొా చెప్ప వర్ర వండగా వర్రె బయలుచేశి అడుగున గుంత తీశి బూడిసి పెట్టి యప్పటివలె వర్రె పెట్టిరి" (2006:50). అని పేర్కోబడింది .

మల్లే కొండ అనే పర్వతము యందు అరణ్య ప్రదేశమున బోయలు అనే కిరాతకులు చేరివుంది మాగడస్తులైన వారిని అడ్డం తగిలి దోచుకొని తింటూ వుండిరి. సామదేవర రాజు ఆ పర్వతము పైన కోట కట్టించి వున్న తరువాతనూ కిరాతకులైన దొంగలకు ఆ సామిప్యము నందు యిక్కడా యిరవు చిక్కక పోయిందున బోయలు తాలూకు చెన్నప్పనాయుడు అనే

వాండు ద్రోహము తలచి ఆ రాజును చంపవలెనని యాభై మందిని కూర్చుకోని" (2006:172) అని పేర్కోబడింది.

**దారి దోపిడులు:**

కొన్ని కైఫియత్తులలో ఆకాలంనాటి దారిదోపిడులు , హత్యలు జరిగిన విధానం ఉంది. శెట్టిగుంట కైఫియత్తులో ముతరాజులు, యానాదులు కలిసి దారిదోపిడులు చేస్తూ ఉండేవారని అడ్డు తగిలిన వారిని చంపేవారని పేర్కొనబడింది. అలాగే సంబటూరు, వెల్లాల, దొమ్మర నంద్యాల లాంటి కైఫియత్తులలో దొంగతనాలు, హత్యలు, దారి దోపిడులు జరిగినట్లు వివరించబడి ఉంది.పాలూరిముడియం వగైరా గ్రామాల వృత్తాంతంలో కరణం సంజీవరాజుల్ని నమ్మపలికి గొంతుపిచికి చంపినట్లు పేర్కొనబడింది.పాయకట్టు కైఫియత్తులో బోయలు మార్గమధ్యంలో కాపుకాసి దారిన వెళ్ళేవాళ్ళని దోచుకోడం ఉంది.

అనిమెల సమతు వేంపల్లె కైఫియత్తు లో కరువు వచ్చి ప్రజలు వలసలు వెల్లడం వలన ఆ గ్రామాన్ని పాలించిన గంగరాజు ఆ గ్రామంలోని సంగ మేశ్వర దేవాలయం లోని సువర్ణ నాగాభరణం, మకరతోరణం మొదలైన విలువైన ఆభరణాలు దోచుకోడం పేర్కోబడింది. మల్లెల కైఫియత్తులో మాదిగవారు పల్లె కట్టుకొని ప్రజలను దోచుకోడం తోపాటుగా మేతకి వచ్చే ఆవులను అపహరించుకొని తినేవారు అని పేర్కోబడింది. తొండూరు కైఫియత్తులో పేద పోతు వాండ్లు అనే పట్రు గొల్లలు ఎరుమల, భానుకోట మొదలైన ప్రాంతాలలోని ప్రజలను ముఖ్యంగా బ్రాంహ్మణుల వస్త్రాలు, ఆహారపు పాత్రలు దోచుకోవడంతో బ్రాంహ్మణుల ఆ గ్రామం విడిచి వెళ్లినట్లు పేర్కోన్నారు. పాళెగాళ్లు దేశంమీద దండెత్తి ఊరులు దోచుకోవడం కూడా కైఫియత్తులలో వివరించారు.

పెరయవరం కైఫియత్తులో బొయలు దారిదోపిడి చేసేవారని పేర్కొనబడింది. వాబనపల్లె కైఫియత్తులో మన్నేటి తిమ్మినాయుడు అనే ముతరాచవాడు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు దోచుకోవడం వలన అక్కడి గ్రామస్తులు వలసలు వెళ్లారని

పేర్కొనబడింది.కంబాలదిన్నె కైఫియత్తులో హనుమద్గుండం సంస్థానీకుడైన వారిపురెడ్డి కృష్ణారెడ్డి సైన్యముతో వచ్చి కోటని మొత్తం దోచుకొని వెళ్లినట్లు ఉంది.

పాయకట్టు కైఫియత్తులో బోయలు అడవులలో నివశిస్తూ అటు పోయే ప్రజలను దోచుకొంటూ అనేక ఇబ్బందులు పెడుతున్నారన్న విషయం తెలుసుకున్న సోమదేవరాజు ఆ కిరాతకులను అడ్డుకొని ప్రజలను కాపాడుతాడు. బోయలు వారి దోపిడులకు అడ్డుతిరిగిన రాజును వందమంది అనుచరులతో వచ్చి రాజును చంపేసినట్లు కూడా పేర్కొనబడింది. వనిపెంట, దాసరిపల్లె కైఫియత్తులలో దారిదోపిడులు జరిగేవని వాటిని నివారించడం కోసం ఆవేరి గొల్లలని నియమించి వారికి జీత భత్యాలు సమకూర్చి ప్రజలను దారిదోపిడులనుండి రక్షించడానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

జువ్వలపల్లి కైఫియత్తులో రామప్ప నాయని తట్టు నుంచి మాజోర్ల పాపన్న నాలుగువేల సైన్యంతో దండెత్తి పాయకట్టు గ్రామాన్ని దోచుకొని పశువుల మందలతో సహా కొల్లగొట్టుకు పోతాడు. అది తెలుసుకున్న యియాంబేగు తన సైన్యంతో వెళ్లి యాభై గుర్రాలు నూటయాభై మందితో యుద్ధం చేసి పాపన్నను ఓడించలేక పోవడం పేర్కోబడింది(iv-26). "బుద్దారెడ్డి వెనుక చిక్కను కరణం సంజీవరాజున్ను కూడా పోతూ వున్న గ్రామ బంట్రోతు అయిదుగాడు అనే వాడున్ను వంకలోకి పోయిన తరువాత వంకలో మాగనాం కాచివున్న బొర్రారెడ్డింన్ని గ్రామ బంట్రోతున్ను యిద్దరు మెకస్తులయి సంజీరాజును పట్టుకుని దిగాకి పడదీశి బలాత్కారముగా గెుంతుపిశికి చంప్పి ఆ సామిప్యములో చెప్ప వ్ర వండగా వ్రె బయలుచేశి అడుగున గుంత తీశి బూడిసి పెట్టి యప్పటివలె వ్రె పెట్టిరి" (2006:50).

**కక్షలు:**

కక్షలు , పగలతో మనుషులు ఒకర్ని ఒకరు చంపుకున్నట్లు కైఫియత్తులలో ఉంది. యెంపెరాల కైఫియత్తులో ప్రతీకార హత్యలు జరిగినట్లు పేర్కొన్నారు. మట్లరాజులు మోసంచేసిన గోపాలరాయుడిని చంపమని కొంతమందితో పంపగా చెన్నకేశ్వరస్వామి

దేవాలయంలో దాగివున్న గొపాలరాయుడ్ని లింగాలకోట దిబ్బకి తీసుకుని వెళ్లి జమ్మిమాను దగ్గర తీసుకొచ్చి, తల, వృషణములు కోసి జమ్మిమాను మొదలులో పెట్టినట్లు పేర్కొన్నారు.

**పంటలు, వృక్షాలు, జంతువులు, పక్షులు:**

ఆయా గ్రామాలలో పండే పంటల వివరాలు తెలియజేయడం వలన అప్పటి ఆహారపు అలవాట్లు తెలుస్తున్నాయి. తోటజొన్న, ఎర్రజొన్న, పచ్చ జొన్న, శెనగలు, గోధుమలు, పెసలు, ఉద్దులు, రాగులు, కందులు, నూలు(నువ్వలు), సజ్జలు, ఆరెకలు పండుతున్నాయి. ఇవేకాకుండా జిలకర్ర, మెంతి, ధనియాలు, పసుపు, తెల్లగడ్డలు, ఎర్ర గడ్డలు, మిరప, పొగాకు మొదలైన పంటలు పండెవి.(అనుబంధం-1)

రావుల జువ్వలు, అత్తిచెట్లు, బీరలు, ఏపెచెట్లు, చందనము చెట్లు, తాండ్రచెట్లు, ఉసిరి చెట్లు, కాకర చెట్లు,గుగ్గిలపు చెట్లు, తడచెట్లు వంటి వృక్షసంపద ఉన్నట్లు ఈ కైఫియత్తులద్వారా తెలుస్తుంది. (అనుబంధం-1)

కురుగుంటపల్లె కైఫియత్తులో చిరుతలు, అడవిపందులు, ఎద్దులు, బురడి జింక్కల, ఉడుములు, నక్కలు, తోడేళ్లు ఉండేవని తెలుస్తుంది.(అనుబంధం-1)

కురుగుంటపల్లె కైఫియత్తులో నెమళ్లు, పావురాళ్లు, కౌంజులు, డేగలు, ఆకు చిలుకలు, పూరెళ్లు, గెద్దలు, కాకులు, గుడ్లగూబలు, చీకురాయి పక్షులు ఉండేవి (అనుబంధం-1).

## 2.2.4. సాంస్కృతిక అంశాలు:

**మత మార్పిడి:**

కైఫియత్తుల్లో మతమార్పిడి విధానం గురించి ప్రస్తావించారు. "చిన బుక్కయపల్లె అనే గ్రామస్తులు కంమవాడ్లు వుండి నవాబు హంముమియ్యా వారు దేశములో కొందరు బ్రాంహ్మలును కాంపులను వర్నముల్లో చెరిచి తురకలను చేస్తూ వచ్చినందున" (2006:177) కైఫియత్తులో మత మార్పిడుల ప్రస్తావన కనిపిస్తుంది. ఆ రోజుల్లో

కనిపిస్తున్న మతాలు శైవం ఎక్కువగా వ్యాప్తిలో ఉండేది. వైష్ణవం, జైనం, బౌద్ధ మతాలు వారి విశ్వాసాలు కైఫియత్తుల్లో కనిపిస్తున్నాయి. మహమ్మదీయ మత ఆచార విశ్వాసాలు, మత మార్పిడిల గురించి విపులంగా వివరించడం ఉంది. " చంన్నకేశవ శిద్ధేశ్వరుని దేవాలయములు విప్పించి తాను మశీదు కట్టించ వలెనని దేవాలయం రాళ్లు తీయించ్చి మశీదు కట్టడానికు ప్రారంభం చేశేను" (2007:233). అని పేర్కోబడింది.అనిమెల సమతు వేంపల్లె కైఫియత్తులో యాభై ఆరు దేశాల శెట్టి వాళ్లు వీరశైవం ఆచరిస్తు ఉండేవారని సంగమేశ్వరుణ్ణి పూజించినట్లు ఉంది.

పెదపసుపుల కైఫియత్తులో గోల్కొండ సేనాపతి మురహరిరావు అహోబిలం దేవాలయాన్ని దోచుకున్నట్లు పేర్కోన్నారు.ఒక మతం నుంచి మరో మతం లోకి మారిన విధానం మత సంబంధమైన ఆలయాలను ధ్వంసం చేసి మరో మత కట్టడాలు నిర్మించినట్లు గాను కైఫియత్తులలో ఉంది.

**వివాహ వ్యవస్థ:**

పెండ్లి జువ్వి కైఫియత్తులో కాపులు తరతరాలుగా ఒక జువ్విచెట్టు కింద వివాహం చేసుకునేవారని ఆ కారణంగా ఆ గ్రామానికి పెండ్లిజువ్వి అనే పేరు ఏర్పడినట్లు పేర్కొన్నారు(iii-8).

**సతీసహగమనం:**

భర్త యుద్ధంలో మరణిస్తే భార్యలు కూడా మరణించడం వంటి సతీసహగమనం వంటి మూఢనమ్మకాలు వనిపెంట గ్రామ కైఫియత్తులో కనిపిస్తుందిఅల్లిదొన కైఫియత్తులో దొంగలు వచ్చి ఇల్లు దోచుకొని వెళ్తున్నారని తెలుసుకున్న ఆరవేటి రాజులు వారితో యుద్ధం చేసి మరణిస్తారు.భర్తలు యుద్ధంలో మరణించడంతో భార్యలు భర్తలతోపాటు సహగమనం పొందటం ఉంది. కొప్పోలు కైఫియత్తులో కూడా భర్తలు మరణిస్తే భార్యలు కూడా సహగమనం చేయడం కనిపిస్తుంది.

వనిపెంట కైఫియత్తులో మట్లవారు మందితో కూడుకొని రాజుతో యుద్ధంచేసి మరణిస్తారు. అది తెలుసుకున్న వారి భార్యలు యుద్ధభూమికి వెళ్ళి వారి వారి భర్తల శవాలతో పాటు అగ్నిలో కాలిపోవడం లాంటి విశేషాంశాలు ఉన్నాయి. ( ii:122).

మల్లెకొండ కైఫియత్తులో దారిదోపిడి చేసే బోయలు సోమరాజు అనే రాజును చంపేస్తారు. రాజు మరణించాడన్న వార్త తెలుసుకున్న రాజు భార్యలు సహగనమనం కావడం కనిపిస్తుం ది.

**ఆచార వ్యవహారాలు**:

గ్రామానికి నామం నిర్ణయించడంలో భాగంగా ఆ గ్రామస్థులు అందరూ కలిసి ఒక ముహూర్తం నిర్ణయిస్తారు. ఆ సమయంలో అన్ని కులాలు పాల్గొనే ఆచారం ఉంది. దేవాలయ నిర్మాణం, పెళ్లి, మొదలైన కార్యక్రమాలకు ప్రారంభంలో ముహూర్తం నిర్ణయించడం వంటివి చేయడం కనిపిస్తున్నాయి. ఊరు లేదా పొలం పొలిమేరలు హద్దులు దగ్గర గొడవలు జరిగినపుడు ప్రమాణాలు చేయించడం వాటిని ఎక్కువగా నమ్మడం అనే ఆచారాలు కూడా కనిపిస్తున్నాయి.రెండు గ్రామాల మధ్య పొలిమేర తగాదాలు ఏర్పడినప్పుడు ఆ గ్రామాలవారు నియమ నిష్టలతో పొలిమేర నిర్ణయిస్తారు. పొలిమేర నిర్ణయంలో ఎటువంటి లోపం జరిగినా ఆ వ్యక్తి మరణిస్తాడు అనే నమ్మకం ఉండేది.కైఫియత్తుల్లో ఆనాటి ప్రజల నమ్మకాలు ఉన్నాయి.

**నమ్మకాలు:**

కాదరాబాదు కైఫియత్తులో అక్కడి భూమి వాతావరణం మంచిది కాదు అని అక్కడ నీటితో నాల్గురోజులు స్నానం చేస్తే చలి జ్వరం వస్తుందని పేర్కొన్నారు. “యీ గ్రామం బహురోగ భూమి నాల్గుదినాలు వుదకం పానం చేశినట్టు అయితె వారస్థళం వారికి చలజరం సంభవించేది కలదు గ్రామాన వుండె వారికన్న రోగాలతో పీడన చేస్తూ వున్నది” (2006:222).

**బలిదానాలు :**

గ్రామంలో నిర్మించిన చెరువులు, కాలువలు తెగిపోకుండా ఉండడంకోసం మహిళలని బలులు ఇవ్వడం కైఫియత్తులలో కనిపిస్తుంది. బుక్కరాయ సముద్రం, వంటిమిట్ట, పోలి కైఫియత్తులలో చెరువులు నిర్మించినవారి కుటుంబంలోని స్త్రీలను బలిఇవ్వడం ఉంది.ఉదాహరణకి "గంగా భవానికి ప్రీతిగా యిమ్మమనేదిగా మనవి చేశి యీ యిద్దరు అక్క చెల్లెళ్లు మేడ వారాల సొంములు ధరించుకుని చెరువులో వున్న గంగలో నిలబడినందున మంనుపైన వేశి మూశి వేయించినారు గనుక చెర్వు తెగక నిలిచినది" (2007:37).

**జాతరలు:**

కైఫియత్తుల్లో తిరునాళ్ళు, జాతరలు జరిగినట్లు గా ఉన్నాయి. అంకమ్మ, పోలేరమ్మ, గంగమ్మ, మాతమ్మ మొదలైన గ్రామదేవతలకి జాతరలు జరిపేవారని తెలుస్తుంది (2007:163)

**బహు భార్యాత్వం:**

వీర శైవాచారి అయిన సంగరాజుకి ఇద్ధరు భార్యలు , తొమ్మిది మంది కుమారులు ఉన్నట్లు కూడా వివరించారు. దీనిని బట్టి బహు భార్యల తోపాటుగా బహు సంతానం కూడా ఉన్నట్లు గ్రహించవచ్చు.

## 2.2.5.చారిత్రక అంశాలు :

కైఫియత్తులుచోళరాజులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగరరాజులు,మట్లరాజులు , కళింగులు, గోలకొండ ప్రభువులు, కుతుబ్ షాహిలు

మొదలైన రాజులు, పరిపాలనా విధానం, దానాలు, నిర్మాణాలు, దేవాలయ కట్టడాలు మొదలైన చారిత్రక నేపథ్యం కైఫియత్తులలో ఉంది.

రాజులు జమీందారుల పాలనా విధానం వంటి చారిత్రకాంశాలు కైఫియత్తులలో కనిపిస్తున్నాయి.

మంగపేట వెంకట్రాజాపురం అనే కైఫియత్తులో కాలాను క్రమంగా చోళులు, కాకతీయులు, వారిలో ప్రతాపరుద్రుడు, విజయనగరరాజులు, విజయనగర రాజుల సామంతు రాజులైన మట్లరాజులు పరిపాలించినట్లుగా ఉంది. (vi–202)

మట్లవంశంవారు మున్నూరు, ఊటకూరు, వెంకటంపల్లె, పుత్తనవారిపల్లె, చలివందరం శ్రోత్రియం మొదలైన గ్రామాలు పాలించినట్లు పేర్కొనబడింది. పుట్టపురావి కైఫియత్తులో చరిత్ర సంఘటనకు సంబంధించి విశేషాలు వివరంగా ప్రస్తావించడం కనిపిస్తుంది" కాటమరాజు అనే యాదవరాజు తనయొక్క విస్తారమైన గొగణమును సంరక్షణ చేసుకుంటూ ఆ కొండపైన తట్టెలు పెట్టుకుని అక్కడ నివాసము చేసుకొని వుండేవాడు. ఆ గోగణము మొక్కలన్నీ వృద్ధి పొంది వుండగా యీ స్థలము యెందు వాటికి గోగ్రాసము చాలక వున్నందున నెల్లూరి నల్లి శిధదేవ చోళమహారాజు వారి శమలోని అరణ్యములు బీళ్లు మొదలైన పచ్చిక పట్టు స్థలములు యావత్తూ తమగోవులకు గ్రాసాసుదముగా యిత్రు. యిందుకు ప్రతి సంతవత్సరమున్ను పుల్లరి నిర్ణయించి కాటమరాజు వర్తమానం" (2006:69).

## 2.2.6. సాహిత్యాంశాలు:

కొన్ని కైఫియత్తులలో,పద్యరచనప్రస్తావన కనిపిస్తుంది.పట్టపురావి కైఫియత్తులో ఒక భట్టువాడు రణ తిక్కన మీద సీసపద్యం రాస్తాడు.దానికి మెచ్చిన రణతిక్కన 8 వేల వరహాలు ఇస్తాడు. సీసపద్యం మొత్తం పూర్తికాకుండా చివరి ఎత్తుగీత పాదాలు పూరించకపోవడంతో రణతిక్కన తన మరణానంతరం ఆ పద్యం పూరించిన భట్రాజుకు 4వేల వరహాలు ఇవ్వండి అని తల్లికి, భార్యకి చెప్తాడు. తరువాత భట్రాజు పద్యం

పూరించినట్లు పేర్కొనబడింది. ఇంకొక సందర్భంలో మట్ల అనంతరాజుకి కందపద్యం రాసినట్లు ఉంది.

ఉదాహరణకు భట్రాజు రాసిన పద్యాలు

సీ॥ ధైర్యంబునీమేన దగిలియుండుటజెశి
చలియించి మందరా చలము దరిగె
గాంభీర్య మెల్ల నీకడనె యుండుటజేశి
కాకుస్తు చేవార్ధి కట్టుపడియె

అలలక్ష్మి నీయందు నలరియుండుట జేసి
హరిపొయ బలిదానమడిగి కొనియె
ఆకారమెల్ల నీయందు నుండుట జేసి
మరుడు ధూర్జటి కంటి మంటగ్రాంగె॥

తిక్కదండనాధ దేవేంద్రపురము నఽవరుగు
టెరిగి నగము దిరుగుటుడిగె
లబ్ధికట్టుదానె అచ్చుతక్కారదీరె
మరుడు మళ్లి బుట్టెమగలరాజా॥(iii–71–72)

# అధ్యాయం-3

## 3.0.లేఖన పద్ధతులు( Orthography)

## 3.0.లేఖన పద్ధతులు:

మెకంజీ కైఫియత్తులలోని లేఖన విధానానికి శాసనాలలోని లేఖనానికి సారూప్యం ఉంది. కడప జిల్లా కైఫియత్తులలోని భాషని శాస్త్రీయ దృష్టితో వర్ణనాత్మక పద్ధతిలో పరిశీలించడం ద్వారా వర్ణ స్థాయి, పద స్థాయిలలో లేఖన పద్ధతులు తెలుస్తున్నాయి.

## 3.1.లేఖ్యాక్షర సంకోచం (Orthographic abbreviation):

ఉచ్చారణతో సంబంధం లేకుండా లేఖనంలో అక్షరాలు సంకోచం పొందిన రూపాలు.

| | |
|---|---|
| అతన్కు | అన్కే |
| గన్కు | గ్రామాద్లు |
| జుమ్లా | త్మ |
| దిగ్వు | నాల్గు |
| మీరాశిల్కు | యోచ్న |
| వయ్ని | వర్క |
| జీతాల్కు | జీతాన్కు |
| గ్రామాన్కు | జర్గు |
| తాల్కు | మద్గు |
| లేనంద్ను | వచ్ని |
| మాన్యల్కు | |

## 3.2. ద్విత్వ అనునాసికం ముందు పూర్ణబిందువు:

ద్విరుక్త అనునాసికాలకు ముందు పూర్ణానుస్వారంతో ఉన్న రూపాలు, అనుస్వారంలేని రూపాలు కూడా ఉన్నాయి. అనుస్వారం ఉన్న రూపాలే ఎక్కువగా ఉన్నాయి.

| | |
|---|---|
| అంన్నతంమ్ములు | అవుతున్నది |
| జంన్మలు వుంన్నది | తిమ్మరాజు |
| దమ్మంన్నగారు | తిమ్మానాయుడు |
| మాణ్యముంన్ను | |
| సంగతింన్ని | |
| సర్వంన్నగారు | |
| వృత్తులకుంన్ను | |

## 3.3.పదమధ్యంలోని అనుస్వారం తర్వాత వర్ణాలకి ద్విత్వం ఉన్నరూపాలు లేని రూపాలు కనిపిస్తున్నాయి:

| | |
|---|---|
| చేయించి/చేయించ్చి | నుంచి/నుంచ్చి, |
| పరలోకమందు/పరలోకమంద్దు | పశ్చిమంగా/పశ్చిమంగ్గా |
| లింగము/లింగ్గము | హనుమంత/హనుమంత్త |

## 3.4. వలపలగిలక:

దంతమూలీయ తాడితం (ర)కి బదులుగా ౯ (వలపల గిలక) రాయడం కనిపిస్తోంది.

| | |
|---|---|
| కూర్చు౯కొని | కర్న౯లు, |
| ఖర్చు౯ | గాలు౯ |

| | |
|---|---|
| గర్భము | తర్లి0చుకొని |
| నిర్నయం | నిర్దేశం |
| మార్గ0 | మూర్తి |
| మూర్తి | వజీర్లు |
| వర్తమానం | సరదార్లు |
| వర్ష0 | సాహుకార్లు |

## 3.5. 'ము' ప్రత్యయం, దానిస్థానంలో పూర్ణబిందువు రెండూ లేఖనంలో కనిపిస్తున్నాయి.

| | |
|---|---|
| కొంచ్చెం | దొరతనము |
| పట్నం | ప్రాకారము |
| గుండ్డం | పందుము |
| మంట్టపం | వాహనం |

## 3.6. పదాంత 'ము' వర్ణానికి ప్రత్యయం పరమైనపుడు ము వర్ణం లోపం చెంది దాని పూర్వ స్వరానికిదీర్ఘం వస్తుంది.

| | |
|---|---|
| ఆలయానకు | ప్రయోజనాలు |
| దూరాన | సమీపాన |
| సోపానాలు | లింగాన్ని |

## 3.7. అల్పప్రాణాల స్థానంలో మహాప్రాణాలు కనిపిస్తుంది

స్పర్శ వర్ణాల లేఖనంలో అల్ప ప్రాణానికి బదులు మహాప్రాణ వర్ణాలు రాయడం కనిపిస్తుంది.

| | |
|---|---|
| భాట(బాట) | ధొర (దొర) |
| లెఖ్ఖ( లెక్క) | వక–వఖ |

## 3.8. ఇ/యి, –ఎ/యె/ య ;ఉ/వు, ఒ/వొ/వ పర్యాయత

| | |
|---|---|
| –ఇ/ యి | –ఉ/ వు |
| ఇచ్చి–యిచ్చి | ఉండేది – వుండేది |
| ఇతని–యితని | ఉత్తరం –వుత్తరం |
| ఇది– యిది | ఉలవలు– వులవలు |
| ఇప్పుడు– యిప్పుడు | ఉన్నది– వున్నది |

–ఎ /యె/య

| | |
|---|---|
| ఎప్పటికి– యెప్పటికి | ఎప్పటికి– యప్పటికి |
| ఎట్టివారు– యెట్టివారు | ఎర్రకొండ– యర్రకొండ |
| ఎమి– యెమి | ఎలగమాను– యలగమాను |
| ఒకటి – వొకటి | ఒకటి– వకటి |

## 3.9. –అ/–ఒ ల పర్యాయత

తాలవ్యాచ్చుకి ముందున్న కంఠ్యాచ్చు ఓష్ఠ్యాచ్చుగా మారడం కనిపిస్తుంది.

తవ్వించి– <తొవ్వించి

పాయను –<పోయను

## 3.10. –స/శ ల పర్యాయత

| | |
|---|---|
| ఉదా: చేశ్ని | వ్రాశి |
| సంన్యాశి | వెంచేశి |
| తీసి–తీశీ | సీమ–శీమ, |

### 3.11. అయి/ఐ, అవు/ఔ పర్యాయత .

| | |
|---|---|
| వైరానికి–వయిరానికి | వైపు–వయిపు |
| వైయినం–వయినం | వైద్యం–వయిద్యం |
| రైతులు–రయితులు | ఇరవై– యిరువయి |
| ఇతరమైన– యితరమయినన | కైఫియ్యతు – కయిఫియ్యతు |
| కైంకర్యము –కయింకర్యము | ఔతుంది– అవుతుంది |
| మూప్పై– మూపయి | ఔరంగజేబు– అవరంగజేబు |
| నలభై– నలుభయి | |
| యెనభై–యనభయి | |

### 3.12. మూర్ధన్య హల్లు మీది ద్విత్వం స్థానంలో దంతమూలీయ హల్లు రాయడం కనిపిస్తుంది.

ఉదా:– జమీందారుణ్ని

| | |
|---|---|
| జమీందారుణ్ని | పఠానివాణ్ని |
| హలీంఖానుణ్ని | అంబరు ఖాను ణ్ని |
| తిమ్మానాణ్ని | మసీదుకానుణ్ని |
| భగవంతరాయణ్ని | చంద్రదండనాయణ్ని |
| మాలవాణ్ని | దొంమ్మరవాంణ్ని |

### 3.13.ఏకార , ఓకార దీర్ఘాలకు బదులు హ్రస్వాలను రాయడం కనిపిస్తుంది.

ఉదా:–

| | | |
|---|---|---|
| అనె | అనెక | చెసెను |
| లక్ష్మి | సమెతులైన | నెను |
| చెసి | పెరు | చెత |

| | | |
|---|---|---|
| తెనె | లెవు | చెదించి |
| లెకుండా | సెవిస్తూ | కొనెరు |
| లెదు | యెద | వెణుగొపాల |
| బెరిజు | జరిప్పించెది | నాగెశ్వరుడు |
| చిహ్మాలు | యవత్తున్ను | |

అరుదుగా కనిపించిన లేఖనం: .

## 3.14. హ్రస్వానికి బదులు దీర్ఘం రాయడం

పదంలో హ్రస్వానికి బదులు దీర్ఘం

కోద్మసింహ్వం < కొదమసింహం

పద మధ్యంలో తాలవ్యాచ్చులకు ముందు –య, ఓష్ఠ్యాచ్చులకు ముందు –వ లోపం.

ఉదా. అఇదు, చెరుఉ

### 3.15.లేఖ్యాక్షర భేదం (Artho graphic changes) :

**కొ/కూ:**

కూదూరు కూం న్ని 169, కూం డప్ప

**గొ/ గూ:** గూత్రం , గూరి ,గూపరాజు,

**–చూ /చొ**

–చూ ళ –24 ,

–తూ / తొ తూ ట. తూవ,

★★★

# అధ్యాయం-4

## 4.0.వర్ణవిజ్ఞానం (Phonology)

### స్వరాలు vowels:

| | పురస్ Front vowels | మధ్యcentral | పశ్చాత్ Back vowels |
|---|---|---|---|
| సంవృతాలు | ఇ ఈ | | ఉ ఊ |
| అర్ధ సంవృతాలు | ఎ ఏ | | ఒ ఓ |
| వివృతాలు | | అ ఆ | |

### వ్యంజనాలు consonants:

| | ఓష్ట్యాలు | దంత్యాలు | దంత మూలీయాలు | మూర్ధన్యాలు | తాలవ్యాలు | కంఠ్యాలు |
|---|---|---|---|---|---|---|
| | శ్వా. నా | శ్వా. నా | శ్వా. నా | శ్వా. నా | శ్వా. నా | శ్వా. నా |
| స్పర్శాలు | ప బ | త ద | | ట డ | | క గ |
| స్పర్శోష్మాలు | | | | | చ జ | |
| అనునాసికాలు | మ | | న | ణ | | |
| ఊష్మాలు | | | స | | | |
| పార్శ్వికాలు | | | ల | ళ | | |
| తాడితం | | | ర | | | |
| అంతస్థాలు | వ | | | | య | |

దేశ్య సంఖ్యావాచకాలలో మహాప్రాణ వర్ణాలు కనిపిస్తున్నాయి.

ఉదా:

ముఘయి (ii-13) నలభయి. (i-24

నలభై(ii-22) యాభయి (1-11)

యెనభయి (1-24) తొంభయి(ii-14)

**సంస్కృతం వర్ణాలు**

i.స్వరాలు:

ఋ: ఇది సంస్కృతపదాల ద్వారా తెలుగు లోకి వచ్చింది ఇది కైఫియత్తుల భాష లో రు <ఋగా కనిపిస్తుంది .

ఉదా:– రుషి, రుగ్వేదం

**ii.వ్యంజనాలు:**

| | ఓష్ఠ్యాలు | దంత్యాలు | మూర్ధన్యాలు | తాలవ్యాలు | కంఠ్యాలు | కంఠ మూలియం |
|---|---|---|---|---|---|---|
| | శ్వా.నా | శ్వా. నా | శ్వా. నా | శ్వా. నా | శ్వా .నా | |
| **స్పర్శలు** | ఫ భ | థ ధ | ఠ ఢ | | ఖ ఘ | |
| స్పర్శోష్మాలు | | | | ఛ ఝ | | |
| ఊష్మాలు | | | ష | శ | | హ |

**ఐ, ఔలు :**

ఐ ఔ అని రాసే సంప్రదాయ వర్ణమాలలోని సంధ్యక్షరాలు వరుసగా అకార య కారాలు (అయ్), అకార వకారాలు (అవ్). అందువల్ల వాటిని ప్రత్యేక వర్ణాలుగా కాకుండా రెండేసి వర్ణాల అనుక్రమాలు (sequence)గా అంటే అయ్, అవ్ లుగా గ్రహించవచ్చు. అందుచేత తెలుగులో ఐ, ఔ లకూ అయి, అవు అనే వర్ణ అనుక్రమాల (Phonemic sequence)కూ మధ్య భేదం లేదు. అందుచేత తెలుగులో ఐ ఔ లకు ప్రత్యేక వర్ణాలుగా గుర్తింపులేదు. "ఐ/అయ్, ఔ/అవ్ ల లేఖన భేదం ఈ రెండింటి వర్ణాశ్రిత పర్యాయ ప్రవృత్తిని సూచిస్తుంది. ఉదా: (ఐదు/అయిదు)" (రంగనాథాచార్యులు, 2010:172). (చూ. శ్రీరామరాజు. 1996:11.1)

కడపజిల్లా కైఫియత్తుల్లో ఐ–అయి, ఔ–అవుల మధ్య కింద చూపబడిన విధంగా పర్యాయత కనిపిస్తుంది.

ఉదా: ఐ – అయి.

వా డైన (vi- 162)

అయిన – 1-40

అయిదు – 1-57

అయినది – 1-59

నయిరుతి – 1-39

ఉదా: ఔ – అవు

అవుతుంది –1-14

గౌర వాండ్లు(ii- 168)

మవుజే vii-116,

కౌంజు(ii-9)

**పర్సో–అరబిక్ వర్ణాలు**:

f, x, y, z వీటికి తెలుగులో ప్రత్యేకమైన సంకేతాలు ఏర్పడలేదు. ఇవి దేశీయోచ్చరణకి అనుగుణంగా వరుసగా ఫ, ఖ, గ, జ, గా ఉన్నాయి.(రంగనాథాచార్యులు, కె.కె. 2011:178)

ఉదా: ఫిరంగి తాఖీదు జాగీరు.

**అనుస్వారం:**

అనుస్వారానికి తెలుగులోబిందువు లేఖన చిహ్నంగా ఏర్పడిన సంకేతం. దేశ్య పదాలలో అనుస్వారం స్పర్శ వర్ణాలకు ముందే వస్తుంది. తెలుగులో అది వచ్చే సన్నివేశాన్ని బట్టి, ఙ, ఞ, ణ, న, మ ల లో ఒకదానికి సవర్ణమవుతుంది. కాబట్టి భాషాశాస్త్రవేత్తలు

అనుస్వారాన్ని ప్రత్యేక వర్ణంగా గుర్తించలేదు,ఙ, ఞ,ణ, న,మ ల వర్ణాలను మాత్రమే అనునాసిక వర్ణాలుగా గుర్తించారు. ( శ్రీరామరాజు. 1996: 34–42)

కైఫియత్తులలో పూర్ణానుస్వారంతో ఉన్న రూపాలు తప్ప అర్ధానుస్వారంతో ఉన్నరూపాలు లేవు.

ఉదా:–

–ఙ: సుంకం(III–23)

సంగతి (III–34)

– ఞ మంచి (III–23)

–ణ కాంగా (III–45)

కొందరు(I –165)

–న ముంత(III–45)

అందరు(i–77)

–మ మాట(ii–6)

అమ్మ(ii–8) పంట

**సాధురేఫ, శకటరేఫ**

"'ర' వర్ణాన్ని సాధురేఫ అని 'ఱ' వర్ణాన్ని శకటరేఫ అని అంటారు. 11, 12 శతాబ్దాల కాలంలోని తెలుగు శాసన భాషలో 'ఱ' వర్ణం తన ప్రత్యేకోచ్చారణని కోల్పోయి సాధురేఫగా పలకబడుతూ వచ్చింది. ఈ ఉచ్చార ణ భేదం లేకపోవడం ప్రాఙ్నన్నయ కాలానికే ప్రారంభమైంది" (మహదేవశాస్త్రి, 2010:205)

కైఫియత్తులభాషలో ర– ఱ లకి భేదం లేదు. అన్నిచోట్లా సాధురేఫే కనిపిస్తుంది. శకటరేఫలేదు. రేఫ ద్విరుక్తిలో కూడా సాధురేఫే ఉంది.

ఉదా:–

గుర్రాలు (ii–12)రెండు (iii–44)

### 4.2. వర్ణవ్యాప్తి:

కైఫియత్తుల భాషలోఅచ్చులుపదాదిన,పదమధ్యంలో,పదాంతంలో కనిపిస్తున్నాయి.

**అజ్వర్ణవ్యాప్తి**

| పదాది అచ్చులు | పదమధ్య అచ్చులు |
|---|---|
| ।అ। | |
| అయిన (I –3) | అగపడు (I –80) |
| అప్పుడు.(I –8) | గనక. (I –54) |
| గడప. (I –35) | అణకట్ట (I –1) |
| గలవు. (I –12) | |
| జాడ. (I –244) | |
| అగుపడి (1–1) | అయినంత (1–45) |
| అసలు (1–2) | |
| ।ఆ। | |
| ఆవల (1–19) | ఉన్నారు(vii–173) |
| ।ఇ। | |
| ఇద్దుము (I –183) | అడిగె.(I –11) |
| చేసి(I –1) | ఇరవై (I –177) |
| చెశిరి. (I –94) | చెరిరి (I –1) |
| ।ఈ। ఈ యేడు | |
| ।ఉ। | |
| ఉలవలు. (i–212) | కవులు (I –122) |
| | కొలువు.(I –8) |

।ఊ।

ఊరు (I –148)

పాటూరు(iv–153)

ఇద్దూము.(I –81)

కావూరి (I –22)

।ఎ।

ఎఱ్రగుడిపాడు (I –253)

పండెను (I –126)

కానికె (I –40)

ఎక్కడ (I v –191)

పరిగె (I –83)

।ఏ।

పేరు(III–42)

కుందేలు (II–11)

।ఒ।

ఒక (i–33)

।ఓ।

చేతిలో(ii–6) కుక్కతో( vii–257)

।ఔ।

అవుతుంది (I –29)

**హల్వర్ణవ్యాప్తి**

పదాది హల్లులు: ఙ,ళ లు తప్ప అన్ని హల్లులు పదాదిన ఉన్నాయి.

।క।

కడప. (I –1)

కుంట(v–196)

కనుమలు ( I–2)

కాపులు(III –197)

।గ।

గట్టు (I –10) గోడ (I –24)

గనుక.(I –9) గట్టు (III–39)

।చ।

చెట్టు.(I –5) చెరువు (V–78)

చదువు.( I–54) చవుట చేను(III–54)

।జ।

జనం. (I–8) జువ్వి మాను (III–58)

।ట।

టెంకాయ(III–6)

।డ।

డెభ్భైయి(III–77)

।త।

తావు (I –23) తూము (I –51)

తిరుగు. (I –127) తూర్పు.( I–9)

।ద।

దొంపు (III–55) దొంగలు (III–39)

।న।

నాడు. (I –112) నామం. (I –9)

నాలుగు. (I –1) నడిమి(III–41)

।ప।

పగలు. (I–4) పడక. (I –292)

పొద (III–39) పడి. (I–1)

।బ।

బండ. (I –64, III–41) బండి. (I –10)

బోయలు (III–39)

।మ।

మూల (III–38) మాకు ( III–39)

మాలపల్లె. (I –38) మేపు (IV–55)

।య।

యగువ.(I –132) యరుకలు. (I –132)

యరుక (I –132) యేరు (III–41)

।ర।

రంగడు (III–42) రాయి (III–42)

।ల।

లోతు(III–44) లోని ( III–93)

।వ।

వంక. (I –15) వాగు(III–41)

వందు (I–33) వరిమడి (I –7 )

।స।

సీమ (I –112) సమ్మతు (I –1)

**పదమధ్యలో (అచ్చులమధ్య) హల్వర్ణ వ్యాప్తి**

పదమధ్యంలో హల్లులన్నీ ఉన్నాయి.

।క।

వంక. (I –14)

కాణిక (I –1) మొకరరు (I – 8)

।గ।

సాగించు. (I –31) యగువ (III–38)

లోగడ ( I –32) సంగం. (I –140)

।చ।

కట్టించు (I –60) రాచపల్లే (I –1)

అంచు (III–38)

।జ।

యెజమాని.(I –64)

।ట।

కుంటలు (I –91) మంటపం (I –91)

గట్టు (III–41) బాట(III–39)

।డ।

గడువు. (I –190) దండము (I –7)

గుండము (III–40) దొండపాడు (I –6)

।ణ।

ఆణకట్ట (I –40)

।త।

ఇతను (I –1) చింతలు. (I –36)

జతకట్టు. (I –60)

।ద।

బదులు. (I –70) యిద్దాము (I –159)

మందలించు.(I –63) అదును (III–38)

।న।

చేను (III–38) కోన (III–38)

మాను (III–45)

।ప।

చూపు (I –58) తిప్ప (III–38)

।బ।

సంబటూరు.(I –22) సాగుబడి (I –28)

యేలుబడి ( III–155) వెంబడి(iii –160)

।మ।

కుమ్మరి(III–38)

కమలాపురం.(I –16) దినము (III–160)

గ్రామము(III–161) తుమ్మలవంక(III–181)

।య।

సమయం (I –58) రాయలు (I –92)

।ర।

ఇరుకు (III–38) యఱ్రగుంట (III–45)

।ల।

పొలము (III–39) యేలుబడి(III–89)

।వ।

శెవకుడు (I –13) కసువు (III–69)

**పదమధ్య ద్విత్వ హల్లులు**

కైఫియత్తుల భాషలో 'ఙ' వర్గానికి ద్విత్వం లేదు. ( ద్విరుక్తి ణ కారం డ+ న = ణ్ణ సంధి కారణంగా ఏర్పడ్డ కానుణ్ణి రూపంలో ఉంది) మిగిలిన అన్ని హల్లులకు ద్విత్వం కనిపిస్తుంది.

।క।

అక్కరు (II–34) ముక్కమళ్ల(II–51)

।గ।

దగ్గెర.(I –30) మగ్గాలు ( II–51)

బుగ్గమడి(I –41) ముగ్గురు(III–201)

।చ।

ఆశించ్చి (I –1) బావిచ్చు.(I –10)

తెచ్చుక (I –57) వచ్చిన(III–247)

అచ్చుకుంట( II–119)

।జ।

గజ్జల.(I –139)

మజ్జిగ(II–119) సజ్జలు (III–39)

।ట।

ఆనకట్ట.(I –14) కట్టవ పన్ను(III–39)

తట్టు(II–38) కట్టించు.(I –3)

।డ।

గుడ్డాలు( III–39) దండ్డు( II–51)

దిడ్డి మాన్యం(II–58)

।త।

పొత్తు( ii–51) గ్రామనెత్తము.( I–20)

వత్తుక ( II–80) నెత్తము(III–39)

నిమిత్తము(III–40)

।ద।

ఇద్దరు (II–47) శిద్దవటము (V–60)

పద్దెనిమిది(III–35)

।న।

ఇన్నూరు(II–42) విన్నపం (I –66)

।ప।

తిప్పలూరు (I –30) అప్పటప్పటికి (I –58)

తిప్పకు ( III–35)

।మ।

సమ్మతు (I –1) కొమ్మద్ది (I –1)

దొమ్మరిపన్ను (I –3) అమ్మళ్లపన్ను (I –8)

।య।

గొవిందయ్య (I –20) అయ్యగాండ్లు (I –21)

।ర।

మఱ్ఱెగడి (I –30) యఱ్ఱగుట్ట (I –36)

।ల।

యిల్లు (I –130) యిసుకపల్లె (I –31)

।వ।

దువ్వూరి (I –1) సంవ్వత్సరము (I –10)

**పదాది సంయుక్త హల్లులు**

రేఫతో పదాది సంయుక్తం కల్గిన రూపాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

/క/ క్రింద

/గ/ గ్రామం (I –53)

/ప/ ప్రౌఢదేవరాయలు (I –56) ప్రొద్దు,

/మ/ మ్రాను

/వ/ వ్రాయు(I –1)

వ్రాలు (I –10)

**పదమధ్య సంయుక్తం**

స్పర్శం+స్పర్శం

ప్+త్=ఆప్తుడు. (I –58)

ద్+ గ్ =హనుమద్గిరి (I–45)

స్పర్శం + అనునాసికం

ద్+ మ్= గొద్మలు(II–62)

ట్ + న్= పట్నము (II–34)

పద్మ్మాడు ( II–49)

స్పర్శం+పార్శ్వికం

ట్+ల్=ఆరుపుట్లు (I –199)

ట్ + ల్ = కొమట్లు

ద్ + ల్= గ్రామాద్లు (III–80)

స్పర్శం+ తాడితం

క్+ర్= చక్రప్ప(III–89)

డ్+ర్= గుండ్రని (III–34)

క్ +ర్ =ఆక్రమించు

క్+ర్= భట్రాజు

ద్ +ర్=శూద్రుడు

క్+ర్= చక్రాలు

స్పర్శం+ అంతస్థం

ద్+య్= శెద్యానకు(III–37)

త్+య్ = ప్రాంత్యం ( II–49)

ద్ +య్= మద్యానం (II–50)

ట్ +య్ = చిట్యాల

ద్ +య్= ఆమిద్యాలు

తాడితం +స్పర్శం

ర్+క్= అర్కటు (I –130)

ర్ +చ్= అగపర్చు

ర్ +డ్ = కుమార్డు

ట్ +ర్= కుట్రలు

తాడితం+అంతస్థం

ర్+వ్=ఆర్వేటి (I –52)

తాడితం+అనునాసికం

ర్ + న్= మర్నాడు

అనునాసికం+అంతస్థం

న్ + య్= (I –36)

ట్+ర్= మోట్రికొన(III–34)

ట్+ర్ = వెంకట్రెడ్డి ( II–49)

అనునాసికం+ అనునాసికం

న్+మ్ = ఎన్మిది (III–83)

అంతస్థం+అనునాసికం

య్ + న్= పోయ్ని ( II–51)

మ్+ య్ = మ్యార (II–120)

ఉష్మం+స్పర్శం

స్+త్ = ఆపస్తంభ (I –42)

ఊష్మం + అనునాసికం

స్+ మ్= కుస్మలు ( II–62)

**మూడు హల్లుల సంయుక్త రూపాలు :**

ణ్+డ్+ ర్ = పంద్రెండు ( )

తొంమంద్రు( vii–174)

పెక్కంద్రు ( vii–173)

ణ్ +ట్+క్ = ఒక్కంట్కి(vii–173)

ణ్+డ్+ల్ = యిండ్లు (), వాండ్లు ()

## 4.3. వర్ణాంతరత ( Phonemic Variation )

“సాధారణంగా ఒక భాషని వ్యవహరించే వారు ఆ భాషలోని వర్ణాలను అనుసరించి ధ్వని భేదాలని విభజించి మనస్సులో గ్రహిస్తూ ఉంటారు. అంటే రెండు ధ్వనుల మధ్య భేదకత్వం ఉంటే ఆభేదాన్ని ప్రయత్న రహితంగానే గుర్తించగలుగుతారు”.(సుబ్రహ్మణ్యం,

2015:49). ఇలా ప్రయత్న రహితంగా వేరు వేరు ధ్వనులుగా గుర్తించబడిన వర్ణాలు అర్థభేదం లేకుండానే తెలుగులో కొన్ని పదాల్లో రావడం కనిపిస్తోంది. దీనినే వర్ణాంతరత అంటారు.

**అచ్చులలోని వర్ణాంతరత :**

I. అచ్చులు హ్రస్వదీర్ఘ అంతరత

అ–/ఆ–

| | |
|---|---|
| వెలపట (I –175) | వెలపాటి (I –175) |

ఇ–/ఈ–

| | |
|---|---|
| వచ్చి (I –106) | వచ్చీ(I –10) |

ఎ–/ఏ–

| | |
|---|---|
| వచ్చె | వచ్చే. (I –16) |
| అనె | అనే (I –175) |

**ii.అచ్చుల గుణంలో అంతరత (Variation of vowel quality)**

అ–/ఇ–

| | |
|---|---|
| దగ్గర( I –52) | దగ్గిరి.(I –41,vii–141) |
| దశమి (I –5) | దశిమి (I –24) |
| వెలపట(I –175) | వెలపటి (I –175 |

– అ–/–ఉ–

| | |
|---|---|
| దవలతు (I –112) | దవులతు (I –112 |
| దస్తుర (I –180) | దస్తురు (I –180) |

–ఆ–/–ఏ–

| | |
|---|---|
| తాటాకు | తాటేకు. (V–128) |
| –ఇ–/–అ– | |
| రయితు (I –129) | రయతు (I –160) |
| –ఇ/–ఎ | |
| తగిలి (I –74) | తగిలె (I –58) |
| –ఉ/–అ | |
| తట్టు (I –9) | తట్ట (I –87) |
| సరంజాము (I –193) | సరంజామ.(I –31) |
| –ఎ–/–అ– | |
| యెనభై (I –18) | యనభై (I –19) |
| యెజ్ఞం( | యజ్ఞం.(v–133) |
| –ఒ–/–అ– | |
| తిసుకపోయెను | తిసుకుపాయను (I –124) |

**హల్లలు వర్ణాంతరత (Variation of consonants)**

| | |
|---|---|
| –క–/–ఖ– | |
| వక (I –10) | వఖ (I –2) |
| గ–/క– | |
| గనుక (I –46) | కనుక.(I –10) |
| –ఘ–/–గ– | |
| సఘం | సగం (I –144) |
| –ట–/–ష– | |
| యిటువంటి | ఇషువంటి (I –67) |
| –థ–/–త– | |

| | |
|---|---|
| సంస్థానం (I –28) | సంస్తానం. (V–287) |

–న–/–ణ–

| | |
|---|---|
| నిర్నయం (I –54) | నిర్ణయం (v–254) |

–ల–/–ళ–:

| | |
|---|---|
| స్థలము (I –53) | స్థళము. (I –132) |
| మిక్కిలి( I –39) | మిక్కిళి ( |

స–/శ–

| | |
|---|---|
| సీమ (I –27) | శీమ.(I –5) |
| సేయుచుండగ(I –256) | శేయుచుండగా.(I –4) |

### 4.4. ధ్వని పరిణామాలు

**i.పదమధ్య స్వరలోపం (Syncope):**

త్వరితోచ్చరణలో పదమధ్యంలో అచ్చులోపించి సంయుక్తత ఏర్పడుతుంది. వ్యవహారభాషలో ఇటువంటి రూపాలు ఎక్కువగా కనిపిస్తాయి.ఇది నియతంకాదు.

అ– లోపం

| లోపించని రూపం | లోపించిన రూపం |
|---|---|
| మనవి (I –122) | మన్వి (I –11) |
| అడవి | అడ్వి (I –16) |
| శెలవు(i–67) | శెల్వు (I –67) |

– ఇ– లోపించడం

| | |
|---|---|
| వారికి (I –2) | వార్కి.(I –41,iii–110) |
| తెలివి (I –2) | తెల్వి.(I –58) |

| | |
|---|---|
| కలిమి (I –271) | కల్మి (i–58,ii–92) |
| విరికి (i–77) | విర్కి. (I –9) |
| పెనిమిటి (I –60) | పెన్మిటి. I–16 |

– ఉ – లోపించడం

| లోపించనిరూపం | లోపించినరూపం |
|---|---|
| అందుకు (I –4) | అంద్కు (I –16) |
| గనుక(I –25) | గన్కు (I –2,iii–1) |
| పలుకు(I –22) | పల్కు.(I –16) |
| చెరువు (I –37) | చెర్వు (I –3,ii–90,iii–28) |
| వరుకు (I – 57) | వర్కు. (I –9) |
| నాలుగు (i–16) | నాల్గు (I –2) |

**ii.వర్ణాధిక్యత (వర్ణాగమం) (Additional of Syllable)**

| సాధారణరూపం | వర్ణాధిక్యత ఉన్నరూపం |
|---|---|
| సర్కారు ( I –112) | సరకారు (I –8) |
| దర్శనం(I –82) | దరిశినం.(I –67) |
| గురించిన (I –293) | గురియించిన (III–44) |
| పర్యంతం(I –43) | పరియంతం.(I –67) |
| వర్షము (I –310) | వరుషము (I –92) |
| తర్వాత(I –310) | తరువాత (I –3) |
| నైరుతి(I –44) | నిరరుతి . (I – 44) |
| వరుషంబులు (III–11) | |

టీపు సులతాను (V–145)

సరివియరు (III–56)

కలకటరు (I –387)

### iii.లోపదీర్ఘత (Compensatory Lengthening)

కొన్ని పదాల్లో ఊనికి తగ్గి వర్ణాలు లోపిస్తాయి. అట్లా ఏర్పడిన లోపం వల్ల ఉచ్చారణ కాలంలో ఏర్పడిన నష్టాన్ని పూరించడం కోసం దానికి పూర్వం ఉన్న అచ్చు దీర్ఘం అవుతుంది.

ఉదా: హిందువులు హిందూలు. (i–11)

## 4.5. వర్ణ సమీకరణ (Assimilation)

"ఒక వర్ణం దాని పక్కన ఉన్న వర్ణం ఉచ్చారణకి అనుగుణంగా మారితే దాని వర్ణ సమీకరణం (Assimilation)అంటారు" (సుబ్రహ్మణ్యం, 1997:248).

ఇది మూడు రకాలుగా ఉంటుంది.

(i)పూర్వవర్ణ సమీకరణం (Regressive Assimilation)

(ii) పరవర్ణ సమీకరణం (Progressive Assimilation)

(iii) పరస్పర వర్ణ సమీకరణం (Reciprocal Assimilation)

### (1) పూర్వవర్ణ సమీకరణం:

పూర్వవర్ణం ప్రభావం చేత పరవర్ణం పూర్వవర్ణంలాగ మార్పు కావడాన్ని పూర్వవర్ణ సమీకరణం అంటారు.ఇవి కైఫియత్తులభాషలో కనిపించలేదు.

### (ii)పరవర్ణ సమీకరణం:

పరవర్ణ ప్రభావం చేత పూర్వవర్ణం పరవర్ణంగా మారడం

వద్దకి(I –58) వద్దికి .(I –60

పగలు(I –59) పగులు .(I –59)

### (iii) పరస్పర వర్ణ సమీకరణం:

పూర్వ పర వర్ణాలు పరస్పరం ప్రభావితమవడాన్ని పరస్పర వర్ణ సమీకరణం అంటారు.

నీరు+లు నీళ్లు (I –34)

## 4.6. వర్ణలోపం (phonemic loss):

పదాది సంయుక్తంలో రెండో హల్లు లోపించిన రూపాలు

క్రింద.(I –3) కింద (I –103)

ప్రత్తి. (I –22) పత్తి (I –250)

★★★

# అధ్యాయం-5

## 5. సంధి(marpho phonimics):

### నిర్వచనం:

సంధి అంటే 'కలయిక' అని అర్థం. రెండు పదాలు సన్నిహితంగా పలుకుతున్నప్పుడు భాషా సంప్రదాయాన్ని బట్టి కొన్ని మార్పులు కలుగుతాయి. ఆ మార్పులే సంధి"కొన్ని అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడూ, కొన్ని పదాలు కలిసి వాక్యంగా ఏర్పడేటప్పుడూ వాటిలో ధ్వనుల పరస్పర ప్రభావం వల్లనో లేక చారిత్రక కారణాలవల్లనో మార్పు చెందుతూ ఉంటాయి. ఇటువంటి ధ్వనులమార్పును సంధి అంటారు" (సుబ్రహ్మణ్యం,1997:76,77)"త్వరితోచ్చారణలో అవ్యవహితంగా వచ్చిన శబ్దాల్లో దరిగే ధ్వనుల మార్పిడి సంధి" (రామారావు. 2009:354)"పదాలకలయిక ఆధారంగా పూర్వ పదాంతంలోనూ ఉత్తర పదాదిలోనూ వర్ణాలలో జరిగే మార్పును సంధి పేరుతో గుర్తిస్తాం."( ఎన్ .ఎస్. రాజు.2009:10)

**భాషాశాస్త్ర దృష్ట్యా సంధి రెండు రకాలు**

1. అంతస్సంధి (Internal Sandhi)
2. బాహ్యసంధి (External Sandhi)

### 5.1.1.అంతస్సంధి:

ధాతువుకు లేదా ప్రాతిపదికకూ ప్రత్యయానికీమధ్య సంధి జరిగినపుడు ధాతు ప్రాతిపదికల చివరి అచ్చు నిత్యంగా లోపిస్తుంది.

ఉ + ఎ > ఎ : ఇచ్చు+ఎది = ఇచ్చేది(ii-86)

ఉ+అ>అ : ఉండు+అన్ = ఉండన్. (i-23)

ఉ+ఇ>ఇ : ఒప్పు + ఇంచు= ఒప్పించు(ii–165)

కట్టు+ఇంచి = కట్టించి. (i–3)

ఇ + ఇ >ఇ : చేయి +ఇంచు = చేయించు ( iv–6)

## 5.1.2. బాహ్యసంధి:

పదం ఏర్పడిన తర్వాత అంటే రెండు స్వతంత్ర పదాలమధ్య సంధి ఏర్పడితే దాన్ని బాహ్యసంధి అంటారు. అజంతరూపాలమీద జరిగే సంధి,అచ్సంధి, హలంత రూపాలమీద జరిగే సంధి హల్సంధి అంటారు.

### అచ్సంధి:

ఇది అచ్చుకు అచ్చు పరమైనప్పుడుజరిగే సంధిని అచ్సంధి అంటారు. కావ్యభాషలో లాగానే కైఫియత్తులలో కూడా పరరూపసంధి నిత్యంగా కనిపిస్తోంది.

**i.యడాగమం:**

అచ్చుకు అచ్చు పరమైనప్పుడు పూర్వాచ్చు లోపించడం లేదా లోపించకపోవడం జరుగుతుంది. అచ్చు లోపం జరగనప్పుడు ఆ రెండింటిమధ్య 'య' ఆగమంగా వస్తుంది.

మిరాశి+ఇచ్చి = మిరాశియిచ్చి (iii –102)

జాగిరు+ఇచ్చి = జాగిరుయిచ్చి(.iii –94)

కోటలు +ఎన్ని = కోటలు యెన్ని( iv–23)

### ii.ఉకారసంధి:

పూర్వ పదం లోనిహ్రస్వ 'ఉ' కారానికి అచ్చు పరమైతే ఆ 'ఉ' కారం లోపిస్తుంది.

ఉ + ఇ >ఇ : వారు+ ఇచ్చిన= వారిచ్చిన(ii–86)

శాపము+ఇచ్చి = శాపమిచ్చి(iii–6)

వారు + ఇచ్చిన =వారిచ్చిన

ఉ + ఉ >ఉ : గండ్లు + ఊరు = గండ్లూరు ( ii–86)

### iii.అకార సంధి:

పూర్వ పదం చివర ఉన్న అ కారానికి అచ్చు పరమైతే అ అకారం లోపించిన రూపాలు.

అ+అ>అ : తప్పిన+అట్లు= తప్పినట్లు (IV–45)

అ+ఇ>ఇ : కొత్త +ఇండ్లు= కొత్తిండ్లు(IV–51)

అ+ఎ>ఏ : పొన్ను+ఏరు= పొన్నేరు(III–12)

### iv.ఇకార సంధి:

పూర్వపదం చివరఉన్న హ్రస్వ 'ఇ' కారానికి అచ్చుపరమైతే 'ఇ' కారం లోపించడం వికల్పంగా జరుగుతుంది. (బాల .. సంధి జరిగిన రూపాలు

ఇ+అ> అ : ఉండేటి+ అప్పుడు= ఉండేటప్పుడు(iv–11)

నడిచేటి+ అందుక = నడిచేటందుకు (iii–18)

ఏమిటి + అని= ఎమిటని ( iii–33)

ఇ + ఎ >ఎ : అది + ఏమి = అదేమి ( iii–74)

### v.విసంధి:

యేర్పాటు+ఆయెను = యేర్పాటు అయెను.(iv–60)

రూపు+అయి= రూపు అయి (iii–55)

ఖయిదు+చేశిరి= ఖయిదు చేశిరి. (i–50)

## హల్సంధి:

పూర్వపదాంతంలో గాని, పరపదాది లోగాని, రెండింటిలోగాని హల్లులు ఉన్నప్పుడు హల్లుల మధ్య జరిగే సంధిని హల్సంధి అంటారు. తెలుగులో వర్ణాగమ, వర్ణాదేశ, వర్ణలోపాది సంధికార్యాలను హల్సంధి కార్యాలు అని వ్యవహరిస్తారు (రామాంజనేయులు,కె. 1993:108).

## i. టుగామంగా వచ్చిన సంధి:

తద్ధర్మ విశేషణ ప్రత్యయం 'ఏ' పైన అప్పుడు, అట్టు, అందులకు అనే పదాలు చేరినప్పుడు 'ట' ఆగమంగా వస్తుంది.

అప్పుడు: పొయ్యే+అప్పుడు= పొయ్యేటప్పుడు.(I –16)

అట్టు: వచ్చె+అట్లు = వచ్చెటట్లు(I –16)

నడిచె+అట్లు= నడిచేటట్లు.(I –16)

తీసుకొనే+అట్లు = తీసుకొనేటట్లు.(I –15)

అందుకు: వుండే+అందుకు= వుండేటందుకు.(i–67)

నడిచే+అందుకు = నడిచేటందుకు.(I –185)

చేసే+అందుకు = చేసేటందుకు.(I –67)

సాగించె+అందుకు = సాగించేటందుకు.(iii–116)

## ii. న ఆగమంగా వచ్చిన సంధి :

'కు' ప్రత్యయం చేరినపుడు 'ము' వర్ణాంత నామాలపై నిత్యంగా నగాగమం వస్తుంది.నగాగమం వచ్చినప్పుడు 'ము' లోపించి పూర్వస్వరందీర్ఘం అవుతుంది. (రామాంజనేయులు.1993:110).

సముఖము+కు = సముఖానకు. (i–160)

విద్యానగరము+కు = విద్యానగరానకు.(i–158)

వెట్టితనము+కు= వెట్టితనానకు( ii–33)

### iii. స ఆదేశంగా వచ్చిన సంధి:

సంధిలో చ స్థానంలో స ఆదేశం గా వచ్చిన రూపాలు.రామాంజనేయులు.(1993:110)

కట్టడ+చేసి= కట్టడసేసి(iii-66)

నిర్ణయం+చేసి= నిర్ణయంసేసి (iii-66)

### iv. వర్ణలోపం:

పూర్వ పదాంతంలో అచ్చు పరపదాదిలో హల్లు ఉండి సంధి జరిగినప్పుడు పూర్వ పదాంత స్వరం లోపిస్తుంది.

కోమటి+రెడ్డి = కోమట్రెడ్డి (I -127)

కొండ+రెడ్డి= కొండ్రెడ్డి. (iv-24)

చేస్కుని (iii-9)

కొండ్రాయ (iii-19)

ముగ్గడ్డ (iii-19)

యిస్కకయ్య(iii-51)

యిస్కగడ్డ (iii-51)

చిల్కురు (iii-51)

బ్రాంహ్మల్కు(iii-51)

## 5.2. సమాస నిర్మాణం (Formation of Compounds):

**సమాసం :**

సమర్థవంతమైన రెండు పదాలు కలసి ఒక పదంగా మారడం సమాసం. స్వతంత్రంగా అర్థం ఇవ్వగలగడం సమర్థవంతం. సమాసాల అర్థాలను విగ్రహవాక్యాల ద్వారా సాధించడం నియతంగా వస్తున్న వ్యాకరణ సంప్రదాయం.

**సమాస విభజన :**

సమసించిన పదాల వ్యుత్పత్తిని బట్టి సమాసాలను చిన్నయసూరి మూడురకాలుగా విభజించాడు. ( బాలవ్యాకరణం. సమాస 2)

1. సాంస్కృతిక సమాసం: ఇది సిద్ధ సమాసం సాధ్య సమాసం అని రెండు రకాలు . కేవల సంస్కృత పదాలతో ఏర్పడే సమాసాలను సిద్ధ సమాసాలు తత్సమాలతో ఏర్పడే సమాసాలు సాధ్య సమాసాలు.
2. ఆచ్ఛిక సమాసం
3. మిశ్ర సమాసం

**ఆచ్ఛిక సమాసము :**

తద్భవ, దేశ్య పదాలు కలిసి ఆచ్ఛిక సమాసాలు ఏర్పడతాయి.

వాటి నిర్మాణం దేశ్య+ దేశ్య , దేశ్య+ తద్భవ , తద్భవ +దేశ్య, తద్భవ+ తద్భవ రూపాలలో ఉంటాయి.

**దేశ్య+ దేశ్య**

తాటి మాను

చింత మాను

చవుట కుంటలు

ఇరికి పొద (ii–62)

ఎల్లరాళ్లు (v–169)

నిలువ రాళ్లు (iii–33)

తెల్ల పోరవలు (ii–62)

జంబ్బిమాకు (II–3)

కోట పని (ii–160)

కొండల భావులు (ii–6)

యెరుకవ్రాలు (II–2)

**దేశ్య + తద్భవ**

పెద్ద దివసము (ii–12)

దేవళము(ii–10)

**మిశ్ర సమాసాలు:**

మిశ్ర సమాసాలు నాలుగు రకాలు

**అన్యదేశ్యం + తత్సమం**

కౌలు+ ఆచారం V–221

**తత్సమం+ దేశ్యం**

శాసనం+ రాయి

గ్రామ+ చెరువు (v–166)

గ్రామ+ కట్టడి

గర్భ+గుడి

యుద్ధ+ కొలుములు (v–169)

చెరువు +గర్భం iv–173

**తద్భవం+తత్సమం**

చెతుర+ దిక్కులు (II–3)

**దేశ్యం+ తత్సమం**

మేపు + నిమిత్తం

కొంత +భూమి

ఏమి+ నిమిత్తం

అర్థం ఆధారంగా సమాసాన్ని మూడు రకాలుగా విభజించవచ్చు

1. తత్పురుష, కర్మధారయం, ద్విగువు
2. బహువ్రీహి
3. ద్వంద్వం

**1.తత్పురుష:**

ఇది ఉత్తరపదార్థ ప్రధానం కలిగింది. దీనిలో రెండు రకాలు ఉన్నాయి ఒకటి ద్వితియాది విభక్తి ప్రత్యయాలతోకూడిన పూర్వపదం ఉత్తర పదంతో సమవసించినప్పుడు ఏర్పడే సమాసం తత్పురుష. రెండు విశేషణ విశేష్యములకు అయ్యే సమాసం కర్మధారయము.

**తత్పురుష:**

గ్రామ నెత్తము (iii-62)

దేవుని ప్రతిష్ఠ (iv-32)

**కర్మధారయం:**

ఇరికి పొద (iii-39)

కొంత భూమి (ii-160)

కొన్ని గోవులు ( ii-160)

**2. ద్విగు సమాసం**:

సంఖ్యావాచకం పూర్వపదంగా ఉన్న కర్మధారయసమాసాన్ని ద్విగుసమాసం అంటారు.

ఒొక చెరువు

రెండామడలు

మూడునెలలు

మూడుతావులు

నాల్గు నూరులు

**3.బహువ్రీహి:**

అన్య పదార్థ ప్రదానంగాగల సమాసమును బహువ్రీహి అంటారు. ఇది తెలుగులో అరుదుగా ఉంటుంది.కడప జిల్లా కైఫియత్తులలో బహువ్రీహి రూపాలు లేవు.

**4.ద్వంద్వ సమాసం :**

సమాసంలోని రెండు పదాల అర్థాలు ప్రధానంగా కలిగినది ద్వంద్వ సమాసం. ఇది బహువచన ప్రత్యయాన్ని కలిగి ఉంటుంది.

అన్నతమ్ములు

పిన్నాపెద్దలు

పసుపు కుంకుమలు

తల్లితండ్రులు

**నుడికారాలు:**

లెఖ్కపక్కాలు

రేయి పగలు

రాత్రిపగుళ్లు

★★★

# అధ్యాయం-6

## 6.0.రూప విజ్ఞానం

## 6.1.నామ విజ్ఞానం (Noun Morphology)

తెలుగులో నామాలను వాటి ప్రాతిపదికల నిర్మాణ పద్ధతులను బట్టి దేశ్యాలు, అన్యదేశ్యాలు (ఆదానాలు) అని రెండు రకాలుగా విభజించవచ్చు. దేశ్య నామ ప్రాతిపదికలను "సహజ నామ ప్రాతిపదికలు (primary nouns), నిష్పన్న నామ ప్రాతిపదికలు (derived nouns)అని రెండురకాలుగా వర్గీకరించవచ్చు. సహజ నామాలలో ధాతువును, ప్రత్యయాలను ప్రత్యేకంగా విశ్లేషించదానికి వీలు ఉండదు. క్రియా ధాతువులకు గానీ, నామ ప్రాతిపదికలకు గానీ కొన్ని ప్రత్యయాలు చేరితే ఏర్పడే వాటిని నిష్పన్న నామాలు అంటారు. వీటినే సంశ్లిష్ట ప్రాతిపదికలు అని కూడా అంటారు. ఇవి రెండు రకాలు వీటిని కృదంతాలు, తద్ధితాలు అని కూడా అంటారు." (రామాంజనేయులు.1993:114) కడపజిల్లా కైఫియత్తుల భాషలో నామప్రాతిపదికలు కింది విధంగా ఉన్నాయి.

### 6.1.1.సహజ నామ ప్రాతిపదికలు (primary nouns):

సహజ నామ ప్రాతిపదికలకు లింగ బోధక ప్రత్యయాలు చేరవు. వీటి ప్రాతిపదికలే ప్రథమాంతాలుగా వస్తాయి. అయితే కొన్ని సహజ నామ ప్రాతిపదికల్లో లింగబోధక ప్రత్యయాలు చేరి ఉంటాయి.

**(అ). లింగ బోధక ప్రత్యయాలు చేరని నామప్రాతిపదికలు**

**మహద్వాచకాలు (masculine):**

అన్న ( I–14)

మామ (I– 19)

అయ్య (ii–33)

అప్ప (ii–43)

తాత (v–246)

**మహతీ వాచకాలు (Feminine):**

అమ్మ ( I– 39,III– 73.)

అత్త( I– 39, II–60.)

అక్క (iii–66)

**అమహద్వాచకాలు (Neuter)**

యిల్లు ( I– 11,III–114)

యెద్దు (I– 19,III–113)

కోట ( I–3)

గోడ ( I–24)

తోట (I–24)

బావి (I–15,V–85)

**(ఆ) లింగబోధక ప్రత్యయాలు చేరిన ప్రాతిపదికలు.**

మహద్వాచకాలు (masculine)

నామ ప్రాతిపదిక + లింగ ప్రత్యయం

తమ్ము–డు (I–10,II–74)

అల్లు–డు (I–11)

మహతీవాచకాలు

చెల్లెలు (ii–6)

కోడలు(ii–6)

మరదలు(iv–3)

## 6.1.2.నిష్పాదక ప్రాతిపదికలు : ( Derived nouns)

### i.కృదంతాలు:

క్రియాధాతువులమీద చేరి నిష్పన్న నామాలు ఏర్పడటానికి కారణమయ్యే ప్రత్యయాలు కింది విధంగా ఉంటాయి.ఆ విధంగా చేరిన రూపాలను కృదంతాలు అని అంటారు.క్రియా ధాతువుకు 'కృత్' ప్రత్యయం చేరడం వల్ల ఏర్పడే ప్రాతిపదికల్ని కృదంతాలు అని వ్యాకరణ సంప్రదాయం.క్రియా ధాతువులకు కొన్ని ప్రత్యయాలు చేరడం వల్ల కొన్ని మార్పులు కనిపిస్తాయి.

–అ:

కాయు–అ = కాయ ( V–1)

–అడ:

కట్టు–అడ = కట్టడ (I–65,II–70)

– అడి:

కట్టు+అడి = కట్టడి (I- 65)

నడు+అక= నడక ( ii–168)

–అకము:

అమ్ము+అకము = అమ్మకము(II–16 )

నమ్ము+అకము – నమ్మకము (I–250)

–అని

తెలియు+ అని= తెలియని(II–6)

చేయు+ అని= చేయని (II–66)

కూడు+ అని = కూడని (II–65)

–అమి

లే + అమి= లేమి (III–116)

–ఇ:

నొప్పు + ఇ = నొప్పిII–65

వుండు+ఇ= వుండి (I–160,II–65)

వ్రాయి+ఇ – వ్రాయి (I–12)

–ఇన :

తక్కు+ఇన = తక్కిన(I–157)

తెచ్చు+ ఇన= తెచ్చిన (II–73)

అడుగు+ ఇన= అడిగిన (II–65)

యిచ్చు+ ఇన= యిచ్చిన (II–65)

చేయించు+ఇన = చేయించినI–2

–ఇక :

వాడు+ఇక = వాడిక (I–15)

కోరు+ఇక = కోరిక (I–16,)

యేలు+ఇక= యేలిక (II–120)

పోలు + ఇక= పోలిక (II–15)

–ఇమి :

కలుగు+ఇమి= కలిమి (I–271)

–ఇంపు

పట్టు + ఇంపు = పట్టింపు(I–134)

–ఉ :

అంట+ఉ= అంటు (I–14)

–ఎది :

దోచె+ఎది = దోచెది II–38

–ఎను :

యిచ్చు+ఎను=యిచ్చెను (I–2,II–73)

వుండు+ఎను= వుండెను (I–3,II–65)

పొందు+ఎను = పొందెను (I–14,II–73)

చేరు+ఎను = చేరెను (v–173)

–ఓటు :

పొడుచు+ఓటు= పోటు (I–16)

–క:

యెరుగు+క = యెరుక (I–81,III–111)

పోవు+క = పొక (I– 88)

–కువ:

తగ్గు+కువ = తక్కువ (I–74,III–14)

–ట:

వండు+ట = వంట (I–11)

పండు+ట= పంట (I–4)

మండు+ట = మంట (I–22)

అను + ట = అనుట( II–22)

కూడు+ ట= కూడుట(II–24)

ఆడు+ ట =ఆడుట (II–24)

–పాటు

యేరు + పాటు= యేర్పాటు ( iii–78)

–పు:

నిలుచు+ప= నిలుపు (I–118,II–79)

నేర్చు+పు =నేర్పు (I–43, III–64)

అలయు+పు = అలుపు (ii–16)

–వు:

కొలుచు+వు = కొలువు (I–8)

చచ్చు+వు= చావు (I–2)

నిలుచు+వు = నిలువు (I–26)

–వలి:

కాచు+వలి = కావలి (I–68)

–బడి:

ఏలు+బడి = ఏలుబడి (I–222, III–112)

**ii.తద్ధితాంతాలు**:

కొన్నిప్రత్యేకార్థాలలో నామ ప్రాతిపదికలకు తద్ధిత ప్రత్యయాలు చేరడం వల్ల ఏర్పడే నామాలు తద్ధితాంతాలు.

–కాండ్రు:

గుత్త+కాండ్రు= గుత్త గాండ్రు (i–11)

–ఇద:

తప్పు+ఇదము =తప్పిదము (ii–6)

– ఇంపు:

గుర్తు+ ఇంపు= గుర్తింపు (ii–12)

–దారు:

సలహా+ దారు= సలహాదారు (iii–4)

లబ్ధి+ దారు= లబ్దిదారు(iii–54)

అమలు+దారు – అమలుదారు (I–240, II–64)

–రికము:

రెడ్డి+ రికము = రెడ్డిరికము (iv–34)

చుట్టము+ రికము= చుట్టరికము(iv–34)

–వారు:

అంచులు+వారు – అంచులవారు(v–12)

పసుపులు +వారు–పసుపులవారు(i–190)

## 6.2.ఆన్యదేశ్యాలు:

ఒక భాషలోని పదాలను దేశ్యం అన్యదేశ్యం అని రెండు విదాలుగా విభజిస్తారు. మూలభాషా మాతృకలవి దేశ్యాలు. ఇతరభాషలనుంచి ఆదానాలుగా వచ్చినవి అన్యదేశ్యాలు అని ఆదునికభాషాశాస్త్రాన్ని అనుసరించి వర్గీకరణ. తెలుగులోకి సంస్కృతం, పరిష్యన్, అరబ్బీ మొదలైన భాషలనుంచి కొన్ని పదాలు వచ్చి చేరాయి. సంస్కృతం నుంచి వచ్చి చేరిన పదాలను వాటి వ్యాకరణరూపం ఆధారంగా వాటిని తత్సమాలు , తద్భవాలు అని, ఇతర భషలనుంచి వచ్చి చేరిన పదాలను అన్య దేశ్యాలు అని సంప్రదాయ వ్యాకరణంలో చెప్పారు.

### i తత్సమాలు

సంస్కృత ప్రాతిపదికలకు తెలుగు లింగబోధక ప్రత్యయాలు చేరి తత్సమాలు ఏర్పడ్డాయి. ఈ తత్సమాలలో సంస్కృత ప్రాతిపదికలో ఎటువంటి మార్పులు పొందక తెలుగు ప్రత్యయాలు చేరుతాయి. కైఫియత్తుల భాషలో తత్సమ పద స్వరూపం కింది విధంగా కనిపిస్తుంది.

**(అ) మహాద్వాచకాలు:**

సంస్కృతంలోని అకారాంత పుంలింగ ప్రాతిపదికలు తెలుగులో మహాద్వచకాలై –ండు/డు అనే లింగబోధక ప్రత్యయాల్ని పొందుతాయి. దీనినే బాలవ్యాకరణంలో

“పుంలింగబయి మహద్వాచకంబయిన నామంబు తుది యత్వంబునకుత్వంబగు” “పులింగమగు మహద్వచకమునకు డుజ్ఞగు” (బాల.తత్సమ:21,22) అని సూత్రీకరణ.

కుమార+డు = కుమారుడు (I–7,II–66)

ఆశ్రిత+డు= ఆశ్రితుడు (I–16)

పండిత+డు = పండితుడు (I–114,II–65)

సంస్కృత ఇకారాంత పుంలింగ ప్రాతిపదికలు తత్సమాలైనప్పుడు ఎటువంటి మార్పులు జరగవు. లింగబోధక ప్రత్యయాలు చేరవు.

పతి (I–28)

హరి (II–49)

ముని (I–3)

సంస్కృత ఉకారాంత పుంలింగ ప్రాతిపదికలు తత్సమాలైనప్పుడు –వు ప్రత్యయం చేరుతుంది.

గురు+వు =గురువు (I–10)

ప్రభు+వు = ప్రభువు (I–63)

శిశు+ వు = శిశువు (II–57)

**(ఆ) మహతీ వాచకాలు:**

సంస్కృతంలోని ఆకారాంత, ఈకారాంత స్త్రీలింగ ప్రాతిపదికలు తత్సమాలైనపుడు దీర్ఘాచ్చులు హ్రస్వాచ్చులుగా మారుతాయి. ఏ లింగ బోధక ప్రత్యయాలు చేరవు.

భార్యా >భార్య ( I–58)

లక్ష్మీ >లక్ష్మి (I–151)

**(ఇ) అమహద్వాచకాలు:**

అకారాంతాలు:

అకారాంత సంస్కృత ప్రాతిపదికలు ఏ లింగంలో ఉన్నా తెలుగులో అమహద్వచకాలను తెలిపేటప్పుడు వాటికి –ంబు/–ము/ ప్రత్యయాలు చేరుతాయి.. –

ము ప్రత్యయం స్థానంలో –0 రాయడం --- శతాబ్దం నుంచి కనిపిస్తుంది. కైఫియత్తుల భాష లో –ము కారాంత రూపాలు , –0 ప్రత్యయం చేరిన రెండూ రూపాలు కనిపిస్తున్నాయి

ధన+ము= ధనము (I–216)

కాల+ము= కాలము (I–91)

ఖండ+ము = ఖండము (I–25)

దేహ+ము = దేహము (I–82)

న్యాయ+ము = న్యాయము (I–216)

ప్రభుత్వ+ము = ప్రభుత్వము(I–23)

ధాన్య+ము = ధాన్యము (I–127)

శిథిల+ము = శిథిలము (I–23)

యుద్ధ+ము= యుద్ధము (I–10)

**(ఉ) ఇకారాంతాలు:**

ఇకారాంత సంస్కృత ప్రాతిపదికలు తెలుగులో మహతీతర అమహద్వచకాలుగా ఉన్నప్పుడు ఎలాంటి మార్పులు జరగవు(రామాంజనేయులు.1993:120)

నీతిI–87

భక్తి (I–153)

**(ఊ) ఉకారాంతాలు:**

ఉకారాంత సంస్కృత ప్రాతిపదికలు తెలుగులో మహతీతర అమహద్వాచకాలు అయినప్పుడు ‘–వు’ ప్రత్యయం చేరుతుంది.

దేను+వు = దేనువు (II–117)

మృత్యు+వు =మృత్యువు (I–112)

హేతు+వు = హేతువు (I–66)

పశు+వు = పశువు (I–15)

**ఓ కారాంతాలు:**

ఓకారాంత 'గో' శబ్దానికి తత్సమంలో 'వు' ప్రత్యయం చేరుతుంది.

గో+వు = గోవు (I-59)

**నకారాంతాలు:**

'న'కారాంత పుంలింగ ప్రాతిపదికల చివరి హల్లు లోపిస్తుంది.

ఉదా: బ్రహ్మన్ >బ్రహ్మ (I-3)

రాజన్ >రాజు (I-2)

సంస్కృత హలంత నపుంసకలింగ ప్రాతిపదికలు:

'మనస్' మొదలైన నపుంసక లింగ ప్రాతిపదికల చివర సకారం మీద ద్విత్వం, ఉత్వం చేరుతాయి. ఇవి చేరకపోతే ఆ సకారం లోపించి –ము /–ంబుఅనే ప్రత్యయం చేరుతుంది. కైఫియత్తుల భాషలో ఉత్వం చేరి, ద్విత్వం వచ్చిన రూపాలు కనిపిస్తున్నాయి.

ఉదా:

మనస్ – మనస్సు (I-21)

**ii. తద్భవాలు**

సంస్కృత ప్రాతిపదికలలో కొన్ని ధ్వని పరమైన మార్పులు కలగగా ఏర్పడిన నామాలు తద్భవాలు అని వ్యాకరణ సంప్రదాయం. మూల రూపాల్లో పదాది, పదమధ్య, పదాంత స్వరాల్లోనూ, వ్యంజనాలలోనూ ఉచ్చారణ సౌలభ్యంకోసం ధ్వనిమార్పులు జరిగి తద్భవాలు ఏర్పడతాయి. వర్ణలోప, వర్ణాగమ, వర్ణవ్యత్యయాదుల వల్ల కూడా తద్భవాలు ఏర్పడతాయి. (దొణప్ప, 1987:161-162).

సంస్కృత నామ ప్రాతిపదికల నుండి ఏర్పడిన తద్భవాలు.

| సంస్కృతము | తెలుగు |
|---|---|
| మాతంగ | మాదిగ (i-111) |
| నేత్ర | నెత్తము (I-65) |

| | |
|---|---|
| నిజ | నిజము (II–13) |
| క్రోశ | క్రోసు(II–11) |
| హేమలంబిన్ | హేవిశంబి(I–24) |
| హేలిత | యేలిదము (III–73) |
| పరిధి | పరిది (III–12) |
| కీర్తి | కీరితి(I–I12) |
| పాదిక | పాతిక (V–234) |

**iii. ఉరుదు పదాలు:**

అదాలతు: <ఉ. అదాలత్(iii–280)

ఖరారు: <ఉ. ఖరార్

ఫిర్యాదు:< ఉ. ఫిర్యాద్(v–101)

తాకీదు : <ఉ. తాకీద్(iii–92)

జప్తు : <ఉ . ఝప్తు(v–164)

ఇనాం:<ఉ.ఇనామ్(iii–1)

దౌలతు :<ఉ. దౌలత్

ఆమీలు : <ఉ. ఆమీల్(v–114)

తహశీలు : <ఉ. తహశీల్(iii–282)

కిర్దు : <ఉ. కిర్ ద్(iii–281)

సిబ్బందీ:<ఉ. సిఫ్ బందీ

ఇజరా : <ఉ. ఇజారహ్

ఇలాకా : <ఉ. ఇలాకా

దివాను : <ఉ. దివాన్ (iii–91)

రుమాలు : <ఉ. రుమాల్(v–156)

మొకరరు: <ఉ. మొకరర్(iii–1)

పౌజు : <ఉ. ఫౌజు

కసుబా : <ఉ . కస్ బా(iii–92)

అఖీకతి: <ఉ. హకీకతు(iii–92)

అగాదు:ముందు రూకలు

అదాలతు: (న్యాయము)<ఉ. అదాలత్(iii–1)

అర్జి: (మనవి పత్రము)<ఉ . అర్జీ (II–39)

అసలు: (Original) <ఉ. అస్ల్

ఆవర్జా: (దినవహి)<ఉ. ఆవర్జా

ఇరుసాలు లేదా ఇర్సాలు: (దివాణపు రూకలును అంపించడము)<ఉ. ఇర్ సాల్

ఇలాకా లేదా యిలాఖా: (సంబంధము, అధికారములో చేరిన ప్రదేశము)<ఉ. ఇలాకా

ఉరపు: (Otherwise called)<ఉ. ఉర్ఫ(v–164)

ఉలుఫా : (బహుమానము)<ఉ. ఉలుఫ్

**iv. పర్షియన్ పదాలు:**

జమిందారు : <ప. జమిందార్

జమానా : <ప. జమానా

దాఖలా : <ప. దాఖలా (iii–11)

జాగిర్దారు: <ప. జాగిర్ ద్దార్ (v–164)

v.**అరబిక్ పదాలు:**

మకాం: <అ. మకాం

ఆఖరు : <అ. ఆఖిర్ (iii–92)

తారీకు: <అ. తారీఖ్(ii–55)

**vi.హిందుస్తానీ పదాలు:**

సదరహి (సదరు): (పైన ఉదహరించబడ్డ)<హి. (V–73)

సన్నదు: (తాకీదు, ఆజ్ఞాపత్రిక) <హి. సన్నద్.V–96

సమతు: (తాలూకాలో ఒక భాగము)<హి.

సముద్దారుడు: (సమతు అధికారి) <హి.

సర్కారు:(The Government) <హి

సర్కార్. (V–16)

సాహెబు:((Master)<హి.(V–61)

సుబా:(రాజ్యము)<హి.(V–59)

vii.**మరాఠి పదాలు :**

ఆసరా (II–108):<మ. ఆసరో

ఉజాడు(ii–12): <మ. ఉజాడ్ బేచిరాకు(ii–12):<మ.

భేరీజు(III–1): <మ

కచేరి (ii–7)

**viii.ఒడిశ పదాలు:**

పాత్రుడు: <ఒ.పాత్రో(i–23)

భోగట్టా:<ఒ.భోగవాటా(i–12)

**ix.తమిళ పదాలు:**

పెరుమాళ్లరాజు గారుIV–23

### 6.1.3.లింగం (Gender):

తెలుగులో లింగ బోధకత నామం (Noun)అర్థాన్ని ఆశ్రయించి ఉంటుంది. సంస్కృతంలో శబ్ద రూపాన్ని బట్టి లింగబోధకత ఉంటుంది. వ్యాకరణాన్ని అనుసరించి తెలుగులో నామాలు మహద్వాచకాలు, మహతీవాచకాలు , అమహద్వాచకాలు అని మూడు తరగతులు. దేశ్యపదాల్లో ఎక్కువ భాగం ప్రాతిపదికలే లింగబోధకతను కలిగి ఉంటాయి. ఈ దృష్టితో చూస్తే లింగబోధక ప్రత్యయాన్ని గ్రహించని నామాలు, లింగబోధక ప్రత్యయాన్ని గ్రహించిన నామాలు అని రెండు రకాలుగా గుర్తించవచ్చు.

**i. లింగబోధక ప్రత్యయాలు గ్రహించని రూపాలు:**

**మహద్వాచకాలు**

అన్న (I–79)
అప్ప (ii–98)
అయ్య (ii–83)
తాత (v–246)
పెనిమిటి (iii–88)
మామ(ii–8)

**మహతీవాచకాలు (Feminine)**

అక్క (ii–23)
అమ్మ (ii–56)
అత్త (ii–09)

**ఆమహద్వాచకాలు**

యెద్దు (I–68)
ఆవు(iv–24)
గొర్రె (vi–161)
గోద (I–24)

యిల్లు(I–10)
చెట్లు (iii–56)
మాకులు(iii–56)

**ii. లింగబోధక ప్రత్యయాలు గ్రహించిన రూపాలు**

**మహద్వాచకాలు (Masculine)**

–డు

కొమారుడు (I–17)
తమ్ముడు (I–9)
అల్లుడు (I–11)
మనుమడు

**మహతీవాచకాలు:**

కొడలు (iii–23)
చెల్లెలు

**అమహద్వాచకాలు**

–ము:

కుంచము(iii–65)
చుట్టము(iii–67)
కైఫియత్తుల భాషలో ఈ కింది నామాలు పుంలింగ బోధకాలుగా కనబడుతున్నాయి.
–రాయుడు: అప్పాజీ రాయుడు (I–55)
సుబ్బారాయుడు (I–14)
కొండలరాయుడు (I–112)
–నాయుడు: భూమానాయుడు (I–3)
బుచ్చినాయుడు (I–161)
తిమ్మానాయుడు (I–13)

–అప్ప:

–అయ్య: అప్పయ్య (ii–83)

తిమ్మయ్య (ii–69)

– అన్న : వాబన్న (ii–69)

కింది నామాలు స్త్రీలింగ బోధకాలుగా కనబడుతున్నాయి.

గంగమ్మ ( ii–78)

పోలేరమ్మ ( ii–78)

మాతమ్మ ( ii–60)

తిరుమలమ్మ (ii–80)

**అక్క:**

కైఫియత్తుల్లో వ్యక్తి నామాలు –అన్న, –అయ్య, –అప్ప చేర్చడం వలన మహద్వాచకాలుగానూ, –అమ్మ, –అవ్వ మొదలైనవి చేర్చడం వల్ల మహతీవాచకాలుగానూ గుర్తించబడుతున్నాయి.

పర్సో–అరబిక్ ఆదాన పదాల్లో మహద్వాచకం గా – డు ప్రత్యయం కనిపిస్తుంది.

ఆలముఖానుడు ( ii=16)

## 6.1.4.వచనం (Number)

తెలుగులో వచనం రెండు రకాలు. ఒకటి ఏకవచనం, రెండు బహువచనం. ఏకవచన సూచక ప్రత్యయాలు ప్రత్యేకంగా ఏమీలేవు. బహువచనంలో /–లు,/–ళ్లు/–0డ్లు/–డ్రు అనే ప్రత్యయాలు చేరతాయి.

## 6.1.4.1.బహువచనప్రత్యయం :

కైఫియత్తులలో –లు/–ళ్లు/–0డ్లు/–0డ్రు అనేవి బహువచనప్రత్యయాలుగా కనిపిస్తున్నాయి.

–లు:

నామ ధాతువులన్నింటికి లింగభేదంతో సంబంధం లేకుండా బహువచనంలో "–లు" ప్రత్యయం వస్తుంది. –లు చేరినప్పుడు ప్రాతిపదికలోనూ, ప్రత్యయాలలోనూ కొన్ని మార్పులు జరుగుతాయి. అవి:

(i) –అ, –ఉ, –ఎ వర్ణాలతో అంతమయ్యే ప్రాతిపదికలకు బహువచన ప్రత్యయం '–లు' చేరినప్పుడు ఎలాంటి మార్పులు ఉండవు .

–అ

కొండ+లు = కొండలు (I–97)

కాయ+లు = కాయలు (I–36)

దొంగ+లు = దొంగలు (I–244)

దొర+లు = దొరలు (I–119)

బండ+లు = బండలు (I–74)

కొర్ర+లు = కొర్రలు (I–98)

రూక+లు = రూకలు (I–69)

కమ్మ+లు = కమ్మలు (I–60)

–ఉ:

హద్దు+లు = హద్దులు (I–104)

దినుసు+లు = దినుసులు (I–37, II–69)

రోజు+లు = రోజులు (I–111, II–87)

ప్రభువు+లు = ప్రభువులు (I–65)

యెద్దు+లు = యెద్దులు (I–69)

నూగు+లు = నూగులు (I–37)

గోవు+లు = గోవులు (I–59)

బంధువు+లు = బంధువులు (I–103)

–ఎ:

పల్లె+లు = పల్లెలు (I–9)

కొమార్తె+ లు = కొమార్తెలు (IV–202)

(ii) ఇ వర్ణంతో అంతమయ్యే ప్రాతిపదికలకు బహువచన ప్రత్యయం –లు పరమైనప్పుడు ఇత్వం ఉత్వంగా మారుతుంది ("ఇత్తునకు బహువచనంబు పరంబగునపుడు ఉత్వంబగు"(బాల.వ్యా.తత్సమ:45)

ఉదా:

నది+లు = నదులు (I–154)

కోతి+లు = కోతులు (I–137)

బావి+లు = బావులు (I–244)

నియోగి+లు = నియోగులు (I–111)

–లు ప్రత్యయం పరమైనపుడు పురుషవాచక ప్రత్యయం –డు లోపిస్తుంది.

ఉదా:

బ్రాహ్మణుడు+లు = బ్రాహ్మణులు (I–59)

iv –లు ప్రత్యయం పరమైనపుడు '–ము' వర్ణకం లోపించి పూర్వ హ్రస్వ అకారానికి దీర్ఘం వస్తుంది. ఈ వ్యాకరణ కార్యం వికల్పంగా కనిపిస్తుంది.

కుంచము+లు = కుంచాలు

మంచము+లు = మంచాలు

దేశము+లు = దేశాలు

దినము+లు = దినాలు

విన్నపము+లు=విన్నపాలు

కరణము+లు= కరణాలు (ii–69)

**వికల్పరూపాలు :**

దినము+లు = దినములు (I–3)

కట్నము+లు = కట్నములు (I–60)

కరణము+లు = కరణములు (I–112)

కాపురము+లు = కాపురములు (I–64)

v. బహువచన ప్రత్యయం –లు పరమైనపుడుప్రాతిపదికాంత అక్షరానికి లోపం వచ్చిన రూపాలున్నాయి.

చేను+లు = చేలు (I–19)

వేయు+లు = వేలు (I–161)

వ్రాయి+లు = వ్రాలు (I–40)

vi. అద్విరుక్తమై ఉకారాంతమైన డ,ర, ల లకు బహువచన ప్రత్యయం పరమైనపుడు ళ కారం ఆదేశంగా వచ్చిన రూపాలు అంతటా ఉన్నాయి.

ఉదా:

వాడు+లు = వాళ్లు (iii–19)

తమ్ముడు+లు = తమ్ముళ్లు(iii–10)

కుమారుడు +లు= కుమాళ్లు(iv–8)

పాలెగాడు+ లు = పాలెగాళ్లు(iii–97)

నీరు+లు=నీళ్లు(ii–11)

వేలు+లు =వేళ్లు(ii–11)

మడులు+లు = మళ్లు (I–37)

నకలు+లు = నకళ్లు (I–59)

vii. అద్విరుక్త డ కారానికి ళ కారం రాని సందర్భంలో 'వాడు' వీడు; మొదలైన సర్వనామాలకు '–0డ్' ఆదేశంగా వచ్చిన రూపాలు కనిపిస్తున్నాయి.

వాడు+లు = వాండ్లు (I–5)

వీడు+లు = వీండ్లు (I–4)

గొల్లవాడు+లు =గొల్లవాండ్లు (III–162)

కమ్మవాడు+లు =కమ్మవాండ్లు(III–177)

యేడు+లు = ఏండ్లు (II–114)

viii. ద్విరుక్త లకారానికి –లు పరమైనపుడు '–0డ్' ఆదేశంగా వచ్చిన రూపాలు ఉన్నాయి.

యిల్లు+లు = యిండ్లు (I–37)

- 0డ్రు తొంమండ్రు (vii–174),
- పెక్కండ్రు ( vii–173)వంటి రూపాలు కూడా ఉన్నాయి.

ix. సర్వనామ బహువచన రూపాలు:

–ము/–రు

–ము:

**1. ఉత్తమపురుష:**

మే–ము (IV–196,I–2)

మనము ( ii–10)

**2. అత్మార్థక సర్వనామం:**

తాము (I–54)

**3. –రు:**

.మనుష్య వాచక సర్వనామాలకి, మనుష్య సంఖ్యావాచక రూపాలకు బహువచన ప్రత్యయం '–రు' వస్తుంది.

| | |
|---|---|
| వారు (I–7) | వీరు (I–8) |
| కొందరు (I–31) | ఇద్దరు (I –2) |

**4. నిత్య బహువచన రూపాలు**

అందరు( II–13)

కొందరు (I–15,III–162)

వడ్లు/వొడ్లు (I–130)

కందులు(I–140)

మినుములు(ii–10)

రాగులు(i–140)

**5. నిత్యేక వచనరూపాలు :**

అక్కడI–3 యిక్కడI–7

యిచ్చటI–2

### 6.1.5. మాన్యత( Honour):

లింగం, వచనం వలే మాన్యత ను అంటే గౌరవాన్ని సూచించే వాచకం కూడా నామవాచకానికి చేరుతుంది. ఇది ఆధునిక భాషలో ఎక్కువ ప్రయోగంలో ఉంటుంది. మాన్యతా వాచక ప్రత్యయాలుగా –గారు, –వారు కైఫియతుల భాషలో కనిపిస్తున్నాయి.

కొండయ గారు (iv–9)

కాళయ గారు (iv – 9)

మట్లరాజు వారు (IV–24)

రాయలవారు (i–33)

నాయణి వారు (i–33)

### 6.1.6.విభక్తి (Case):

"నామ ప్రాతిపదికలపై చేరే ప్రత్యయాలను నామ విభక్తి ప్రత్యయాలని వ్యవహరిస్తారు. ఇవి నామ ప్రాతిపదికలకు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా (ఔప విభక్తి ప్రత్యయాలు చేరిన తర్వాత) కాని చేరడం వల్ల ద్వితీయాది విభక్తి రూపాలు ఏర్పడతాయి. తెలుగులోని పదాలను ద్వితీయాది విభక్త్యంగ స్వరూపాన్ని బట్టి ఔపవిభక్తికాలు అనౌపవిభక్తికాలు అని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.

### 6.1.7.ఔపవిభక్తాలు (Inflexional increments)

నామ ప్రాతిపదికలకు విభక్తి ప్రత్యయాలకు మధ్య కొన్ని ప్రత్యయాలు చేరుతాయి. వీటినే ఔపవిభక్తికాలు అంటారు.సంప్రదాయ వ్యాకర్తలు –ఇ, –టి, –0టి, –తి అనే వాటిని ఔపవిభక్తిక ప్రత్యయాలుగా పేర్కొన్నారు.కడపకైఫియత్తుల భాషలో కనిపిస్తున్న ఉదాహరణలు:

1. నామాలపై '–ఇ' అనే ఔపవిభక్తిక ప్రత్యయం వస్తుంది.

ఊరు+ఇ+ని= ఊరిని (I–23)

వారు+ఇ +ని=వారిని (i–24)

గారు+ఇ + కి=గారికి(i–24)

అందరు+ఇ + ని= అందరిని(i–16)

2. కొన్ని నిర్దేశ వాచకాలపై '–ఇ' అనే ఔపవిభక్తిక ప్రత్యయం వస్తుంది.

ఇక్కడ+ఇ + కి= ఇక్కడికి (I–60)

అక్కడ+ ఇ + కి = అక్కడికి (I–60)

ఎక్కడ+ఇ + కి = ఎక్కడికి (I–62)

3. '–టి' ప్రత్యయం ఆదేశంగా వచ్చే రూపాలు.

యేరు+ టి+ కి = యేటికి(I–29)

కోనేరు+టి + కి = కోనేటిని (I–30)

వుండు+మి= వుంటిమి (I–57)

నూరు +కి = నూటికి(I–11)

మూడు+కి= ముటికిన్ని (I–111)

కొండవీడు +కి = కొండవీటికి(i–33)

– టి,–0టి ఆగమంగా వచ్చిన రూపాలు

అన్నింటికి (I–3) అన్నిటికి

కొన్నిటికి / కొన్నింటికి

నిన్నటికి (I–5)

అంత, ఇంత, ఎంత వంటి రూపాలకు –టి ఆగమంగా చేరుతుంది. 'ఇంత'కు మాత్రమే ఉదాహరణ కనపడుతుంది.

యింతటికి (I–10)

అప్పటికి , ఎప్పటికి

రాయి, నేయి, చేయి వంటి ఇకారాంత నామాలమీద 'తి' ఔపవిభక్తిక ప్రత్యయం ఆదేశంగా వస్తుంది.

ఉదా:–

నిలువరాతికి (I–5)

నేతికి(I–10)

చేతికి (I–11)

**అనౌప విభక్తి రూపాలు:**

**1. ప్రథమావిభక్తి**

తెలుగులో దేశ్యశబ్దాలకు ప్రథమావిభక్తిలో ఎలాంటి ప్రత్యయాలు చేరవు. తత్సమాలకు మాత్రం –డు, –ము, –వు,–లు అనే ప్రత్యయాలు ప్రథమలో చేరుతాయి.

కొమారుడు( i–4)

ధనము (i–12)

గరువు(ii–5)

ఆప్తులు(iii–44)

**2. ద్వితీయా విభక్తి '–ని, –ను'**

ద్వితీయావిభక్తి కర్మార్థంలో ప్రయోగంలో ఉంటుంది. ని, ను, అనేవి ద్వితీయా విభక్తిలో చేరే ప్రత్యయాలు.

–న్ని

అతనిని(iv –27)

తలారి వాన్ని(iii–15)

రాజ్యాన్ని(ii–23)

–ను:

ఆప్తులను (I–58)

మిత్రులను (I–23)

పాటను (I–23)

**తృతీయావిభక్తి :**

తృతీయావిభక్తిలో –చేత, –తో, అనే ప్రత్యయాలు చేరుతాయి.

–చేత:

గాలిచేత (I–115)

తురుష్కులచేత (I–36)

దోషంచేత (I–162)

హలీంఖానుచేత (I–115)

రావడంచేత (I–53)

–తో:

దండుతో (I–9)

యెద్దులతో (I–69)

ప్రభువుతో (I–69)

సహచరులతో (I–55)

సైన్యముతో (I–59)

రాజులతో (I–185)

పురోహితులతో (I–115)

గ్రామాదులతో (I–293)

ఫౌజుతో (I–261)

మ్యారగాండ్లతో (I–54)

**చతుర్థి విభక్తి :–**

చతుర్థి విభక్తిలో కొరకు, –కై, అనే ప్రత్యయాలు చేరుతాయి.

–కొరకు:

అయ్యెకొరకు (I–234)

విముక్తి కొరకు (vii–274)

సాగించేకొరకు (I–59)

–కై:

గ్రామానికై (I–111) రాజ్యానికై (I–56)

**పంచమీ విభక్తి :**

పంచమీ విభక్తి లో –నుంచి, –నుండి,–పట్టి, –వల్ల అనే ప్రత్యయాలు చేరుతాయి

–నుంచి:

నాటినుంచి(I–129)

కొండనుంచి (I–273)

చెర్వునుంచి (I–117)

తట్టునుంచి (I–10, II–21)

తిరుపతినుంచి (I–61)

పశ్చిమాన్నుంచి (I–61)

మందనుంచి (I–59)

–నుండి :

పడమర నుండి (I–25)

–పట్టి:

రాబట్టి (I–43)

కాబట్టి (I–120)

నలభయేండ్ల బట్టి (I–120)

–వల్ల :

రైతులవల్ల (v–98)

దోషమువల్ల (v–98)

**షష్ఠి విభక్తి:**

కైఫియత్తుల భాషలో షష్ఠి విభక్తికి –యొక్క, –కి, –కు అనే ప్రత్యయాలు చేరుతాయి

–యొక్క ప్రయోగం కైఫియత్తుల భాషలోఎక్కువగా కనిపిస్తుంది.

–యొక్క:

రాజుల యొక్క యేనుగ (I–62)

తమయొక్క (I–62)

తన యొక్క (I–61)

తండ్రియొక్క ( ii–209)

శాసనం యొక్క ( i–61)

–కి:

బుగ్గి మడికి (III–12)

చెప్పల్లికి (I–238)

చిట్టివేలికి (I–65)

చెర్వులోకి (I–50)

అద్దంకికి (I–16)

–కు:

ఆడంగులకు (I–111)

షహరుకు (I–11)

శిద్దవటానకు (I–11)

బ్రాహ్మణులకు (I–8)

అగ్రహారీకులకు (I–8)

ఆరగింపులకు (I–8)

**సప్తమీ విభక్తి:**

కైఫియత్తుల భాషలో సప్తమీ విభక్తి కి –అందు, –యందు, అందలి అనే ప్రత్యయాలు చేరుతాయి

–అందు:

నగరమందు (I–3)

నదీతీరమందు (I–61)

స్థలమందు (I–3)

సమీపమందు (I–85)

దివసమందు (I–120)

యుద్ధరంగమందు (I–II–115)

–యందు:

వీరియందు (I–164)

రాత్రివేళయందు (I–60)

భూమియందు (I–58)

గ్రామముయందు (I–119)

–అందలి:

దేశమందలి (I–228)

తీరమందలి (I–151)

రాజ్యమందలి (I–53)

ప్రదేశమందలి(i–244)

–న

కుంటకట్టించిన (ii–34)

–లోన

శీమలోన (ii–5)

గ్రామములోన(ii–5)

మందలలోన (iii–32)

–లో

కోటలో (i–54)

దినములలో

అమలులో

గ్రామములో

గ్రామంలో

### 6.1.7.సర్వనామాలు (pronouns):

వాక్యంలో నామవాచకాల పునరుక్తిని పరిహరించడానికి నామవాచకాలకి బదులు వాడే పదాలను సర్వనామాలు అంటారు. కైఫియత్తుల భాషలో సర్వనామాలను క్రిందివిధంగా వర్గీకరించవచ్చు.

1. పురుష వాచక సర్వనామాలు (Personal pronouns)
2. ఆత్మార్థక సర్వనామాలు (Reflexive pronouns)
3. నిర్దేశిక సర్వనామాలు (Demonstrative pronouns)
4. ప్రశ్నార్థక సర్వనామాలు (Interrogative pronouns)
5.అనిర్దిష్ట సర్వనామాలు (indefinite pronouns):

**1. పురుష వాచక సర్వనామాలు (Personal Pronouns):**

| పురుషవాచకసర్వనామాలు | ఏకవచనం: | బహువచనం: |
|---|---|---|
| (అ) ఉత్తమ పురుష | నేను(I-2,II-10,IV-6) నన్ను (I-2) | మేము(I-10) మనము (I-19) |
| (ఆ)మధ్యమపురుష: | నీవు(I-6) నిన్ను (I-11) నీ (IV-8) | మీరు (I-6) మిమ్ము (I-16) ,మీ |
| (ఇ) ప్రథమ పురుష:<br>1. మహద్వాచకం<br>2.మహతీవాచకం<br>3. మనుష్యేతర వాచకాలు | వాడు(ii-12)వాని(iv-5)<br>అతడు(iii-22). ఆయన (iv-5)<br>ఆమె, ఆయమ<br>అది (iv-7) ఇది | వారు (ii-16)<br>అవి , ఇవి |

**2.ఆత్మార్థక సర్వనామాలు(reflexive pronouns):**

| | |
|---|---|
| ఏకవచనం | బహువచనం |
| తాను (I-12) | తాము (I-3) |
| తన (I-4) | తమ (I-5) |

### 3.నిర్దేశక సర్వనామాలు (Demonstrative pronouns):

ఒక వ్యక్తిని కాని వస్తువును కాని నిర్దేశించి చెప్పడానికి ఉపయోగపడే సర్వనామాలను నిర్దేశక సర్వనామాలు అంటారు.

#### 1). ఏకవచనం.

అ) మహద్వాచకాలు: దీనికి ప్రయోగాలు ఇవ్వాలి.

| దూరం | సమీపం |
|---|---|
| వాడు (I–3,III–163) | వీడు (I–177) |
| అతడు(ii–60) | ఇతడు (ii–67) |
| ఆయన (I–187) | ఈయన(ii–67) |
| అతని (I–21,III–163) | యితన్ని (I–9) |
| వాని (III–167) | వీని (I–229) |

#### 2.బహువచనం

| | |
|---|---|
| వారు ( I–8,III–122) | వీరు (I–8) |
| | వీర్లు (I–6) |
| వాళ్లు( I–119) | |
| వారిని (I–16) | విరిని (I–229) |
| | వార్లను (I–16) |

#### (ఆ) మహతీ వాచకాలు:–

| దూరం | సమీపం |
|---|---|
| ఆది (I–2) | యిది (I–2) |
| దాని (I–26) | దీని (I–55) |
| వారి | వీరి |

**(ఇ) అమహద్వచకాలు:**

**(1) ఎకవచనం:**

| | |
|---|---|
| దూరం | సమీపం |
| అది ( I–2) | యిది (I–2) |
| దాని (I–26) | దీని (I–55) |

**(2) బహువచనం**

| | |
|---|---|
| అది | అవి |
| ఇది | ఇవి |

**4.ప్రశ్నార్థక సర్వనామాలు (Interrogative pronouns):**

ఇవి ఒక వ్యక్తిని కాని వస్తువును కాని ప్రశ్నించడాన్ని సూచించే సర్వనామాలు.

ఏకవచనం బహువచనం

**(అ) మహద్వాచకం**

| | |
|---|---|
| ఎవడు(iv–6) | ఎవరు (i–28), ఎవ్వరు (iii–122) |

**(ఆ) అమహద్వాచకం**

| | |
|---|---|
| ఏది (I–38) | ఏవి (i–72) |

**5.అనిర్దిష్ట సర్వనామాలు (indefinite pronouns):**

ఎవర్ని కాని, దేనిని కాని నిర్దేశించకుండా సూచించే సర్వనామాలను అనిర్దిష్ట సర్వనామాలు అంటారు.

ఏకవచనం

| | |
|---|---|
| మహద్వచకం: | అమహద్వాచకం |
| వొకడు(ii–6) | ఒకటి (ii–14) |

### 6.1.8.విశేషణాలు (Adjectives):

నామవాచకాల గుణ విశేషాలను తెలియజేసేవి విశేషణాలు. తెలుగులో ఉన్న విశేషణాలను వాటి నిర్మాణాన్ని బట్టి, వ్యాప్తిని బట్టి రెండు రకాలుగా చెప్పవచ్చు.

**1.సిద్ధ విశేషణాలు**

వీటి వ్యాప్తిని బట్టి ఇవి ఎనిమిది రకాలు

**(i) గుణవాచక విశేషణాలు:**

ఇవి గుణ, స్థాన, కాల, ఆకార, వర్ణ భేదాలతో అనేక రకాలుగా ఉంటాయి.

**స్థానం:**

వెనక దిక్కు(iv–12)

నడిమి మంట్టపము (iv–32)

లోపలి తట్టు (i–76)

చేను అంచున ( v–52)

నడిగడ్డ చేను (v–52)

మూల మడ చేను(v–53)

**కాలం:**

కొత్త మాన్యం(v–52)

వీరి దినములలో(iv –123)

**ఆకారం:**

పెద్ద చెరువు(iii–87)

చిన్న కాలువ(v–52)

పగిలిన కుండలు (iv–7)

దళసరి పెంకులు (iv–7)

**వర్ణం:**

నల్ల చెర్వు(v–46)

చౌటు మడి(v–47)

యెఱ్ర చేను(v–45)

నల్ల మడి (v–45)

తెల్లనాకుల కోన (v–55)

కంచు తలుపులు(iv–5)

**నిర్దేశవాచక విశేషణాలు (Demonstrative Adjectives)**

| దూరవర్తి | సమీపవర్తి: |
|---|---|
| ఆ సంగతులు (v–166) | యీ కొండ (I–12) |
| ఆ రెడ్డి (v–166) | యీ గ్రామం (I–44) |
| ఆ దినం (v–165) | యీ చెరువు (v–167) |
| ఆ కోట(iv–5) | యీ యిద్దరు (Iv–5) |
| ఆ తట్టు (iii–228) | |

**ప్రశ్నావాచక విశేషణాలు:**

| | |
|---|---|
| యెన్ని దినాలు (II–23) | యెవరు వారు (V–71) |
| యెక్కడ (V–71) ? | ఏమి గుర్తు (ii–130) |
| ఏన్ని విధాలు (v–130) | యేమి నిమిత్తం(v–166) |

**సంఖ్యావాచక విశేషణాలు ( numeral adjectives):**

రెండు గ్రామాలు (v–106)

యిద్దాము (iv–84)

మూడు పుట్లు (v–123)

నల్తుం మడి (నాలుగు తూముల మడి) (v–135)

అయిదు మార్లు (I–16)

ఆరు తూములు(v–113)

ఆరు ముంతలు (I–16)

ఆరుపుట్లు (I–193)

యేడు పుట్లు(v–115)

పద్దెనిమిది మూర (v–135)

తొమ్మిది మాడలు (v–109)

తొంభై మాడలు(v–134)

పది పాళ్లు(I–111)

యాభై యేండ్లు(v–112)

పదువక్క తూముడు (II–34)

**పరిమాణాత్మక విశేషణాలు (Quantiative Adjective)**

కొంతమంది(I–55)

కొంతభూమి. (I–28)

కొంతరాజ్యం.(I–28)

కొంత దూరము.(I–112)

కొంచ్చం వరి (iv–27)

**పరిగణనార్థక విశేషణాలు:**

కొందరు దొరలు (I–56)

అందరి తలలు కోశిరి(iv–140)

**అనిశ్చిత విశేషణాలు:**

అన్ని కార్యములున్ను (iii–32)

అన్ని స్థళములు (iii–11)

ఇన్ని దినములు (iv–126)

**సార్వనామిక విశేషణాలు:**

పురుషవాచక సర్వనామాలనుంచి ఏర్పడిన నామాలు విశేషణాలుగా పనిచేస్తాయి. వీటిని సార్వనామిక విశేషణాలు అంటారు.

వీరి పరిజనం (iii–123)

యితని భార్యలు(iii–124

అతని భార్య (iii–125)

వారి పౌంజు iii–124)

**2. నిష్పన్న విశేషణాలు (Derived Adjectives)**

1. నామిక విశేషణాలు (nominal adjectives)
2. సార్వనామిక విశేషణాలు (pronominal adjectives)
3. ధాతుజ విశేషణాలు ( verbal adjectives)

**నామిక విశేషణాలు (nominal adjectives):**

బ్రాహ్మణుని గృహం (ii–123)

ఇక్కడ నామం షష్ఠి విభక్తి రూపంలో ఉండి విశేషణంగా ఉంటుంది. దీనినే సంప్రదాయ వ్యాకర్తలు సంబంధం అని వ్యవహరించారు. నామా, క్రియా ధాతువులకు ప్రత్యయాలు చేరి నిష్పన్న విశేషణాలు ఏర్పడతాయి.

కంచు తలుపు (iv–5)

నల్ల నేల (iv–129)

ఎర్ర నేల (iv–129)

**సార్వనామిక విశేషణాలు :**

విశేషణాలమీద – వాడు/–ఆడు, – అది/–ది, –అవి/–వి మొదలైన అనుబంధాలు చేరి సార్వనామిక రూపాలేర్పడతాయి. ఇవి సర్వనామాలుగానూ, నామాలుగానూ పనిచేస్తాయి.

**సార్వనామిక విశేషణాలు:**

అగణ్యాలు:

| | |
|---|---|
| దూరం: | సమీపం : |
| అంతా (III–132, V–24) | యింత(I–58) |
| అన్నీ( ii–78) | ఇన్ని (ii–44) |

ప్రశ్నార్ధకం:

యెంతకు (I–108)

అనిర్ధిష్టం:

కొంత (II–22)

గణ్యాలు:

మనుష్య వాచకాలు:

| | |
|---|---|
| దూరం : | సమీపం |
| ఆయన (IV–24) | యీాయన (III–33) |
| అతని (IV–25) | |

అనిర్ధిష్టం:

కొందరు( I–57), అందరు (iii–5)

నిర్ధేశకాలు (Demonstratives):

| | |
|---|---|
| దూరం: | సమీపం: |
| ఆ మాట విని (III–116) | యీా స్థళము (III–119) |
| ఆ స్థల మందు (IV–25) | యీా ప్రకారము(IV–24) |
| ఆ జాగా లో (IV–24) | |

ప్రశ్నార్థకం:

దాకలా యేమిIV-159

**సార్వనామిక అనుబంధాలు:**

**ఏకవచనం**:

మహద్వాచకాలకు : -వాడు / -అడు;

బలిజవాడు (III-166)

మాలవాడు (II-23)

మాదిగవాడు (II-23)

పెద్దవాడు (IV-6)

కాపువాడు (III-167)

చాకలివాడు (III-33)

**అమహద్వాచకాలకు : -అది /-ది;**

మంచిది (I-10)

గట్టిది (I-6)

కలది (II-10)

లేనిది (II-10)

**బహువచనం :**

మహాన్మహతీవాచకాలు: -వారు :

అనువారు

కన్నవారు

ఎక్కడివారు

పొందినవారు

**అమహద్వాచకాలు**: –అవి:

తెల్లవి (i–11)

ఎర్రవి(i–11)

నల్లవి (i–11)

3.**ధాతుజ విశేషణాలు ( verbal adjectives)**:

ధాతుజ విశేషణాలు క్రియా విజ్ఞానంలో చర్చించటం జరిగింది(చూడు. క్రియాపరిచ్ఛేదం)

**6.1.9.సంఖ్యావాచకాలు (Numerals)**

సంఖ్యావాచక పదాలు విశేష్యాలుగానూ, విశేషణాలుగానూ ఉంటాయి. విశేషణ రూపాలనుండి ప్రత్యయాలు చేరడం వలన విశేష్యాలు ఏర్పడతాయి.

సంఖ్యావాచకంలో 'ఒక','ఒకటి', 'ఒకండు' అనే రూపాలు , ' పది'లో చివరి అచ్చు లోపించి'పద్మూడు''పద్నాలుగు' వంటి రూపాలూ,'పదహాయిదు', 'పదిహేను' వంటి రూపాలు, వర్ణసమీకరణం వల్ల ఏర్పడ్డ 'పన్నెండు (<పండ్రెండు') వంటి రూపాలు కైఫియత్తుల భాషలో కనిపిస్తున్నాయి.

సంఖ్యావాచక పదాలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. అమనుష్య సంఖ్యావాచక పదాలు
2. మనుష్య సంఖ్యావాచక పదాలు
3. పూరణార్థక సంఖ్యావాచక పదాలు

**1.అమనుష్య సంఖ్యావాచక పదాలు :**

ఇవి రెండు రకాలు

**(i) ప్రాథమిక సంఖ్యావాచక పదాలు:**

(వ) ఒకటి (i–10)

రెండు (I–10)

మూడు (I–18)

నాలుగు (I–17)

అయిదు (I–6)

ఆరు (I–24)

యేడు (I–6)

యెనిమిది (I–17)

తొమ్మిది (I–30)

పది (I–26)

నూరు, వంద (I–60

వెయ్యి (I–260)

లక్ష (ii–234)

**(ii)నిష్పన్న సంఖ్యావాచక పదాలు:**

"సంకలనంతో గాని, గుణకారంతో కాని నిష్పన్న సంఖ్యావాచక పదాలు ఏర్పడతాయి. సున్న ఉన్న అంకె తర్వాత ఒకటి నుండి తొమ్మిది వరకు గల సంఖ్యలను కలిపితే సంఖ్యావాచకాలు నిష్పన్నమవుతాయి. రెండు మొదలైన సంఖ్యలకు పది, నూరు, వేయి అనే సంఖ్యలలో రెండో అవయవిగా ఉండి గుణకారాన్ని పొందితే గుణకార సంఖ్యవాచకాలు నిష్పన్నమవుతాయి." (రామాంజనేయులు, 1933:163)

సంకలనం:

పదునొక్క( 10+1), పదునొకందు

పంౖడెండు – (10+2)(I–117)

పదుమ్మాడు – (10+3) (I–113)

పదమూడు – (10+3) (I–127)

పద్నాలుగు – (10+4)(I–120)

పదిహేను – (10+5) (I–26)

పదిహేడు– (10+7) (I–193)

పదహారు – (10+6)(I–25)

పద్దెనిమిది – (10+8)(ii–10)

పంతొమ్మిది – (10+9) (ii–10)

యిరవై రెండు – (20+2)(ii–12)

నలభయి రెండు – (40+2)(I–223)

యాభై మూడు – (50+3)(I–151)

తొంభై తొమ్మిది – (90+9)(iii–12)

నూట యనభై – (100+80)(iii–13)

**గుణకారం:**

యిరవై – (2x10)(I–23)

ముప్పై – (3x10)(I–89)

నలభై – (4x10) (I–24)

యాభై – (5x10)(I–27)

అరవై – (6x10)(I–22)

డెభ్బై – (7x10)(I–35)

యనభైయి – (8x10) (I–89)

తొంభై – (9x10)(I–69)

యింనూరు – (2x100) (I–146)

మున్నూరు – (2x10)(I–22)

నంన్నూరు – (4x100) (I–217)

యేనూరు – (5x100) (I–82)

ఆరున్నూరు – (6x100)

రెండువేలు – (2x1000)(I–27)

పదిహేనువేలు – (15x1000)(I–27)

యాభైవేలు – (50x1000)

ఈ సంకలన, గుణకారాలతో నిష్పన్నమైన సంఖ్యావాచకాలలో క్రింది లక్షణాలు కనిపిస్తున్నాయి.

యేనుతో – పది

పదికి – ఐదు (ఏను) చేరినప్పుడు 'హ' కారం ఆగమంగా వస్తుంది.

ఉదా:- పది+ఏను>పదిహేను(I–26), పది+అయిదు > పదహాయిదు

పది+ఆరు >పదహారు (I–26)

పది–కి రెండు చేరినపుడు 'ండ్' సంధ్యక్షరంగా వస్తుంది.

ఉదా:- పది+రెండు >పండ్రెండు(I–117)

ప్రాథమిక సంఖ్యావాచకాలపై పదికి ఈ కింది రూపాంతరాలు కూడా కనిపిస్తున్నాయి.

రెండు పై – వై

రెండుకి – ఇరు/ఇర–వై

నాలుగు, ఐదు, ఏడు, తొమ్మిది లపై – భై

పదితో కలిసినప్పుడు ప్రాథమిక సంఖ్యావాచకాల విశ్లేషణ రూపాలు ఇలా కనిపిస్తున్నాయి.

మూడికి – ము–

నాలుగుకి – నలు–

అయిదుకి – యా –

ఆరుకి – ఆరు –

ఏడుకి – డె –

యెనిమిదికి – యెన–/యన–

తొమ్మిదికి – తొం –

నూరుతో కలిసినప్పుడు

రెండుకి – నున్ –

మూడికి – మున్ –

నాలుగుకి – నన్ –

అయిదుకి – యే –

ఆరుకి – ఆర్ –

నూరుకి విశేషణరూపం "నూట" – కనిపిస్తుంది.

ఉదా:– నూట యాభై

నూటతొంభై

సమాసపదంలో "ఏను–" పూర్వపదంగాను, ఉత్తరపదంగానూ కనిపిస్తుంది.

ఉదా:– యేనూరు(ii–12)

పదిహేను(ii–12)

'వేయి' బహువచన ప్రత్యయాన్ని గ్రహించినపుడు తుదివర్ణం లోపిస్తుంది.

ఉదా: వేయి+లు = వేలు (ii–12)

## 2. మనుష్య సంఖ్యావాచకపదాలు:

మనుష్య సంఖ్యావాచక పదాలు అమనుష్య సంఖ్యావాచక విశేషణ రూపాలకు లింగవచన ప్రత్యయాలు చేర్చడం వల్ల ఏర్పడతాయి. వీటిలో మహన్మహతీ భేదం ఏకవచనంలో మాత్రమే ఉంటుంది.

**మహద్వాచకం:**

ఒకడు / వకడు

ఒకరు / వకరు

కైఫియత్తుల భాషలోని లింగవిధానాన్ని బట్టి మనుష్య వాచక బహువచన నిర్మాణంలో వచ్చే ప్రత్యయాలు కింది విధంగా ఉన్నాయి.

–దరు –రెండుతో – యిద్దరు (I–2)

–గురు – మూడుతో – ముగ్గురు(III–13)

– రెండుతో – యిరుగురు (I–294)

– నాలుగుతో – నలుగురు (I–294)

– ఐదుతో – ఐదుగురు (IV–7)

–గురు –ఆరుతో – ఆరుగురు(IV–8)

–మంది: – పదిమంది (I–58, IV–7)

–ముప్పైమంది (I–58)

–యాభైమంది (IV–24)

–అరవైమంది(iv–11)

– వంద మంది(iv–43)

నూరు మంది (iv–11)

### 3. పూరణార్థక సంఖ్యావాచక పదాలు

కైఫియత్తుల భాషలో పూరణార్థక ప్రత్యయంగా '–అవ' కనిపిస్తుంది.

–అవ: అగు >అవు >అవ

రెండు+ అవ = రెండవ

మూడు + అవ = మూడవ

నాలుగు +అవ = నాల్గవ

అయిదు + అవ = అయిదవ

ఆరు + అవ = ఆరవ

### 4. విభాజక సంఖ్యావాచకం (Distributive numeral)

ప్రత్యయం: –ఏసి

–ఏసి: రెండేశిఅయిదేశి

భూమి కొలతలలో 'పరువు, కోసు, ముంత, తూము, పుట్లు అనే ప్రయోగాలు ఉన్నాయి.

- అర పరువు (I–3)
- కాలి పరువు (I–2)
- పరువుదూరం (I–3)
- కాలుకోసుదూరం
- పరుగున్నర (II–66)
- ఆరుతూము (I–194)

## 6.2. క్రియా విజ్ఞానం: (Verb Morphology)

కాలం Tense, అవస్థ (Aspect), ఇచ్ఛ (Mode/Mood)బోధక ప్రత్యయ గ్రహణ సామర్థ్యంగల పదాలను క్రియలు అంటారు.

**కాలం (Tense) :**

ఏదైన ఒక పనిని (Action)జరిగినది, జరుగుతున్నది, జరగబోయేది అని నిర్ణయించేది కాలం.ఉదా: చేశాను, చేస్తాను, చేస్తున్నాను.

**అవస్థ (Aspect) :**

ఆయా కాలాలలో జరిగే క్రియా వ్యాపారం ఆయాకాలంలో జరిగేది.ఉదా: తిన్నాడు, తినేశాడు.

**ఇచ్ఛ (Mode) :**

వక్త యొక్క మనఃస్థితి

ఉదా: వెళ్ళు, వెళ్లాలి.

### 6.2.1.క్రియా ధాతువుల వర్గీకరణ:




### 6.2.1.1.సామాన్య క్రియా ప్రాతిపదికలు (Simple Verbal bases)

సామాన్య క్రియా ప్రాతిపదికలు తెలుగు భాషకి సహజమైనవి. ఈ ధాతువులకి నేరుగా కాలబోధక ప్రత్యయాలు చేరుతాయి (రామాంజనేయులు, 1993:189).

ఉదా:- సామాన్య ధాతువు – కాలబోధక ప్రత్యయం

వచ్చు-ఎ-ను = వచ్చెను.i-31

జరుగు-ను = జరుగును.i-7

సామాన్య క్రియా ప్రాతిపదికలను రెండు విధాలుగా వర్గీకరించవచ్చు.

(1) సిద్ధ అకర్మక క్రియా ప్రాతిపదికలు

(2) సిద్ధ సకర్మక క్రియా ప్రాతిపదికలు

### 1.1.సకర్మకాలుగా మార్చదగినవి:

ఇందులో –చు, ఇంచు ప్రత్యయాలు గ్రహించి సకర్మకాలుగా ఉంటాయి.

కాలు. (I-12) ఉంచు(ii-10)

పండించు, జరుగు

తీరు.(I–27)    పెంచు (ii–13)

–పునిలుపు    చంపు

### 1.2.సకర్మకాలుగా మార్చలేనివి:

ఇందులోని రూపాలు సకర్మకాలుగా మారవు. అకర్మకాలుగానే ఉంటాయి.

పడు   వెళ్లు

### 2.సిద్ధ సకర్మక క్రియా ప్రాతిపదికలు:

తిను   కొను   విను

స్పర్శించుకుంటూ – V2–15

చేయుచు వుండగా–V1–27

### 6.2.1.2.సంశ్లిష్ట క్రియా ప్రాతిపదికలు (Complex Verbal bases)

తత్సమ, అచ్చిక– రూపాలకు–ఇంచు, /–లు, –చు, –పు అనే ప్రత్యయాలు చేరి సంశ్లిష్ట క్రియారూపాలు ఏర్పడతాయి. ఇవి రెండు రకాలు

(1) సాధ్య సకర్మక ప్రాతిపదికలు

(2) ప్రేరణార్థకాలు

### i. సాధ్య సకర్మక ప్రాతిపదికలు:

ఇవి రెండు రకాలు. 1. సిద్ధ అకర్మక రూపం నుంచి, నామ ప్రాతిపదికల నుంచి నిష్పన్నమైనవి. 2. సాధ్య సకర్మక క్రియా ధాతువులు చు/–ఇంచు/–పు/ అనే ప్రత్యయాలు చేరి ఏర్పడినవి.

ఉదా:

–చు

పెంచు ( i–55)

–ఇంచు

అలరించు(ii–65)

కదిలించు (i–7)

అడ్డగించు(i–22)

తెలుచు ( ii–66)

–పు

చంపు (i–8)

నడుపు(iii–66)

**ii. నామం – సహాయకక్రియ**

యత్నపడి(iii–8)

బయలుపడి(ii–9)

భ్రమపడి(ii–9)

**iii. ప్రేరణార్థక క్రియా ప్రాతిపదికలు:**

ఇవి సకర్మక, అకర్మక రూపాలపై '–ఇంచు' ప్రత్యయం చేరి ఏర్పడతాయి.

ఉదా:

పలికించు(i–32)

కట్టించు(ii–5)

తవ్వించినాడు (ii–5)

వేయించినాడు(i–6)

వ్రాయించు(iv–5)

చేయించు (iv–5)

మానిపించు(iii–44)

మెప్పించు (ii–92)

జరిపించు(i–7)

**6.2.1.3. సంయుక్త క్రియా ప్రాతిపదికలు (Compound Verbal Bases)**

అసమాపక క్రియారూపాల మీద సహాయక క్రియలు చేరి ప్రేరణార్థక క్రియలు ఏర్పడతాయి.

వర్తమాన అసమాపక క్రియ-సహాయకక్రియ (ఉండు)

యేలుచునుండు (i-34)

**i. క్త్వార్థక క్రియా విశేషణం- సహాయక క్రియ**

క్త్వార్థక క్రియా విశేషణం= ధాతువు+ఇ

తెనువు దరించి.(I-125)

మన్నించి (I-56)

పిలుపించి (I-96)

వోపి (I-16)

చేరి (I-14)

కట్టించి (I-16)

యిచ్చి (I-10)

**ii. శత్రర్థకం-సహాయక క్రియ**

పోతూ-ఉండెను (I-14)

చేస్తూ- ఉండెను (I-3)

నడుస్తూ-ఉండెను(I-8)

**iii. వ్యతిరేక అసమాపక క్రియ – సహాయక క్రియ**

ధాతువుపై –అక, -అకుండ ప్రత్యయాలు చేరటంవల్ల వ్యతిరేక అసమాపక క్రియలు ఏర్పడతాయి.

వినకపోవడం (i-6)

లేకుండా(I-18)

తినకుండా(I-19)

వెళ్లకుండా(ii-66)

చెడకుండా(iii-34)

**iv. అన్నంతం- సహాయక క్రియ**

ధాతువుకు '-ఆన్' అనే ప్రత్యయం చేరి అన్నంత రూపాలు ఏర్పడతాయి.

ఉదా: పిలవనంపించుకుని(iii-4)

పొందనపేక్షించి (iii-55)

**v. ప్రేరణార్థకం-సహాయకక్రియ**

వ్రాయించు-కుని(iii-6)

కట్టించు(iii-6)

మెప్పించు(iii-12)

మరిపించు(iii-34)

పిలుపించు-కుని(iii-14)

## 6.2.2.కాల- భావ- బోధక ప్రత్యయాలు( Tense-Mode-Suffixes)

కాల- భావ- బోధక ప్రత్యయాలు తెలుగులోని క్రియా ధాతువులలో కొన్ని మార్పులను కలిగిస్తాయి. ఈ విధంగా ధాతువులలోని మార్పులు కలిగించే ప్రత్యయాలను భద్రిరాజు కృష్ణమూర్తి గారు మూడు తరగతులుగా విభజించారు. (Krishnamurti 1972:203).

**ప్రత్యయాల వర్గీకరణ**

**మొదటి తరగతి : హలాది ప్రత్యయాలు**

1). – చున్ : శత్రర్థకం

2). – చ్- : వర్తమానకాల ధాతుజ విశేషణం

3). – త- : విధ్యాశీరర్థకం( ప్రథమ పురుష ప్రత్యయాల ముందు)

4).-దున్ : ఆనంతర్యార్థకం

5). - Ø-(~న్) : తద్ధర్మార్థక ధాతుజ విశేషణం (చూ. రెండో విభాగం-6)

6). (ఎ)- దు- (~/ద్~/డ్): తద్ధర్మార్థకం

(బి) ~–తు–

(సి) ఀ–ద్–

(డి) ~–త్–

7). –టి– : భూతకాలం

**రెండో తరగతి : తాలవ్యాచ్చు ఆదిగా గల ప్రత్యయాలు**

1). (ఎ) –ఇ– : భూతకాలం

(బి) –ఎ–

(సి) –ఇతి–

2). –ఇ : క్త్వార్థకం

3). –ఇన(~/నఀ/అ) : భూతార్థక ధాతుజ విశేషణం

4). – ఇనన్ ( ~/నన్ఀ/ అన్) : చేదర్థకం

5). – ఎదు– / –ఎడి– /–ఎద– : తద్ధర్మార్థకం

6). – ఎదు– / ఎడి– : తద్ధర్మార్థక ధాతుజ విశేషణం

**మూడో తరగతి : కంఠ్యాచ్చు ఆదిగా గల ప్రత్యయాలు:**

1) – అన్ ( ~న్) : అన్నంతం
2) – అ (~Ø) : వ్యతిరేకార్థకం
3) – అక్– (–క్) : వ్యతిరేక ప్రార్థనాద్యర్థకం ( వ్యతిరేకార్థకమైన – అ– యొక్క సపదాంశం)
4) –అక (~క) : వ్యతిరేక క్త్వార్థకం
5) – అని (~ని) : వ్యతిరేక ధాతుజ విశేషణం
6) –ఉ– (~Ø) : విధ్యాశీరర్థకం ( మధ్యమపురుష ప్రత్యయాలముందు)" (Krishnamurti, 1972: 203)

**ధాతుగత వర్ణ పరిణామ సూత్రాలు :**

ఆయా వర్గాలకు చెందిన ధాతువులు ఆయా కాల– భావ– బోధక ప్రత్యయాలు పరమైనపుడు పొందే ప్రధానమైన సంధి గత మార్పులను వర్ణించడానికి కృష్ణమూర్తిగారు ఆరు సూత్రాలను ప్రతిపాదించాడు. ( Krishnamurti 1972: 203–205). అవి కింది విధంగా ఉన్నాయి.

**ఒకటో సూత్రం**

అజాది ప్రత్యయాలు పరమైనపుడు ధాత్వంత అచ్చు లోపిస్తుంది. దీన్నే ఇలా కడా చెప్పవచ్చు . –V1+V2–>–V2–(V1=ధాత్వంత అచ్చు V2= ప్రత్యయాది అచ్చు) ("Stems having a final vowel before a consonant have alternant without it before another vowel. In other words V1+V2–> V2–(V1 base final vowel; v2 the vowel beginning a suffix")

ఉదా :" కట్టు– చున్ ( మొదటి వర్గ ప్రత్యయాలు–1)

కట్ట్– ఇ ( రెండవ వర్గ ప్రత్యయాలు–2)

కట్ట్– అన్ ( మూడో తరగతి ప్రత్యయాలు–1)

వీటిలో కట్టు ధాతువు కట్టు– కట్ట్– అనే రెండు విధాలుగా ప్రవర్తిల్లుతుంది.

కట్టు– మొదటి తరగతి ప్రత్యయాల ముందు

కట్ట్– రెండో తరగతి ప్రత్యయాల ముందు"

**రెండో సూత్రం**

"త్ర్యక్షర ధాతువులలో అచ్చుగా అగ్రాచ్చు ఉన్నప్పుడు ( అంటే 'ఇ ' లేక 'ఎ') రెండో అచ్చుగా 'ఉ' ఉంటే అది 'ఇ' గా మారుతుంది. అంటే ( In Trysyllabic bases , u of the second syllables alternates with i. when a front vowel ( i or e) occurs in the following syllable, i.e. © VCUC – I/E –> VCIC– I/E")

ఉదా.

అడిగ్– ఇ ( అడుగు– ధాతువు ; ఇ– క్త్వార్థ ప్రత్యయం ( రెండో తరగతి ప్రత్యయం)

ఇతరత్ర: ‘ అడుగు– చున్ ( మొదటి తరగతి ప్రత్యయం–1)

అడుగ్– అన్ ( మూడో తరగతి ప్రత్యయం–1)

‘ 1,2 సూత్రాల ద్వారా ఏదైనా త్ర్యక్షర ధాతువు దాని మధ్యాక్షరం ‘ఉ’అయితే దానికి కనీసం మూడు సపదాంశాలు ఉంటాయి. కింది ఉదాహరణలద్వారా వాటిని గుర్తించవచ్చు.

అడుగు– హలాది ప్రత్యయం ముందు ( మొదటి తరగతి ప్రత్యయాలు)

అడిగ్– ఇ/ఎల ముందు ( రెండో తరగతి ప్రత్యయాలు)

అడుగ్– ఇ/ఎ లకు ఇతరమైన అజాది ప్రత్యయాల ముందు ( మూడో తరగతి ప్రత్యయాలు)

**మూడో సూత్రం**

‘ రెండవ విభాగానికి చెందిన అగ్రాచ్చులు ఆదిగా గల ప్రత్యయాలు పరమైనపుడు –యు /–య్ అంతంలో ఉన్న ధాతువుల యకారం స కారంగా మారుతుంది. అంటే –య్+ ఇ/ఎ– >–స్ +ఎ–/–స్+ ఇ.

(“ stems which have final yu/y els where , have regular alternates in final s before a front vowel of the B– suffixes, i.e., –y+i/e–>–s+i– /–s+e–)”

కాస్–ఇ ( ఎండ, వెన్నెల)

ఇతరత్ర : కాయు– /కాయ్

‘యు ‘ అంతంలో ఉన్న ధాతువుకు కింది మూడు రూపాంతరాలు ఉంటాయి.’

(“ A base ending in –yu has therefore three alternants as in the following examples”)

‘కాయు– కలియు– హలాది ప్రత్యయాల ముందు ( మొదటి తరగతి ప్రత్యయాలు)

కాస్– , ఇ /ఎ ల ముందు ( రెండో తరగతి ప్రత్యయాలు)

కాయ్, కలియ్– ఇ/ఎ ల కంటే ఇతరమైన ప్రత్యయాలముందు ( మూడో తరగతి ప్రత్యయాలు)

**నాల్గో సూత్రం**

'చు' చివరకలిగిన ధాతువులలో –చు తద్ధర్మార్థక ప్రత్యయాలైన /తు ~ త్ / ముందు లోపిస్తుంది. తక్కిన హలాది ప్రత్యయాలముందు లోపించదు. అలాగే –చ్చు చివర కలిగిన ధాతువులలో – చ్చు/తు~త్/ల ముందు త్ గా మారుతుంది. ఇతర హలాది ప్రత్యయాల ముందు –చ్చు త్ గా మారదు . కింది సమీకరణం ఈ అంశాన్ని మరింత స్పష్టపరుస్తుంది.

" –చు + దు (~ద్–) > –తు–(~–త్–)
–చ్చు+ దు–(~ద్–)>–త్తు–(~–త్త్–)"

'All stems having final cu before other consonants, have alternates without it before the alternates /tu–t/of the habitual tense stems having final ccu before the other consonants, have alternates in final t before /tu~ t/ the alternation may be stated more economically in terms of the following process"

"–cu+du–(~d–) > –tu(~–t–)
–ccu+du–(~d–) > –ttu–(~–tt–)"

ఉదా.

– పిలుచు:

" పిలు–తు–ను; పిలు –త్–అము"( ఉభయసంప్రార్థనార్థకం)

–చు తో అంతమయ్యే ధాతువులకు తకారాధ్య ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి –చు లోపిస్తుంది. –చ్చు తో అంతమయ్యే ధాతువులకు తకారాధ్య ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి –చ్చు, త్ గా మారుతుంది.

### 4.5.7.అయిదవ సూత్రం:

"చివర 'న్(ఉ)' వర్ణం కల (–న్ (ఉ)కు హ్రస్వాచ్చు ముందుండి ) ధాతువులకు భూతకాల ప్రత్యయమైన –ట్–,తద్ధర్మార్థక ప్రత్యయమైన –డ్– పరమైనపుడు ధతువు చివరి 'న్' 'ణ్' గా మారుతుంది. అంటే ;–న్ +ట్– –ణ్ ట్ > –న్ +ణ్ డ్–' గా మారుతుంది.

("stem alternants in final n(u) ( preceded by a short vowel) have alternants in before the past tense allomorph– and the habitual tense allomorph –d– i.e. –n+t > nt– and n+d– >– nd–")

" అన్ –టి–మి : అణ్– డ్–రు"

### ఆరవ సూత్రం :

' దీర్ఘాచ్చుగానీ హ్రస్వాచ్చాగానీ చివర ఉన్న ఏకాక్షర ధాతు రూపాలకు మూడవ తరగతి ప్రత్యయం పగమైనపుడు ప్రత్యయాది అచ్చు లోపిస్తుంది" .

( After monosyllabic stem – alternants in final long or short vowel. all C–suffixes have alternants without the initial vowel").

" రా + అన్ / రా >న్ ( మూడో తరగతి ప్రత్యయం–1)

ర+ ఉమ్ము>రమ్ము

ర+ ఉడు+0 >రండు

రా –/ ర– = వచ్చు ధాతువు యొక్క సపదాంశం ".

### కైఫియత్తుల భాషలోని క్రియా ధాతువులలో కలిగే మార్పులు :

1. అకారాది ప్రత్యయాలకు ముందు అంతిమ –స,–య గా మారే ధాతువులు

   చెస్–అ–వలదు– చేయవలదు ( ii–6)

   చేస్–అ –వాడు – చేయువాడు (i–32)

2. అంతిమ –చ్,–చ్చ్, లు –స గా మారే ధాతువులు

నడుచ్ – తూ – నడుస్తూ I–7

కనిపించ్ – తూ – కనిపిస్తూ II–15

అనుభవించ్ – తూ – అనుభవిస్తూ I–18

విచారించ్ – తూ – విచారిస్తూ I–24

3. అంతిమ –అ తో మొదలయ్యే ప్రత్యయాలకు ముందు విధ్యార్థక ప్రత్యయం –ఉ() కు ముందు –ఇంచ్ లోని –చ్, –ప్ గా మారే ధాతువులు

4. త్ర్యక్షర ధాతువులలోని రెండవ అక్షరం –ఉ , తాలవ్యాచ్చులకు ముందు –ఇ గా మారే ధాతువులు

చదువ్– ఇ– చదువు (i–22)

### 6.2.3.తెలుగు క్రియల వర్గీకణ

క్రియాపదాలు సమాపక క్రియలు (Finite Verbs)అసమాపక క్రియలు (Non–Finite Verbs)అని రెండు రకాలు.

"తెలుగులో సమాపక క్రియలో ధాతు ప్రాతిపదికు (Verb Stem)కాల, భావ బోధక ప్రత్యయం (Tense, Mode Suffix), పురుష ప్రత్యయం(personal suffix)చేరుతాయి. అసమాపక క్రియలో పురుష ప్రత్యయం చేరదు. సమాపక క్రియల్లో పురుష బోధక ప్రత్యయాలు చివర చేరడంవల్ల వాక్యం సమాప్తమవుతుంది. కర్తృబోధక క్రియా విభక్తులు కొన్ని క్రియల్లో లేకపోయినా సమాపక క్రియల్ని గుర్తుపట్టవచ్చు" (రామాంజనేయులు, 1993:189).

### 6.2.3.1.సమాపక క్రియలు (Finite Verbs):

క్రియాపదం ఒక వాక్యాన్ని పూర్తి చేయగలిగితే అది సమాపక క్రియ. సమాపక క్రియలో క్రియాధాతువు+కాల బోధక ప్రత్యయం+ పురుష ప్రత్యయం ఉంటాయి.

సమాపక క్రియలను కాలాన్ని బట్టి నాలుగురకాలుగా విభజించవచ్చు అవి:

1. వర్తమాన కాలక్రియలు

2 భూతకాల క్రియలు

3. భవిష్యత్కాల క్రియలు

4. తద్ధర్మార్థక క్రియలు

5.విధ్యర్థక

6.నిశ్చయార్థం,

7. ప్రశ్నార్థక,

**1.వర్తమానకాలం (present continuous ):**

ధాతువుకు వర్తమాన కాల ప్రత్యయం+పురుష ప్రత్యయం చేరడం వల్ల వర్తమానకాల రూపాలు ఏర్పడతాయి.

కడపజిల్లా కైఫియత్తుల భాషలో –చున్నా/చు, –తూవున్నా, –తువున్న, –తూవుంటున్నా చేరుతాయి

–చున్నా : శేయుచున్నారు (iv–46)

– చునున్నా : యేలుచునున్నారు (iv–61)

–తూవున్నా : వాదుతూవున్నారు (II–1)

చూపిస్తూవున్నారు (II–51)

యేలుతూవున్నారు (iv–61)

–తువున్న: నదుస్తూవున్నది (I–13,III–7)

చెల్లుతూవున్నరు (III–7)

–తూవుంటున్నా: వెళ్ళుతూవుంటున్నారు (I–13)

ధాతువుకి భావార్థక ప్రత్యయం, వ్యతిరేకార్థంలో 'లేదు' అనే రూపం వచ్చి వర్తమాన కాల వ్యతిరేక రూపాలు ఏర్పడతాయి.

ధాతువు+ అటం+లేదు

చేరటంలేదు (I–100)

వెళ్లటంలేదు (I–160)

## 2. భూతకాలం (Past Tense):

ధాతువుకు భూతకాల ప్రత్యయం+ పురుష ప్రత్యయం చేరడం వల్ల భూతకాల క్రియలు ఏర్పడతాయి. కడపజిల్లా కైఫియత్తుల భాషలో –ఎ, –ఏ, –ఇ,– ఇన,– ఇనా, –ఎను అనే ప్రత్యయాలు చేరతాయి.

–ఎ : సాగించెను(II–33)

అంపించెను(II–40)

–ఏ : చెప్పివుండేరు. (II–73)

–ఇ : చెప్పు+ఇ+రి= చెప్పిరి (II–69)

తీసుకొను+ఇ+రి= తీసుకొనిరి (I–11)

–ఇన : జురుగు+ఇన+అది= జరిగినది (II–34)

–ఇనా : జరుపు+ఇనా+రు = జరిపినారు (I–160)

వచ్చు+ఇనా+రు= వచ్చినారు (I–3)

చేసి+ఇనా+రు = చేసినారు (I–66)

వ్రాశి–ఇనా–రు = వ్రాశినారు (I–74)

–ఎను : అంపించు+ఎను = అంపించెను (II–40)

చేసి–ఎను = చెసెను (I–2)

కట్టించు– ఎను = కట్టించెను. (III–15)

అన్నంతమైన ధాతువుకు వ్యతిరేకార్థంలో 'లేదు' చేరి భూతకాల వ్యతిరేకరూపం ఏర్పడుతుంది.

ధాతువు (అన్నంతం)–లేదు = భూతకాల వ్యతిరేక రూపం

చెయ్య(న్)+లేదు = చెయ్యలేదు (I–116)

సమ్మతించ(న్)+లేదు= సమ్మతించలేదు.(I–104)

అగపడ (న్ )+లేదు= అగపడలేదు ( II–73)

చూడ(న్)+లేదు = చూడలేదు (III–20)

### 3.భవిష్యత్కాలం : (Future Tence):

ధాతువుకు భవిష్యత్కాల బోధక ప్రత్యయం, పురుష ప్రత్యయం చేరడం వల్ల భవిష్యత్కాల క్రియలు ఏర్పడతాయి.

కడపజిల్లా కైఫియత్తుల భాషలో–ఏ, –ఎద, –దు, –తా, –గల అనేవి భవిష్యత్కాల ప్రత్యయాలు.

–ఏ: నడిపించు+ ఏ +ను = నడిపించేను.(I–54)

వచ్చు + ఏ +ము = వచ్చేము. (I–50)

ఇచ్చు+ ఏ+ను = ఇచ్చేనుII–73

–ఎద : చెప్పు +ఎద=చెప్పెద. (I–104)

–దు: చెయ్యబో+దు +రు = చెయ్యబోదురు (I–60)

తీసుకపో+దు+ వు = తీసుకపోదువు.(V–4)

–తా: చేయు+తా+ను = చేస్తాను (I–129)

వచ్చు+తా+ను = వస్తాను (I–126)

–గల: పుట్ట +గల+వు = పుట్టగలవు (I–116)

ధాతువుకి వ్యతిరేకార్థంలో 'అ' ప్రత్యయం, పురుషబోధక ప్రత్యయం చేరి భవిష్యత్కాల వ్యతిరేక రూపాలు ఏర్పడతాయి.

పోజాలవు, (I– 13)

వుండదు (I–3)

నిలువచాలవు (I–293)

### 4. తద్ధర్మార్థకం.

ధాతువుకు తద్ధర్మార్థక ప్రత్యయాలు అయిన –దు, –తు, –తా అనేవి చేరడం వల్ల తద్ధర్మార్థక రూపాలు ఏర్పడతాయి. కైఫియత్తుల్లో తద్ధర్మార్థక క్రియలు భవిష్యదర్థాన్ని కూడా సూచిస్తాయి.

–దు : చేయుదురు. (I–242)

–తా :చేస్తారు. (I–129)

## 5.విధ్యర్థకం (Imperative)

సూచన (Suggestion)ను గానీ, ఆజ్ఞ (command)ను గాని ప్రార్థన (Request)ను గాని తెలిపే ప్రత్యయాలను విధ్యర్థక క్రియా ప్రత్యయాలు అంటారు. కడపజిల్లా కైఫియత్తుల భాషలో –ము, –మ్ము అనే ప్రత్యయాలు చేరతాయి.

–ము

పంపించుము (II–3)
చేయమని (I–1)
చెల్లించమని.(II–69)

–మ్ము

తెమ్ము (I–57)
పొమ్ము–అని (I–57, II–15)
యిమ్ము– అని.(II–72)
కలుసుకొంమ్మని.(II–40)

## 6.ప్రశ్నార్థకం (Interrogative)

భూతకాలిక క్రియకు ' ఓ' చేరి ప్రశ్నార్థక రూపం ఏర్పడుతుంది

యిచ్చిరో(.I–57)
చెల్లునో(I–62)
వుంటివో.(I–57)
పోయిరో.(I–57)

## 7. నిశ్చయార్థం:

తప్పనిసరి అనే అర్థంలో ఉండే క్రియా రూపాలను నిశ్చయార్థకాలు అంటారు. కైఫియత్తుల భాషలో –వలయు, –వలె – వలసి అనే ప్రత్యయాలు ఉన్నాయి

–వలయు : అంపించవలయును. I–243

తెలియవలయు ii–12

–వలెను : అంపించవలెను.I–243

ఉండవలెను iv–61

జరగవలెను ii–66

నిలువవలెను i–4

కట్టించవలెను ii–18

జరగవలెను ii–55

–వలశి : యివ్వవలశినదిI–290

చేసుకొవలసినది i–342

నరకవలసినది i–342

యివ్వవలసినదిi–342

### 6.2.3.2.అసమాపక క్రియలు (Non–Finite Verbs):–

### 1.క్త్వార్థకం (Past Participle):

భూత కాలిక అసమాపక క్రియలను క్త్వార్థకాలు అంటారు. ఇవి సమాపక క్రియా వ్యాపారానికి ముందు జరిగిన వ్యాపారాన్ని సూచిస్తాయి.

క్త్వార్థక ప్రత్యయం:

– ఇ

వచ్చు+ఇ = వచ్చి (II–2)

పోవు+ఇ=పోయి (I–7)

మన్నించు+ఇ= మన్నించి (I–56)

తప్పించు+ఇ= తప్పించి(I–18)

పిలుపించు+ఇ = పిలుపించి(II–15)

కట్టించు+ఇ= కట్టించి(I–2)

**వ్యతిరేక క్త్వార్థకం (Negative past participle)**

కడపజిల్లా కైఫియత్తుల భాషలో– అక/–అకుండాఅనే ప్రత్యయం వ్యతిరేక క్త్వార్థకం లో చేరతాయి.

–అక: అనుసరించు–అక= అనుసరించక (I–115)

నిభాయించు–అక= నిభాయించక (I–213)

ఆను–అక = ఆనక (I–14)

–అకుండా

అనుభవించు–అకుండా=అనుభవించకుండా (I–135)

**2.శత్రర్థకం (Present Participle):**

సమాపక క్రియా వ్యాపారంతోపాటు జరిగే వ్యాపారాన్ని కూడా సూచించే క్రియలను శత్రర్థక క్రియలు అంటారు. కైఫియత్తుల భాషలో: –చు, –తూ, –టూ, అనే ప్రత్యయాలు శత్రర్థకం లో చేరతాయి.

–చు: చేయు+చు = చేయుచు(ii–44)

–తూ: నడిపించు+తూ = నడిపిస్తూ (I–6)

పో+తూ= పోతూ (I–2)

చెల్లుచు+తూ= చెల్లుతూ (I–21)

అనుభవించు–తూ= అనుభవిస్తూ(I–18)

నడుచు–తూ= నడుస్తూ (I–3, IV–19)

–టూ: స్మరించుకుంటూ (II–15)

వాడుకుంటూ ( IV–2)

**3.చేదర్థకం (Conditional)**

ధాతువుకు చేదర్థక ప్రత్యయాలు చేరి చేదర్థక క్రియారూపాలు ఏర్పడతాయి. కడపజిల్లా కైఫియత్తుల భాషలో – ఇతే/తే, –టే, ప్రత్యయాలుచేరతాయి.

–ఇతే/–తె:

కలుగు+ఇతేను = కలిగితేను(I–24)

విడిచిపెడు+ఇతె = విడిచిపెడితే(I–68)

పలుకించు +ఇతే = పలికిస్తే(I–21)

అడుగు+ఇతే = అడిగితే(I–21)

పండ–ఇతే= పంపితే (I–126)

చేయు–ఇతె = చేస్తె (I–22)

యెరుకచేయు+తే=యెరుకచేస్తే. (I–293)

–టే : దిద్దకవుంటే .( I–27)

## వ్యతిరేక చేదర్థకం (Negative Conditional)

ధాతువు+ఆకపోతే = వ్యతిరేక చేదర్థక క్రియారూపం

చేయు–అకపోతే = చేయకపోతే (I–116)

తొవ్వు(ఇంచు)–అకపోతె = తొవ్వించకపోతే.(I–249)

## 4.అప్యర్థకం (Concessive Participle):

ధాతువుకి– 'ఇన' అనే అప్యర్థక ప్రత్యయం చేరి అపర్యర్థక క్రియా రూపాలు ఏర్పడతాయి.

–ఇనా:

యిచ్చు–ఇన = యిచ్చిన(I–2,III–9)

కట్టించు– ఇన =కట్టించిన( III–9)

నడుచు– ఇన = నడిచిన (III–11)

## 5.తుమర్థకం:

ధాతువుకి –అ(ను) అనే ప్రత్యయం చేరి తుమ ర్థక క్రియారూపం ఏర్పడుతుంది

ఉండను (iii–76)

కొట్టను (ii–11)

### 6.అన్నంతం (Infinitive)

ధాతువుకు – 'అన్' అనే ప్రత్యయం చేరడం వల్ల అన్నంత క్రియలు ఏర్పడతాయి.

పిలువు–అన్= పిలవన్+అంపించి=పిలవనంపించి(I–18)

పొందు–అన్=పొందున్+అపేక్షించి= పొందునపేక్షించి.(I–129)

### 7.కిలార్థకం (Assertive Participle)

ఉదా:–

యిస్తిమంత్రికదా!.(I–57)

తాముతెచ్చుకలేదంటెగదా(i–59)

దానివారుగదా (i–59)

ఎగవేస్తున్నారుగదా ( i–59)

నమ్మి ఉంటిమిగదా i–107

దాచినారు గదా i–107

ఉన్నది గదా i–105

### 8.అనంతర్యార్థకం:– కా(ను)

ఉదా:–

పోగా. (I–45)

నడవగా (ii–73)

తెగిపోతూ ఉండగా (I–14)

మనవిచాయగా(I–122)

విచారించగా (I–14)

రాగా.(I–44)

వదలకుండగా.(I–14)

**9.సముచ్ఛయం:**

తెలుగులో కొన్ని చోట్ల –యు, –ను, లు సముచ్ఛయ ప్రత్యయాలుగా కనిపిస్తున్నాయి. సముచ్ఛయ ప్రత్యయం పదాంతాచ్చులను అనుసరించి మార్పును పొందుతుంది. ఇకారాంతాలపై –న్ని, ఉకారాంతాలపై –న్ను కనిపిస్తున్నాయి.

–న్ని

అతనికిన్ని (I–12)

వారికిన్ని (II–55)

వచ్చినప్పటికిన్ని (IV–155)

–న్ను

ధన్యవాదమున్ను (V–159)

దివానుకున్ను(V–143)

పల్లెకున్ను (V–143)

అనుభవమున్ను(V–143)

తురుష్కులన్ను .(IV–178)

అప్పుడున్ను. (V–164)

శూద్రులున్ను .(IV–179)

తానున్ను

వృత్తులవారున్ను

## 6.2.4.క్రియావిశేషణాలు (Verb Adjective):

క్రియాపదం వల్ల తెలిసే పని జరగటాన్ని గురించి తెలుపుతూ వాక్యంలో క్రియకు అత్యంత గౌణంగా (close–subordinate)గా మెరిగేవి క్రియా విశేషణాలు.

విశేషణాలకు, కొన్ని నామాలకు –'గా' అనే ప్రత్యయం చేరి క్రియా విశేషణాలు ఏర్పడతాయి.

ఉదా:–

వెంటరాగా.I––44

వృత్తులుపోంగా.I–47

చేస్తూవుండగా.III–21 0

గుంటఉండగా i–7

బైలు ఉండగా i–7

క్రియావిశేషణాలుగా ప్రవర్తించే సర్వనామాలు సార్వనామికక్రియా

విశేషణాలు(**Pronominal adverbs**):

**కాలార్థకాలు (Temporal):**

| దూరం | సమీపం |
|---|---|
| అప్పుడు (III–113) | యిప్పుడు (III–118) |

**ప్రశ్నార్థకం**

ఎప్పుడు (iii–56)

**స్థలవాచకాలు(Spatial):**

| దూరం | సమీపం |
|---|---|
| అచ్చట (iv–60) | ఇక్కడ (iv–14) |
| అక్కడ (iv–160) | |

**దిశార్థకాలు ( Directional):**

| దూరం | సమీపం |
|---|---|
| అటుబడి పాయను ( I–105) | యిటు తరువాత(IV–24) |
| అటు మీదట (I–119) | |

**కారణార్థకాలు( Reason):**

| దూరం | సమీపం |
|---|---|

యేలి నందుకు (iv–157) యిందుకు(iv–32)

**ప్రశ్నార్థకం**

ఎందుకు (ii–12) ఏ, ఏది , ఏమి, ఏవి, , దేని , వేని?( అమహద్వాచక ప్రశ్నార్థకం)

ఏవరి ( మనుష్య వాచక ప్రశ్నార్థకం)

వీటిలో అపుడు, ఇపుడు మొదలైనవి క్రియా విశేషణఆలుగా ప్రయుక్తమయ్యాయి.

**కాలవాచకాలు**

| దూరవర్తి | సమీపవర్తి |
|---|---|
| అపుడుiv–191 | “యిపుడు iv–191 |

**స్థలవాచకాలు:**

| దూరవర్తి | సమీపవర్తి |
|---|---|
| అక్కడ చేరి వుండగా” iii–109 | “యిక్కడ ఆయన కాణయాచి” |

**ప్రశ్నార్థకం:**

“యెక్కడి వారు అక్కడ చేరి వుండగా”iii–109

## 6.2.4.1.ధాతుజ విశేషణాలు

ధాతుజ విశేషణాలను నుంచి కూడా కొన్నిరకాల క్రియావిశేషణాలు ఏర్పడతాయి. అవి:

**తద్దర్మార్థక క్రియావిశేషణం:**

ధాతువు ఎడు, ఎడి. ట అనే ప్రత్యయాలు చేరి తద్ధర్మార్థక క్రియా విశేషణాలు ఏర్పడతాయి.

అనెడు/ అనె (ii–10)

చేసెడు/చేసె(ii–13)

పట్టించుకొనెడు( i–23)

చెల్లేటి (ii–3)

**భూతకాల క్రియాజన్య విశేషణం**

ధాతువుకు ఇనా ప్రత్యయం చేరి భూతకాల ధాతుజ విశేషణం ఏర్పడుతుంది

–ఇనా

అమ్మిన దినుసులు (ii–7)

చేసిన పాపము (ii–34)

నిలిపిన దేవత ( i–59)

ఫలించిన పంట ( i–59)

కలిగిన పంటలు(గ–59)

**వర్తమానకాల క్రియాజన్య విశేషణం:**

ధాతువుకు 'చు', ఉన్న అనే ప్రత్యయాలు చేరి వర్తమాన ధాతుజ విశేషణం ఏర్పడుతుంది.

చేయుచున్న వివరం (ii–3)

ఏలుచున్న–వాడు ( ii–44)

మారుచున్న– నేల (iii–12)

**భవిష్యత్కాల ధాతుజ విశేషణం**

ధాతువుకు 'కల' అనే ప్రత్యయం చేరి భవిష్యత్కాల ధాతుజ విశేషణం ఏర్పడుతుంది.

అనుభవించగలవాడవు i–55

చిన్నవాండ్లు గలవాడు గ–58

జీవనం గలవారం i–62 కాము మమ్ము

ధాతువుకు ‘ అని’ లేదాని అనే ప్రత్యయాలు చేరి వ్యతిరేక ధాతుజ విశేషణం ఏర్పడుతుంది. 422

శాయ తగని పని చెశినారు (i–230)

తగని పనులు (i–230)

★★★

# అధ్యాయం-7

## 7.0. వాక్యవిజ్ఞానం (SYNTAX)

ఈ అధ్యాయం ప్రధానంగా చేకూరి రామారావు గారు రాసిన " తెలుగు వాక్యం" ఆధారంగా వాక్య నిర్మాణ విధానాన్ని అనుసరించి కడపజిల్లా కైఫియత్తులలో వాక్యం విశ్లేషణ చేయబడింది.

## 7.1.వాక్యం- నిర్వచనం:

యోగ్యత ఆకాంక్ష కలిగి ఉండి ఆసత్తితో కూడిన పద సముదాయాన్ని వాక్యం అంటారు. "వాక్యము నా యోగ్యతాకాంక్షాసహితంబగునర్థము గల యాసత్తియుక్తపద సముదాయంబు" (ప్రౌఢ.వ్యా. వాక్యం:1) యోగ్యత అంటే వాక్యంలోని పదాలు వాటి అర్థాల పరస్పర సంబంధంలో కలిగి ఉండటం. ఆకాంక్ష అంటే వాక్యంలోని ఒక పదం యొక్క అర్థాన్ని గ్రహించిన తరువాత తక్కిన పదాల అర్థాలను తెలుసుకోవాలనే కోరిక. ఆసత్తి అంటే వాక్యంలోని పదాల మధ్య ఉండే అవ్యవధానత.

వాక్యన్ని గురించి భాషావేత్తలు చెప్పిన వివరణలు కింది విధంగా ఉన్నాయి

"A Sentence is a grammatical form which is not in construction with any other grammatical form a constitute which is not a constituent"( Hockett, 1970:199).

'వాక్యం స్వరూపరీత్య ఇతర విభాగాలకు ఉపవర్గం కాని ఒక ప్రత్యేక వ్యాకరణ వర్గానికి చెందింది. దీనిని ఇతర వ్యాకరణ వర్గాలకు అంగం కాజాలని ఒక ప్రత్యేకమైన అంగిగా చెప్పవచ్చు'.

## 7.2.వాక్య భేదాలు

### 7.2.1.స్వరూపవిభాగం:

స్వరూపం ఆధారంగా వాక్యాన్ని మూడురకాలుగా విభజించవచ్చు

1.సామాన్య వాక్యం

2.సంశ్లిష్ట వాక్యం

3.సంయుక్త వాక్యం

స్వరూపవిభాగం

**సామాన్యవాక్యం (simple sentences):**

సామాన్య వాక్యంలో ఒకే ఆఖ్యాతం (predicate) ఉంటుంది. ఇది ఒక సమాపక క్రియను కలిగి ఉంటుంది . ఈ వాక్యలలో అసమాపక క్రియలు ఉండవు. ఈ సామాన్య వాక్యాలు క్రియ ఆధారంగా రెండు రకాలు.

- క్రియా సహిత వాక్యం:

ఆఖ్యాతంలో క్రియ ఉంటే దానిని క్రియాసహితవాక్యం అంటారు.

బలిజలు కాపురము చేస్తూ వుండిరి(iii-13)

బ్రాహ్మణులు శిలా శాసనం రాశిరి.(iii-32)

- క్రియా రహిత వాక్యం:

ఇవి రెండు రకాలు

**సహజంగా క్రియ లేని వాక్యాలు**

"పూర్వమున తాతిరెడ్డి పల్లి అనే పల్లె పేరు ఇపుడు పోతిరెడ్డి పల్లె".(III-122)

"యిప్పుడు తాలుకే దువ్వురు యిలాకే కడప".III-128

"దక్షిణ భాగమందు రెండు పరువుల దూరమున పెదనిపాడు"III-12

"కుబేర దిక్కున తిప్పిరెడ్డిపల్లె, మద్దిరెడ్డిపల్లె రెండూ పరుగుల దూరమున పాంళెలు"III-128

**క్రియ లోపించిన వాక్యాలు**

"పూర్వము చాల్లా వారి సంస్థానం"(ఉంది)..III-128

" పూర్వం సంబటూరు వారి సంస్థానం"(ఉంది).III-128

## సంశ్లిష్టవాక్యం (complex sentence) :

"ఒక ప్రధాన వాక్యానికి కొన్ని ఉపవాక్యాలు చేరడం వల్ల సంశ్లిష్ట వాక్యాలు ఏర్పడతాయి. సంశ్లిష్ట వాక్యాల్లో ప్రధాన వాక్యం క్రియాసహితమైతే ఒకటికన్నా ఎక్కువ క్రియలను గుర్తు పట్టవచ్చు. ఉపవాక్యాలలో క్రియ సాధారణంగా అసమాపక క్రియ అయి ఉంటుంది. మరికొన్నింటిలో క్రియ భావార్థక నామంగా కాని, క్రియాజన్య విశేషణంగా కానీ ఉంటుంది. ఈ చెప్పిన క్రియా రూపాల్లో పురుబోధ ఉండుదు.అసమాపక క్రియల్లో అయినా వ్యపారం జరిగే తీరును. గురించే ఉంటుంది. కాలబోధ ఉంటుంది. కాలబోద ప్రధాన ప్రక్రియను అనుసరించి ఉంటుంది. క్రియాజన్య విశేషణంలో కాలబోధ ఉంటుంది. క్రియలన్నింటికీ వ్యతిరేకరూపాలు కూడా ఉంటాయి." (రామారావు.2014:24). అసమాపక క్రియతో అంతంఅయ్యే ఒకటి గాని కొన్నిగాని ఉపవాక్యాలతో కూడిన సామాన్యవాక్యాలను సంశ్లిష్టవాక్యాలుఅంటారు.ప్రధాన వాక్యానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఉపవాక్యాలు చేరి సంశ్లిష్ట వాక్యాలు ఏర్పడతాయి. ఉపవాక్యంలోని అసమాపక క్రియారూపాలను బట్టి కైఫియత్తులో కింది రూపాలు ఉన్నాయి.

## క్త్వార్థకంప్రయుక్తమైన సంశ్లిష్టవాక్యాలు (Past Participle):

వాక్యంలోని భూతకాలిక అసమాపక క్రియను క్త్వార్థక క్రియ అంటారు. ప్రధాన క్రియా వ్యాపారాన్ని క్త్వార్థక క్రియ సూచిస్తుంది. ధాతువుకు '-ఇ' ప్రత్యయం చేర్చడం వల్ల తెలుగులో క్త్వార్థక క్రియ ఏర్పడుతుంది. ఇది ప్రధాన క్రియ కంటే ముందు ఉంటుంది. "సమానాశ్రయంబులం బూర్వకాలంబునందివర్ణకంబగు" (బాలవ్యాకరణం, క్రియ:38). కైఫియత్తుల్లో సంశ్లిష్ట వాక్యాలు సాధారణంగా కాకుండా దీర్ఘ వాక్యాలు గా ఉన్నాయి.

"గంగరాజు మందువ కోట మీద యుద్ధములో గాయపడి వచ్చినాడు". iv-6

"ఆ ముమ్మరాజు యెదురుగా వచ్చి శివరాజును చూచి బహుదినాలు మీరు రాక వుండగా మీ సొమ్ము యింత పర్యంతం అనుభవిస్తిని" – V-105.

"అమిన్ సాహెబు ప్రభుత్వంలో కందనూలు తాలూకా బోధనంలో వుండే బోయలు నలబోతు నరసింహ్వాలు రామి నాయకుడు అనే వాండ్లకు గ్రామస్తుడయిన నారాయణరెడ్డి కుమారుడికి ద్వేషం కలిగి వున్నందున వాడు కొర్రబేని వద్ద కావలి వుండగా, వాణ్ని పొడిచి చంపివేశి పొన్నంపల్లెలో వుండ చెర్వు కాని వంశస్తులు తమకు బంధువులు అయినందున యిక్కడ వచ్చి చేసి వుండిరి" –V–61.

"యీ ప్రకారం చెతుర్ దిక్కులు పోలం యేర్పరిచి యిచ్చిన పిమ్మట శ్రోత్రియదారు మజకూరు వారు ధర్మాపురం "పల్లెకు వచ్చి చూచి అది వరకు గ్రామం కేవలం వుజాడు అయి ఉండగా గ్రామములో మంచి నీళ్లు బావి తవ్వించి గ్రామంలోకి రైతులను తెచ్చి గ్రామం రూపుచేశి గ్రామానకు వుత్తరపు వైపున చారా మార్గములో కుంట కట్టించి పల్లెకు దక్షిణ భాగమందు పినాకిని నదీ తీరమందు నేరేళ్ళ చింతలు వనం చేయించి యిస్తకబిలు తగాయతి సదరు శ్రోత్రియం సాలు బస్సాలు మవుజే మజుకూరు లోకి చెల్లిస్తూ తమకు దత్తం అయిన భూమి, బీళ్లు రైతులకు యిచ్చి కర్దు చేయించే నిమిత్తం సాతుసాలా అయిన భూమి–బీళ్లు రైయితులకు యిచ్చి కిదు చేయించే నిమిత్తం సాతుసాలా మద్దత్తు చేశి కి—— ప్రకారం రైతులకు సాగుబడి యిచ్చెను".v–143.

"రామప్ప నాయుడు అనే వాడు తన పేరిట వఖ పల్లె కట్టుక అక్కడ వుంటానని చన్నప్పరాయుడ్ని అడిగినందున వాడు సమ్మతించి పైన చెప్పిన రావులకొలను అనే గ్రామంలోకి అడకమై ఉండే అరణ్యము జాగా చూపించి ఆ యరణ్యము నరికించి పల్లె కట్టుకొమ్మని చన్నప్పనాయుడు చెప్పగా తన దగ్గరునిన స్తితి వ్రయము చేసి అరణ్యము నరికించి పల్లె కట్టించి ఆ పల్లెకు హొబలం అని పేరు పెట్టించి పల్లెకు వుత్తరం వైపున గొప్పది ఒక చెరువు తవ్వించి ఆ చెరువు కింద మాగాణి పొలము యేరుపాటు చేయించి పల్లెకు వుత్తరబాగమందున మట్టి కోట కట్టించెను"(iii–174)వంటి దీర్ఘ సంశ్లిష్టవాక్యాలు ఈ కైఫియత్తులో విరివిగా కనిపిస్తున్నాయి.

**వ్యతిరేక క్త్వార్థక ప్రయుక్త సంశ్లిష్టవాక్యాలు:**

– అక: ప్రత్యాయం వ్యతిరేకార్థకంలో వస్తుంది.

"సర్వేశ్వరస్వామికి పూజా పునస్కారములు నిలిచినవి సత్రం సాగక నిలిచినది" (IV-24)

"సర్కారుకు పయికం చెల్లించడానకు నిర్వాహకం చాలక పల్లె పాడు చేశి లేచిపాయను"(I-181)

"ఆంజనేయుల దేవళం రూపు తెలియక వుండే దేవళం వద్ద నిలువ రాతికి వుండే శాసనం " i-5

"గుత్త కానికె కప్పాలు అమ్మళ్ళపన్ను దొమ్మరి పన్ను తోడుయని కలుదాగ విడడ మరులేదు యీ మర్యాద తప్పక నడుపగలవారు"i-6

**శత్రర్థక ప్రయుక్త సంశ్లిష్ట వాక్యాలు:**

ఏక కర్తృకమై ఒకటి కన్నా ఎక్కువ వ్యాపారాలు ఏకకాలంలో జరుగుతున్నప్పుడు మొదటిది వర్తమాన అసమాపక క్రియగానూ, చివరిది సమాపక క్రియగానూ ఉన్న వాక్యాన్ని శత్రర్థకం ప్రయుక్తమైన సంశ్లిష్టవాక్యం అని అంటారు.

"ప్రధాన క్రియ సూచించే వ్యాపారంతో పాటే జరిగే వ్యాపారాలను బోధించడానికి వాడే అసమాపక క్రియను శత్రర్థక క్రియ" అంటారు (రామారావు, 2011; 24).

"యీ ప్రకారం సదాశివరాయల దినాలలో దేవుండ్లకు నిత్యోత్సవ, పక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవము చక్కగానే జరుగుతూ వుండెను"(I-7)

"నల్ల శిధ దేవ చోళ మహారాజు వారు నెల్లూరి రాజధానియందు శింహాసనాధీశులై రాజ్యం యేలేటప్పుడు యీ గ్రామము నెల్లూరి శీమలోగా చెల్లుతూ వుండేది"(IV-21)

"అళియరాయలను దఖ్ఖను బాదశాహావారు గది చేశ్ని తరువాత సదాశివ రాయలు యేండ్లు ప్రభుత్వం చేస్తూ వుండెను"(I-7

"నెల్లూరి పట్టణం యేలే రాజులకింద చెల్లుతూ వుండెది"(V-23)

"రాజులు కొన్ని దినములు ప్రబుత్వం చేస్తూ వున్నట్టుగా వాడుతున్నారు"(I-2)

"అయిదు నెలల కిందట వీధులవెంట సంచారం చేస్తూ ఉండేవాడని గ్రామస్తులు చెప్పినారు"(III-128)

“ఆ పల్లెలో కాపురం వుండ్డి సర్కారు పయినం చెల్లిస్తూ తాను పల్లెకట్టు మాన్యం అనుభవించుకొని వుండ్దెను”(I–181)

“వీరు ఘండికోట దేశం కట్టుకుని యీ దేశము యేలుతూ వుండగాను దేవాలయముల్కు నడిమర్యాద కొంత సరకారు దాఖలు చేసుకొని అల్ప స్వల్పం నడిపిస్తూ వచ్చిరి” ii–32

**చేదర్థక ప్రయుక్త సంశ్లిష్ట వాక్యాలు:**

చేదర్థక వాక్యంలో కారణం నేరవేరితే ఫలితం ఉంటుంది. కారణం నెరవేరకపోతే ఫలితం ఉండకపోవడం అనే స్థితి ఉంటుంది. (రామనరసింహం, పరిమి, 2014)

“చేదర్థక క్రియ ఒక కారణాన్ని ఆంక్ష (condition) (–తే:, –అ) రూపంలో తెలుపుతుంది. చేదర్థంలో వాక్య వాక్యాల మధ్య అనులోమ సంబంధం ఉంటుంది. అంటే ఒకటి ఉంటే మరొకటి ఉండటం ఒకటి లేకుంటేమరొకటిలేకపోవడం”

“ప్రధాన వాక్యంలో వ్యాపారం ఉపవాక్యాల వ్యాపారం మీద ఆధారపడ్డట్టుగా చేదర్థక వాక్యాలలో భావించబడుతుంది.” (రామారావు, 2011:35)

“తిరుమలలో చెల్లించవలసినవి యీ స్థలమందున చెలిస్తే తిరుమలలో సన్నిదిలోనే చెల్లించినట్టుగా స్వామికి ప్రితి అవుతున్నది”IV–32

“తిరుపతికి పోవడమే అసంభవం సంభవించితే యీ స్తళమందే కొందరు మ్రొక్కుబళ్లు చెల్లించేవారు”IV–32

“అగ్రహారం నడిచినట్లయితే మా కవిలలో దాఖలా వుండ్దెను.”(V–21)

“యెందుకు దాఖలా కాలేదంటే కారణాలు చెప్పేది వీరికి అగ్రహారం నడవలేదు”(V–121)

“గాలిచేత కాలవ ఖిలపడితె యర్ర తిమ్మయ్య తీరుగా తవ్వించి దసవందం అనుభవిస్తూ వున్నాడు”.(I:115)

**ఆప్యర్థక ప్రయుక్త సంశ్లిష్ట వాక్యాలు:**

ధాతువుకు 'ఇనా' అనే ప్రత్యయం చేరడం వల్ల అప్యర్థక క్రియ ఏర్పడుతుంది. రెండు వాక్యాల మధ్య నిరానుబంధ బోధకత ఉన్నపుడు మొదటి వాక్యంలో అప్యర్థక క్రియ ఉంటుంది. కైఫియత్తుల భాషలో ఇలాంటి రూపాలు కనిపిస్తున్నాయి.

ఉదా:

"మా వంశంవారు యెవ్వరు ఆక్షేపించినా కాశిలో గోబ్రాహ్మణ వద చేశిన పాపాన బోదురు"(V–105)

"యిందుకు యవరు తప్పినా శునక మాంసము ఆశించినవారు"(I–29) యీ "మరియాదలకు యవ్వరు గనుక తప్పినానున్నూ దేవతా ఆచార్య గురుద్రోహాలు తప్పిన పాపాన పొవువారు" (1–46).

"యీ మరియాకు యవరు తప్పిరి వారు చన్నరాయణి శ్రీ పాదాలకు తప్పినారు తమ తల్లిదండ్రుల వారణాశిలో వధియించిన పాపాన పొవువారు శు...నక మాంసము ఆశించినవారు" (i–28).

"యిందులకు యవ్వరు తప్పికొన్నా గంగకట్టను గోబ్రాహ్మణి వధియించిన పాపాన పోవువారు" (i–33).

"యీ మర్యాదకు తప్పక నడప గలవారం తప్పితి మాయనా తమ తల్లిదండ్రాదులను వారణిసిలో వధియించ్చిన పాపాన బోవువారము యిందుకు యవ్వరు తప్పినాను శుణక మాంసాన్కు ఆశించినవారు సురా శెవించిన వారు(i–167)

**సంయుక్త వాక్యం (compound sentence)**

రెండుకాని అంతకంటే ఎక్కువగాని సమాన ప్రతిపత్తి ఉన్న వాక్యాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడితే దానిని సంయుక్త వాక్యంఅంటారు.

"కొన్ని సమాన ప్రతిపత్తిగల వాక్యాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడితే సంయుక్త వాక్యమవుతుంది. వాక్య సంయోగాన్ని సూచించడానికి ఇంగ్లీషులో and, or, but వంటి

శబ్దాలను, హిందీలో ఔర్, య, మగర్ వంటి శబ్దాలను ప్రయోగిస్తారు. ఈ శబ్దాలు వాక్య సంయోగాన్నేకాక పద, పదబంధ సంయోగాన్ని కూడా సూచిస్తూ పై శబ్దాల మధ్య భిన్న సంబంధాన్ని వ్యక్తంచేస్తే, and సంకలన సంబంధాన్ని or వికల్ప సంబంధాన్ని, but వైరుధ్యాన్ని సూచిస్తే తెలుగులో అన్ని చోట్లా ఇట్లాంటి శబ్ద ప్రయోగం లేదు" (రామారావు, 2011:83).

**సంకలన సంబంధం (AND):**

రెండు వాక్యాల మధ్య ఏ ప్రత్యయాలు లేకపోయినా ఒక సంకలన సంబంధం గుర్తించవచ్చు. ఉదాహరణకి కైఫియత్తుల్లో కింది రూపాలు కనిపిస్తున్నాయి.

ఉదా. "మరికొన్నాళ్లకు అప్పన్న తీరుగా ముడియం గ్రామాన్కి చెరను తరువాత చెంచు వారున్ను వెంకన్న యిద్దరుంన్ను గ్రామం చేరిరి"(ii-52)

